# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | గురువారం 11-04-2024 | సంపుటి: 17 | సంచిక: 31 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

శ్రీ శోభకృతు నామ సంవత్సరం, ఉత్తరాయనం, వసంత ఋతువు, మాఘ బహుళ షష్టి శుక్రవారము మొదలు ఫాల్గుణ బహుళ షష్టి ఆదివారము వరకు ఇంథలి తిథులు, నక్షత్రముల అంత్యములు, వర్జ్యం ఆద్యంతములను గంటలు, నిమిషములలో తెలుపును (శాలివాహన శకం 1945 , విక్రమ శకం 2080).

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


## చర్యలకు సిద్ధంగా ఉండండి

**బాబా రామ్‌దేవ్‌ను ఘాటుగా హెచ్చరించిన సుప్రీం**



న్యూఢిల్లీ,ఏప్రిల్10: తప్పుదోవ పట్టించే ప్రకటనల కేసులో పతంజలి రెండోసారి క్షమాపణలు చెప్పడాన్ని సుప్రీంకోర్టు తిరస్కరించింది, బాబా రామ్‌దేవ్, ఆచార్య బాలకృష్ణ దాఖలు చేసిన అఫిడవిట్ ను బుధవారం సుప్రీంకోర్టు కొట్టివేసింది. బాబా రామ్‌దేవ్ కోర్టు ధిక్కార చర్యలను తేలికగా తీసుకుంటు న్నారని సుప్రీంకోర్టు పేర్కొంది. తమ మిగతా 2లో..

## కవిత కేసులో సిబిఐ విచారణ..

**సవాల్‌చేస్తూ కవిత పిటిషన్**
**26కు వాయిదా వేసిన కోర్టు**



న్యూఢిల్లీ,ఏప్రిల్10: ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో అరెస్ట్ అయి తీహార్ జైలులో ఉన్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితకు ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా సీబీఐ ఇంటరాగేషన్ చేయడాన్ని కవిత తరపు న్యాయవాదులు తప్పుబట్టారు. సీబీఐ మిగతా 2లో..



## భువనగిరి ఎంపి గెలుపే లక్ష్యం..

### నేతలకు దిశానిర్దేశం చేసిన సిఎం రేవంత్

హైదరాబాద్,ఏప్రిల్10: భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ ముఖ్యనేతల సమావేశం ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి నివాసంలో జరగగా సిఎం రేవంత్ తదితరులు పాలొగన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్‌రెడ్డి విజయం కోసం చేపట్టాల్సిన కార్యాచరణ, ఎన్నికల ప్రచార కార్యక్రమాలపై నేతలకు సీఎం రేవంత్‌రెడ్డి దిశానిర్దేశం చేశారు. ఈనెల 21న నామినేషన్ వేయనున్న నేపథ్యంలో అదే రోజు భువనగిరిలో బహిరంగ సభ మిగతా 12లో..

## హోర్డింగ్‌లకు సంబంధించిన లెక్కలు చెప్పాల్సిందే

**ప్రచురణకర్తల పేర్లను తెలపాల్సిందే**
**రాజకీయ పార్టీలకు ఎన్నికల సంఘం షాక్**

న్యూఢిల్లీ,ఏప్రిల్10: రాజకీయ పార్టీలకు కేంద్ర ఎన్నికల సంఘం షాక్ ఇచ్చింది. హోర్డింగ్‌లకు సంబంధించిన లెక్కలను సైతం వెల్లడించాలని సూచించింది. మిగతా 12లో..



## రేవంత్‌కు ప్రతిష్టాత్మకం మల్కాజిగిరి

### బిజెపికి కూడా పట్టుదలగా భావిస్తున్న సీటు
### పలు నియోజకవర్గాల్లో గట్టి పోటీ



హైదరాబాద్,ఏప్రిల్10 : 2018 డిసెంబర్ 7న జరిగిన శాసనసభ ఎన్నికల్లో కొడంగల్ నియోజకవర్గం నుంచి ప్రస్తుత తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ తరఫున పోటీ చేసి స్వల్ప తేడాతో ఓటమి చెందారు. అలాగే, నగరంలోని అంబర్‌పేట అసెంబ్లీ నుంచి ప్రస్తుత బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి పోటీచేసి కొద్దిపాటి తేడాతో ఓటమి పాలయ్యారు. అయితే, పార్టీలో కీలకంగా వ్యవహరిస్తున్న ఇద్దరు నేతలను అసెంబ్లీ ఎన్నికలు తీవ్ర నిరాశకు గురిచేసినప్పటికీ.. పార్లమెంట్ ఎన్నికలు వరంగా మారాయి. కొడంగల్‌లో ఓడిన రేవంత్‌రెడ్డి.. 2019 ఏప్రిల్‌లో జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో విజయదుందుభి మోగించారు. గ్రేటర్‌లోని మల్కాజిగిరి పార్లమెంట్ స్థానం నుంచి కాంగ్రెస్ తరఫున పోటీ చేసి తన సమీప ప్రత్యర్థిపై 80,392 ఓట్ల భారీ మెజార్టీతో గెలుపొందారు. అలాగే, అంబర్‌పేటలో ఓడిపోయిన కిషన్‌రెడ్డి.. సికింద్రాబాద్ పార్లమెంట్ నుంచి బరిలోకి దిగి విజయకేతనం ఎగురవేశారు. తన సమీప ప్రత్యర్థిపై 62,114 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. కేవలం నాలుగు నెలల్లోనే ఇద్దరు నేతలకు విజయం వరించింది. ఇదిలా ఉండగా, పార్లమెంట్‌లోకి అడుగు పెట్టిన తర్వాత మిగతా 12లో..

**మల్కాజిగిరి ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వానికి కీలకంగా మారింది. ఇక్కడి నుంచి ఎంపిగా గెలిచిన రేవంత్ రెడ్డి సిఎం కావడంతో..ఇప్పుడీ సీటు ప్రతిష్టాత్మకంగా మారింది. అలాగే తెలంగాణ నుంచి ఎక్కువ సీట్లు గెలవడం కూడా సిఎం రేవంత్ రెడ్డికి అసవరం. లేకుంటే కాంగ్రెస్ ప్రతిష్ట మసకబారగలదు. ఈ క్రమంలో అనేక సీట్లను దక్కించుకోవడం కోసం రేవంత్ సొతంంగా వ్యూహాలు రచిస్తున్నారు. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి చెందినప్పటికీ.. ఆ తర్వాత జరిగిన సార్వత్రిక బరిలో నిలిచిన రేవంత్ మల్కాజిగిర ఇనుంచి విజయం సాధించారు. రాజకీయంగా మరింత ఉన్నతస్థాయికి చేరుకున్నారు. ఈ నేపథ్యంలోనే మల్కాజిగిరిలో ఈసారి అలాంటి సీన్ రిపీట్ కానుందా అనే ఆసక్తి నెలకొంది. రాష్ట్రంలో ప్రస్తుతం అత్యంత కీలక పదవుల్లో ఉన్న ఇద్దరు నేతలకు 2019 ఎన్నికలు పూర్తిగా కలిసి వచ్చాయని చెప్పవచ్చు.**

## కంటోన్మెంట్ అసెంబ్లీ బిఆర్ఎస్ అభ్యర్థిగా నివేదిత

**లాస్య సోదరికే టిక్కెట్**
**ఖరారుచేసిన కేసీఆర్**

హైదరాబాద్,ఏప్రిల్10: సికింద్రాబాద్ కంటోన్మెంట్ అసెంబ్లీ నియోజకవర్గానికి బిఆర్ఎస్ అభ్యర్థిని ప్రకటించింది. తమ పార్టీ నుంచి దివంగత సాయన్న మరో కూతురు నివేదితను ప్రకటించింది. ఇప్పటికే ప్రధాన పార్టీలు అభ్యర్థులను ప్రకటించాయి. ముందుగా కాంగ్రెస్ పార్టీ తమ అభ్యర్థిని ప్రకటించింది. శ్రీ గణెశిష్ పేరును కాంగ్రెస్ పార్టీ ఖరారు చేసింది. మిగతా 12లో..





## ఛత్తీస్‌ఘడ్‌లో బస్సు బోల్తా

### 15మంది మృత్యువాత

రాయ్‌పూర్,ఏప్రిల్10: ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం దుర్గ్ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. కుమ్హారీ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఖాప్రీం గ్రామ శివారులో మంగళవారం రాత్రి 8 గంటలకు ప్రైవేటు ఉద్యోగులతో వెళ్తున్న బస్సు గోతిలో పడింది. ఈ ప్రమాదంలో 15 మంది మృతి చెందగా పలువురు గాయపడ్డారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని గాయపడిన వారిని ఆస్పత్రికి తరలించారు. డిస్టలరీ కంపెనీకి సంబంధించిన 30 మంది ఉద్యోగులను బస్సులో ఇళ్లకు తీసుకెళ్తుండగా ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ఘటనపై ప్రధాని నరేంద్ర మోడీ, ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి విష్ణు డియో దిగ్భ్రాం÷-రతి వ్యక్తం చేశారు.

## దేవుడి ఫోటోతో కాదు..

### మోడీ ఫోటోతో రండి

**కరీంనగర్‌కు ఏం చేశారో వినోద్, బండి చెప్పాలి**
**అంజన్న ఆశిస్సులతో 17ఎంపి స్థానాలు మావే**
**మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి**

జగిత్యాల,ఏప్రిల్10: దేవుడు మీకేనా.. మాకు కాదా.., దేవాలయాలకు ఏం చేశావ్ బండి సంజయ్ అంటూ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రశ్నించారు. రాముడి పేరుతో రాజకీయాలు మానాలని అన్నారు. దేవుడు అందరికీ దేవుడేనని అన్నారు. మంగళ సూత్రాన్ని అమ్ముకున్న నీకు కోట్ల రూపాయల ఆస్తులు ఎక్కడివని నిలదీశారు. కొండగట్టు అంజన్నను లిక్కర్ రాణి మోసం చేసిందని, పెద్ద విగ్రహం పెడతామని శఠగోపం పెట్టిందన్నారు. మిగతా 12లో..



## కాంగ్రెస్ పార్టీలో ఐదుగురు షిండేలు

**కాంగ్రెస్‌లో గ్రూపులే రేవంత్‌కు చిక్కులు**
**సొంత గ్రూపు ప్రయత్నాల్లో సిఎం రేవంత్**
**ఎన్నికలయ్యాక బిఆర్ఎస్‌తో రేవంత్ మిలాఖత్**
**బిజెపి నేత మహేశ్వర్ రెడ్డి వ్యాఖ్యలు**



హైదరాబాద్,ఏప్రిల్10: కాంగ్రెస్ పార్టీలో రేవంత్‌రెడ్డికి కంఫర్ట్‌గా లేదని.. ఆయన సొంత దుకాణం కోసం ప్రయత్నాలు చేస్తున్నారని బీజేపీ ఎల్పీ నేత మహేశ్వర్‌రెడ్డి అన్నారు. బుధవారం ఆయన మీడియాతో చిట్‌చాట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహబూబ్‌నగర్‌లో కాంగ్రెస్‌ని ఓడించే ప్రయత్నం చేస్తున్నారని స్వయంగా సీఎం చెబుతున్నారని.. వెన్నుపోటు రాజకీయాలు చేస్తున్నారని స్వయంగా రేవంత్ అనుకుంటున్నారన్నారు. పీసీసీ పదవి వేరే.. సీఎం పదవి వేరేనన్నారు. సీఎం పదవి కోసం పదిమంది పోటీపడుతున్నారని.. సెకండ్ పొజిషన్ కోసం కాంగ్రెస్‌లో పోటీపడుతున్నారన్నారు. భట్టి బీ ట్యాక్స్ అని కాంగ్రెస్ వాళ్లే లీకులు ఇచ్చారన్నారు. చంద్రబాబుకు, రేవంత్‌కు సేమ్ పోలికలు ఉన్నాయన్నారు. ఎల్లో కాంగ్రెస్, గ్రీన్ కాంగ్రెస్, మిగతా 12లో..

## లోక్‌సభ ఎన్నికలపై ఈసీ దృష్టి



### తక్కువ ఓటింగ్ నమోదు ప్రాంతాలపై ఫోకస్

న్యూఢిల్లీ,ఏప్రిల్10: లోక్‌సభ ఎన్నికలకు సమయం దగ్గర పడుతుండడంతో ఏర్పాట్లు పూర్తి చేస్తోంది కేంద్ర ఎన్నికల సంఘం. ఒక వైపు పోటీలో ఉండే అభ్యర్థుల ఖర్చు, ఎన్నికల నిర్వహణ, విధులు నిర్వహించే ఉద్యోగులకు ట్రైనింగ్ సెషన్‌లతో బిజీగా ఉన్న ఎన్నికల సంఘం. తక్కువ ఓటింగ్ నమోదు అవుతున్న ప్రాంతాలపై స్పెషల్ ఫోకస్ పెట్టింది. గత 2019 సాధారణ ఎన్నికల్లో దేశ వ్యాప్తంగా తక్కువ ఓటు శాతం నమోదు అయినా నియోజకార్గాలను గుర్తించింది. దేశ వ్యాప్తంగా ఎలాగైనా ఓటింగ్ శాతం పెంచడానికి ప్రత్యేక కార్యాచరణ ను సిద్ధం చేస్తోంది ఎలక్షన్ కమీషన్.ప్రజల తలరాతను మార్చే ఆయుధం ఓటు. ఓటు వేసే వయసు వచ్చిన ఓటు వేయడానికి ముందుకు రానివారు చాలా మంది ఉన్నారు. దీని వల్ల చాలా మిగతా 12లో..

## ఆప్‌కు గట్టి ఎదురుదెబ్బ

### మంత్రి రాజకుమార్ పార్టీకి, పదవికి రాజీనామా

న్యూఢిల్లీ,ఏప్రిల్10: ఢిల్లీ మద్యం పాలసీ కేసులో తమ అధినేత, ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ అరెస్టుతో సంక్షోభంలో ఉన్న ఆమ్ ఆద్మీ పార్టీకి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. బుధవారం ఢిల్లీ మంత్రి రాజ్‌కుమార్ ఆనంద్ రాజీనామా చేశారు. కేబినెట్, పార్టీ పదవులను వదులుకున్నారు. ఆయన ఇప్పటివరకు సంక్షేమశాఖ మంత్రిగా ఉన్నారు. మిగతా 12లో..



## రాధాకిషన్‌రావుకు 12 వరకు రిమాండ్

**ఒక్కొక్కరే బయటకు వస్తున్న బాధితులు**
**షేర్లు బలవంతంగా రాయించుకున్నట్లు కేసు**

హైదరాబాద్,ఏప్రిల్10: ఫోన్ ట్యాపింగ్ కేసు టాస్క్ ఫోర్స్ మాజీ డీసీపీ రాధా కిషన్ రావుకు ఈనెల 12 వరకు నాంపల్లి కోర్టు రిమాండ్ పొడిగించింది. నేటితో రాధాకిషన్ రావు కస్టడీ ముగియడంతో ఆయనను ఉదయం నాంపల్లి కోర్టులో పోలీసులు హాజరుపరిచారు. దీంతో రాధాకిషన్‌కు ఈ నెల 12 వరకు రిమాండ్ కొనసాగిస్తున్నట్ల కోర్టు తెలిపింది. జైల్‌లో లైబ్రరీకి వెళ్లేందుకు అనుమతించడం లేదని మిగతా 12లో..

# మహాత్మ పూలే, బిఆర్ అంబేద్కర్

మహనీయుల జయంతి వేడుకలను రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లో ఘనంగా నిర్వహించాలి.

తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుంటోళ్ల వెంకటస్వామి.



నిర్మల్ ఏప్రిల్ 10 (ప్రజాజ్యోతి)

తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుంటోళ్ల వెంకటస్వామి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని ప్రాంతాల్లో జిల్లా , నియోజకవర్గ, మండల , పట్టణ, గ్రామాల్లో బడుగు బలహీన వర్గాలైన ఎస్సీ , ఎస్టి , బీసీ, మైనార్టీ కులాలకు చెందిన ప్రజల చీకటి జీవితాల్లో వెలుగులు నింపిన బహుజన మహనీయులు మహాత్మా జ్యోతిరావు పూలే, ప్రపంచ మేధావి, భారతరత్న, భార త రాజ్యాంగ నిర్మాత, బోధిసత్వ పరమ పూజ్యా, డాక్ట ర్ బాబా సాహెబ్ బిఆర్ అంబేద్కర్ లు అని అన్నారు. ఆ మహనీయుల జయంతి వేడుకలను ఈ నెల 11న జ్యోతిరావు పూలే, 14 న డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ ల జయంతి వేడుకలను తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లో జిల్లా, నియోజకవర్గ, పట్టణ, మండల, గ్రామాలలో ఘనంగా నిర్వహించా లని తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుంటోళ్ల వెంకటస్వామి అన్నారు. బుధవారం రోజున నిర్మల్ జిల్లా కేంద్రంలోని టీఎన్జీవోస్ సంఘ భవనంలో దళిత బహుజన ప్రజా సం ఘాల సమావేశము జరిపారు. ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుంటోళ్ల వెంకటస్వామి టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు వెలుమల ప్రభాకర్, దళిత బహుజన ప్రజాసంఘాల నాయకులు బొడ్డు లక్ష్మణ్, ఎలుమల రాజేశ్వర్, డి రాములు, కట్ల రాజన్న, డాక్టర్ మనోజ్ యాదవ్, జి కిషన్ కుమార్, సూర్యకాంత్ కాంబ్లే , బక్కన్న, గోవిందు నాయక్, విజయ్ కుమార్ లతో కలిసి ఆయన మాట్లాడుతూ మనకు స్వాతంత్ర్యం రాక ముందు ప్రజలు అనేక ఇబ్బందులు పడ్డారని , అంటరానితనం, మూఢనమ్మకాలు , అస్పృశ్యతా , కులవ్యవస్థ, అణిచివేతలు , బాణిసత్వం, అవమానాలు, మూతికి ముంత, నడుముకు తాటాకు, చేతి లో గంట, కాళ్లకు చెప్పులు లేకుండా నడిచే పరిస్థితి, సరి అయిన బట్టలు లేకుండా జీవించే పరిస్థితి అధికంగా ఉండేదని తెలిపారు. వాటి నుండి విముక్తి చేయడమే కాకుండా ప్రజల చీకటి జీవితాల్లో వెలుగులు నింపిన మహనీయులు మహాత్మ పూలే, ప్రపంచ మేధావి అంబేద్కర్ లుఉన్నారని తెలిపారు. అందులో భాగంగా ఈ నెల 11న మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను నిర్మల్ జిల్లా కేంద్రంలోని టీఎన్జీవోస్ సంఘ భవనంలో ఉదయం 10 గంటలకు దళిత బహుజన ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించబడును.

ఈనెల 14 న బాబా సాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను నిర్మల్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌక్ మినీ ట్యాంక్ బండ్ వద్ద ఉదయం 10 గంటలకు దళిత బహుజన ప్రజా సంఘాల ఆధ్వర్యంలో, నిర్వహిం చబడును. కావున దళిత బహుజన ప్రజా సంఘాల నాయకులు, అంబేద్కర్ వాదులు, అంబేద్కర్ అభి మా నులు, మానవతావాదులు, సమయపాలన పాటించి సరి అయిన సమయానికి విచ్చేసి బహుజనమహనీ యుల జయంతి వేడుకల కార్యక్రమాలను విజయ వంతం చేయగలరని కోరారు, అదేవిధంగా గ్రామగ్రా మాన ఘనంగా నిర్వహించాలని మరియు వారి ఆశ యాలను సిద్ధాంతాలను ముందుకు తీసుకె ళ్లాలని కోరారు.

## బిజెపి నూతన అధ్యక్ష కార్యవర్గ సమావేశం



నేరడిగొండ ఏప్రిల్ 9 (ప్రజాజ్యోతి) :



తెలుగు ఉగాది క్రోధి నామ పర్వదినాన్ని పురస్కరించుకొని మండల బిజె పి శ్రేణులకు ఉగాది పచ్చడి లాంటి కబురు జిల్లా బిజెపి చెప్పింది, మం డల అధ్యక్షునిగా హీరా సింగ్ ను తప్పిస్తూ, నూతన అధ్యక్షునిగా సాబ్లె సంతోష్ సింగ్, ని నియమించడం జరిగిందని బిజెపి నాయకులు పేర్కొ న్నారు, ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు మాట్లాడుతూ బిజెపి పార్టీ నాపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా నా సాయశక్తుల కృషి చేస్తా_నని ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు పతంగి బ్రహ్మానంద్ , అదిలాబాద్ ఎమ్మెల్యే పాయల శంకర్, బిజెపి పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు, అనంతరం బుధవారం మండల బిజెపి కార్యవర్గ సమావేశా న్ని ఏర్పాటు చేసి నూతన అధ్యక్షుని ఘనంగా సన్మానించడం జరిగిందని బిజెపి నాయకులు పేర్కొన్నారు, ఈ సమావేశంలో బిజెపి అనుబంధ సంఘాల మోర్చాల అధ్యక్షులు, మహేందర్ రెడ్డి, రాఘవులు, లింగంపల్లి సురేష్, అభిలాష్, చుక్కపల్లి రాములు, స్వామి, బిజెపి కార్యకర్తలు తదితరులు ఈ సమా వేశంలో పాల్గొన్నారు.

## అంబేద్కర్ జయంతిని విజయవంతం చేయాలి



మందమర్రి , ఏప్రిల్ 10(ప్రజాజ్యోతి) :

భారత రాజ్యాంగ నిర్మాత డా. బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతిని విజయవంతం చేయాలని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర నాయకులు పాత వీరస్వామి, మంచిర్యాల జిల్లా కన్వీనర్ నెర్వట్ల రాయలింగు లు కోరారు. బుధవారం మందమర్రి పట్టణ ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఈనెల 14న పట్టణ కేంద్రంలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు సమ ర్పించి, ఘనంగా నివాళులు అర్పించడం జరుగుతుందన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం ఉంటుందని తెలిపారు. ప్రజాప్రతి నిధులు, అధికారులు, ఉద్యోగులు, సంఘాల నాయకులు, ప్రతినిధులు, మేధావు లు, కార్మికులు, కర్షకులు, యువకులు, విద్యార్థులు, అంబేద్కర్ వాదులు ప్రతి ఒక్కరూ పాల్గొని జయంతి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ సభ్యులు మొయ్య రాంబాబు, కనకం రవీందర్, సంగి సంతోష్, వాసాల సంపత్, తుంగపిండి ఉపేందర్, షరీఫ్, ముల్కల రాజేంద్ర ప్రసాద్, కిన్నెర శ్రీనివాస్, జనార్ధన్ లు పాల్గొన్నారు.

## బడుగుల ఆశాజ్యోతి పూలే

స్వతంత్ర భారతాన గాంధీజీ "మహాత్మా" అయితే స్వతంత్ర భారతానికి వందేళ్ల ముందే బడుగు, బలహీన వర్గాలచే "మహాత్ముడిగా" జననీరాజనాలు అందుకున్న సామాజిక కార్యకర్త, మేధావి, కులవ్యతిరేక సంస్కర్త జ్యోతీరావు పూలే. 1827 ఏప్రిల్ 11 న మహారాష్ట్రలోని పూణేలో జన్మించిన మహాత్మా జ్యోతిరావు గోవిందరావు పూలే అన్ని రకాలుగా బడుగు బలహీనవర్గాల ప్రజల హక్కులకోసం వారి అభివృద్ధికి అహర్నిశలు పోరాడిన మహనీయుడు. ఏడాదివయస్సులోపే తల్లిని కోల్పోయిన పూలే ఒక మరాఠీ పాఠశాలలో ప్రాథమిక విద్యనభ్యసించి, తరువాత చదువుమానేసి వ్యవసాయంలో తండ్రికి సాయంగా ఉండేవాడు. పుస్తకపఠనం పట్ల చాలా ఆసక్తిని కలిగి ఉన్న పూలే ను చూసి ఒక ఉపాధ్యాయుడు జ్యోతీరావు పూలే తండ్రిని ఒప్పించి ఆయన విద్యాభ్యాసం కొనసాగేలా చేశారు. చిన్నప్పుడే మానవహక్కులు, ప్రాథమిక సూత్రాలపై జ్ఞానం సంపాదించాడు పూలే. జ్యోతీరావు పూలేకు చిన్నప్పటినుంచే ఛత్రపతి శివాజీ అంటే అభిమానం ఎక్కువ. శివాజీ జీవిత చరిత్ర ప్రభావితం చేయడం వలన పూలేకు దేశభక్తి, నాయకత్వలక్షణాలు అలవాటయ్యాయి. సమాజంలో సగభాగం అయిన స్త్రీలు నిరక్ష్యరాస్యులు అయితే సమాజం ఎలా అభివృద్ధి చెందుతుంది అని స్త్రీలు విద్యావంతులు కావాలి అని అప్పటి రోజులలలోనే మొదటగా తన భార్యను సావిత్రిభాయి పూలెను మొదటగా పాఠశాలకు పంపించి అందరికీ ఆదర్శంగా నిలిచారు. ఆనాటి సమాజంలో జరిగే బాల్యవివాహాల వల్ల చిన్నతనంలోనే వితంతువులైన మహిళలకి పునర్వివాహాలపైన ప్రజలల్లో చైతన్యం తీసుకొచ్చారు పూలే. సమాజం అంధకార చీకట్లో మునిగి ఉండటానికి అవిద్య కారణమని గ్రహించిన పూలే అందుకోసం తాను మరియు తన భార్య సావిత్రీబాయి పూలే సమాజంలో వెనకబడిన వర్గాల అవివృద్ధికోసం వారికి విద్యా సౌకర్యాలు కల్పించుటకు కృషిచేశారు స్త్రీలకోసం ప్రత్యేక పాఠశాలలు స్థాపించి ఆదర్శదంపతులుగా చరిత్రలో నిలిచిపోయారు పూలే దంపతులు. 1848లో జ్యోతీరావు పూలే ఒక బ్రాహ్మణ స్నేహితుడి వివాహానికి హాజరైనప్పుడు అతని జీవితంలో మలుపు తిరిగింది. పూలే సాంప్రదాయిక వివాహ ఊరేగింపులో పాల్గొన్నాడు, కానీ తరువాత అతని స్నేహితుడి తల్లిదండ్రులు అలా చేసినందుకు మందలించారు మరియు అవమానించారు. అతను శూద్ర కులానికి చెందినవాడు కాబట్టి ఆ వేడుకకు దూరంగా ఉండాలనే స్పృహ కలిగి ఉండాలని వారు చెప్పారు. ఈ సంఘటన అతన్ని తీవ్రంగా ప్రభావితం చేసింది మరియు కుల వ్యవస్థలో అంతర్లీనంగా ఉన్న అన్యాయంపై అతని అవగాహనను రూపొందించింది. హరిజనులను ఉద్ధరించుటకు ఈయన ఎంచుకున్న మార్గం విద్య. 1854 సం,,లో దళితులకు ఒక ప్రత్యేక పాఠశాల నెలకొల్పాడు.పూనాలో ఒక ప్రత్యేక బాలికల పాఠశాలను ప్రారంభించి, స్త్రీవిద్య అవశ్యకతను చాటిచెప్పాడు. పూలే సర్వజ్ఞక్, సత్యధర్మ పుస్తక్, గులాంగిరి వంటి పుస్తక రచనల ద్వారా ప్రజలను చైతన్యవంతులను చేశాడు పూలే. తన జీవితంలో తాను అనుభవించిన వివక్షత మరెవరూ అనుభవించకూడదన్నది జ్యోతీరావు పూలే ఆకాంక్ష. "సత్యశోధన మండలినీ స్థాపించి ప్రజలలో ప్రశ్నించి, పరిష్కారాలు కనుక్కునే తత్వం పెరిగేలా కృషి చేశారు పూలే. నాలుగు దశాబ్దాలపాటు తాను, తనభార్య జరిపిన సామాజిక ఉద్యమం దేశమంతటా విస్తరించి ఆయనను పీడిత జనబాంధవుడిని చేసింది. సమసమాజ స్థాపనకు శ్రమించిన జ్యోతిబా పూలే 28 నవంబర్ 1890 సంవత్సరంలో స్వర్గస్తులైనారు. మేధావుల అభిప్రాయం ప్రకారం పూలే యొక్క ప్రభావం అంబేద్కర్ పై కూడా ఉంది. ఈ విధంగా విద్యాభివృద్దే, దేశాభివృద్ధి అని నమ్మి ఆచరించి చూపిన మహనీయుడు జ్యోతిరావు పూలే.

వ్యాస కర్త:

-జేక సంజీవ్ న్యాయవాది.

బి.సి యువజన సంఘం మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు

Cell No : 7075053068.



## కార్మికులందరూ రక్షణతో కూడిన పని చేయాలి

మందమర్రి జిఎం ఏ.మనోహర్



రామకృష్ణాపూర్, ఏప్రిల్ 10,(ప్రజాజ్యోతి):

కార్మికులందరూ రక్షణతో కూడిన పని చేయాలని, రక్షణ సూత్రాలను తప్ప నిసరిగా పాటించాలని మందమర్రి జనరల్ మేనేజర్ ఏ.మనోహర్ అన్నా రు.బుధవారం ఆర్కేపీ సిహెచ్ ని వారు సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవికాలన్ని దృష్టిలో ఉంచుకొని తగు జాగ్రత్తలు తీసుకోవాలని, ఎండకు పనిచేసే కార్మికులకు ఎండ నుండి ఉపశమనం కోసం చలువ పందిళ్లు వేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్ర మంలో ఆర్కే పీహెచ్పీ డీజీఎం బాలాజీ భగవతి ఝ, సీనియర్ ఇంజనీర్ చంద్రమౌళి, ఆర్కెపి సిహెచ్పి ఫిట్ సెక్రటరీ హరి రామకృష్ణ, సూపర్వైజర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కౌంటింగ్ కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్



ఆదిలాబాద్ బ్యూరో ఎప్రిల్ 10, (ప్రజా జ్యోతి)

రానున్న లోక్ సభ ఎన్నికల సం దర్భంగా స్థానిక టీటీడిసి లో ఏర్పాటు



చేసిన కౌంటింగ్ కేంద్రాన్ని బుదవారం జిల్లా పాల నాధికారి రాజర్షి షా సందర్శించి పరిశీలించారు. ఓట్ల లెక్కింపు, ఎన్నికల సామగ్రి పంపిణీ, పోలింగ్ ముగిసిన అనంతరం ఈవిఎం లను భద్రపరిచేందుకు స్ట్రాంగ్ రూమ్, మీడియా సెంట ర్ ఏర్పాటు వసతులను పరిశీ లించి అధికా రులకు పలు సూచనలు చేశారు. రవాణా, పార్కింగ్ సదుపాయాలతో పా టు భద్రతా పరమైన అం శాలను నిశితంగా పరిశీలించి అన్ని ఏర్పాట్లను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వినోద్ కుమార్, ఎన్నికల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## సకాలంలో వైద్యం అందక నిండు గిరిజన గర్భిణి మహిళ మృతి

ఇచ్చోడ రూరల్ ఎప్రిల్ 10, (ప్రజా జ్యోతి)

సకాలంలో వైద్యం అందక నిం డు గిరిజన గర్భిణి మహిళ మృతి చెందిన సంఘటన ఒకటి ఇచ్చోడ మండలంలో చోటు చేసుకుంది. ఆదిలా బాద్ జిల్లా సిరికొండ మండలం పొన్న ఎక్స్ రోడ్కు చెందిన ఆదివాసి గిరిజ న మహిళ పేం దుర్ విమలబా యి (25) అనే నిండు గర్భిణీ మహిళ బుధవారం మృతి చెందింది. బంధు వుల కథనం ప్రకా రం వివరాలు ఇలా ఉన్నా యి. విమలబాయి గత కొంత కాలం నుంచి రక్తహీనత తో బా దప డుతూ ఉంది. నిండు గర్భిణి గా ఉన్న విమల బాయికి గత రెండు రోజులుగా విరోచనాలు ఎక్కువ కావడంతో ఇచ్చోడ ప్రభుత్వఆస్పత్రికి తర లించా రు. అక్క డ పరీక్షించిన వైద్య సిబ్బంది సకాలంలో సక్రమ మైన వైద్యం అందించలేక పోయారు. దీంతో ఆమె పరిస్థితి విష మం గా ఉండటంతో వెం టనే 108 వాహనం ద్వారా మెరుగైన వై ద్యం కోసం బుధవారం ఆదిలా బాద్ రిమ్స్ ఆసు పత్రికి తరలి స్తుండ గా మార్గమధ్యలో మృతి చెంది నట్లు బంధువులు తెలి పారు.

### వైద్య సిబ్బంది నిర్లక్ష్యం వల్లే విమలబాయి మృతి



ఇచ్చోడ ప్రభుత్వాసుపత్రిలో వైద్యుల నిర్లక్ష్యం వల్లే ఆదివాసి గిరిజన మహిళ నిండు గర్భిణి మృతి చెందినట్లు తుడుం దెబ్బ రాష్ట్ర కార్యదర్శి కొడప నగేష్ ఆరోపించారు. పొన్న ఎక్స్ రోడ్ వద్ద నివాసం ఉంటున్న ఆదివా సి గిరిజన మహిళ విమల బా యి మృతి చెందినట్లు తెలు సు కున్న ఆయన హుటాహుటి న అక్కడికి చేరు కున్నారు.ఆమె కుటుంబ సభ్యులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. రోది స్తున్న కుటుంబ సభ్యుల ను ఓదార్చారు. కుటుంబ సభ్యుల ను పరామర్శించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడా రు. ఇచ్చోడ ప్రభుత్వ ఆసు ప త్రిలో నిండు గర్భిణి ఆదివాసి గిరిజన మహిళ విమల బాయి కి సరిఅయిన వైద్య చికిత్సలు అందిం చలేదని వైద్యుడు సకా లంలో స్పందించలేదని, రోగుల కు సరిపడా మందులు కూడా సక్రమంగా లేవని అన్నారు. ఆదివాసి గిరిజన గర్భిణి మహి ళ మృతికి ఇచ్చోడ వైద్య సి బ్బంది ప్రధాన కారణం అని అన్నారు. జిల్లా ఉన్నతాధి కారు ల దృష్టి కి కూడా తీసుకెళ్ళినట్లు చెప్పారు. ఆదివాసి గిరిజన గర్భిణి మహిళ మృతి కి కార కులైన ఇచ్చోడ వైద్య సిబ్బంది పై తక్షణమే చర్యలు తీసుకోవా లని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళన తీవ్రతరం చేస్తామని హెచ్చ రించారు. ఈ కార్యక్రమంలో తుడుందెబ్బ సిరి కొండ మండల అధ్యక్షుడు యా దవ్ రావు, కాంగ్రెస్ పార్టీ నాయ కులు మాదవ్ పటేల్ తది తరు లు కూడా పాల్గొన్నారు.

## పేద ముస్లింలకు చేయూత



మందమర్రి , ఏప్రిల్ 10(ప్రజాజ్యోతి) :

రంజాన్ మాసంలో ఉపవాస దీక్ష పాటించే అత్యంత నిరుపేద కుటుంబాలకు సెల్ఫ్ డిఫెన్స్ హెల్త్ డిఫెన్స్ సొసైటీ ఆధ్వర్యంలో నిత్యావసర సరుకులు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సొసైటీ అధ్య క్షులు ఎండి. కలీమ్ మాట్లాడుతూ.. రంజాన్ పండుగ నిర్వహించుకో వడా నికి, ఉపవాసాలు ఉండడానికి ఇబ్బంది పడకుండా తమ వంతు సహ కారంగా నిత్యావసరాలు, రంజన్ కానుకగా పలు వస్తువులు అందిస్తు న్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎండి రహీమ్, ఎండి హాఫీజ్ లు పాల్గొన్నారు.

## ఎస్సై గా ఎంపికైన మోడల్ స్కూల్ పూర్వ విద్యార్థి




మందమర్రి , ఏప్రిల్ 10(ప్రజాజ్యోతి) :

మందమర్రి మోడల్ స్కూల్ పూర్వ విద్యార్థి అజ్మీరా అన్వేష్ సిఐఎస్ఎఫ్ ఎస్సై గా ఎంపికయ్యాడు. ఇటీవల విడుదలైన స్టాఫ్ సెలక్షన్ కమిషన్ ఫలితాలలో అజ్మీరా అన్వేష్ ఆల్ ఇండియా ర్యాంక్ 1475 సాధించాడు. అజ్మీరా అన్వేష్ తండ్రి శంకర్ ఆటో నడుపుతూ కుటుంబాన్ని పోషిస్తు న్నారు. పేద కుటుంబం నుండి వచ్చిన అజ్మీరా అన్వేష్ పట్టుదలతో చదివి కేంద్ర ప్రభుత్వ ఉద్యోగం సంపాదించి మోడల్ స్కూల్ లో చదివే విద్యా ర్థులందరికీ ఆదర్శంగా నిలవడం సంతోషంగా ఉందని ప్రిన్సిపాల్ జయకృ ష్ణ రెడ్డి తెలిపారు. ఇతర ఉపాధ్యాయ బృందం విద్యార్థిని అభినందించారు.

## రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా

ఆదిలాబాద్ బ్యూరో ఎప్రిల్ 10,

(ప్రజాజ్యోతి)

గురువారం రంజాన్ పండుగ సందర్భంగా జిల్లా పాలనాధి కారి రాజర్షి షా జిల్లా లోని ము స్లిమ్ సోదరులకు రంజాన్ పం డుగ శు భాకాంక్షలు తెలిపారు.పవిత్ర మాసమైన రంజాన్ లో నెల రోజుల పాటు అత్యంత భక్తి శ్రద్ధలతో కఠోర ఉపవాస దీక్షలు చేపట్టి అల్లాను ప్రార్థించి ఆధ్యాత్మిక జీవనం కొనసాగిం చారని తెలిపారు.నెలవంక తో రంజాన్ దీక్షలు ప్రారంభమై మళ్ళీ నెల వంకతో రంజాన్ పండుగ ను జరుపుకుంటారని, ఈ పర్వదినాన్ని పురస్కరించు కుని జిల్లాలోని ముస్లిమ్



సోద రులు, సోదరీమణులు ఆనందో త్సవలతో, భక్తి శ్రద్ధలతో పండు గను ఘనం గా జరుపు కోవా లని ఆ అల్లా యొక్క దీవెనలు ఎప్పుడూ మీ పై ఉండాలని ఆకాక్షించారు.

# అభివృద్ధి సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీని గెలిపించండి

- అరుణమ్మ నువ్వు ముమ్మాటికీ దొరసానివే...
- కాంగ్రెస్ పాలమూరు ఎంపీ అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డి

మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి,ఏప్రిల్ 10 (ప్రజాజ్యోతి):



అభివృద్ధి సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చెల్లా వంశీచంద్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. గత పదేళ్లుగా కేంద్ర రాష్ట్రాల్లో అధికారాన్ని చెలాయించిన బిజెపి బిఆర్ఎస్ పార్టీలు చేసింది ఏమీ లేదని అన్నారు. బిఆర్ఎస్ అభ్యర్థి ఐదేళ్లు ఎంపీగా ఉండి ఎక్కడ కనిపించలేదని అన్నారు. ఇక బిజెపి నుండి బరిలో ఉన్న అభ్యర్థి వెన్నుపోటు రాజకీయాలకు బిజెపి నాయకురాలు డీకే అరుణ కేరాఫ్ అడ్రస్ అని కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డి అన్నారు. డీకే అరుణ ఏ పార్టీలో ఉన్న ఆ పార్టీకి వెన్నుపోటు పొడవడం ఆమె నైజం అని అన్నారు. బుధవారం మక్తల్ పట్టణంలోని ద్వారకా గార్డెన్ ఫంక్షన్ హాల్లో స్థానిక ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అధ్యక్షతన నిర్వహించిన మక్తల్ మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశానికి డిల్లీలో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి, ఎన్నికల నియోజకవర్గ ఇన్చార్జ్ మాజీ ఎంపీ ఏపీ జితేందర్ రెడ్డి తో కలిసి పాల్గొని మాట్లాడారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో మక్తల్ అసెంబ్లీ స్థానంలో సొంత పార్టీ అభ్యర్థికి వెన్నుపోటు పొడిచి తన తమ్ముడు బిఆర్ఎస్ అభ్యర్థి చిట్టెం రామ్మోహన్ రెడ్డి గెలుపుకు మద్దతు ఇచ్చారని ఆరోపించారు. అదేవిధంగా గద్వాలలో బిసి ముద్దుబిడ్డ కాంగ్రెస్ అభ్యర్థి సరితమ్మ గెలుపును జీర్ణించుకోలేక సొంత పార్టీ అభ్యర్థి వాల్మీకి బోయ శివారెడ్డికి వెన్నుపోటు పొడిచి తన అల్లుడు బిఆర్ఎస్ అభ్యర్థి కృష్ణ మోహన్ రెడ్డికి మద్దతు ఇచ్చారని అన్నారు. అలాంటి వ్యక్తికి ఈ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని ఆయన పిలుపునిచ్చారు.పార్లమెంటు ఎన్నికల్లో తనను తాను లోకల్ అభ్యర్థిగా ప్రకటించుకుంటున్న డీకే అరుణ పానగల్ జడ్పిటిసిగా పోటీ చేసిన సమయంలో ఆమె అక్కడ ఏ విధంగా లోకాల్ అని ప్రశ్నించారు. ఆనాడు గుర్తుకురాని లోకల్ ఈరోజు ఎలా గుర్తుకొస్తుందని ఆయన నిలదీశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై డీకే అరుణ చేసిన ఆరోపణలను ఆయన ఖండించారు. గద్వాల నియోజకవర్గంలో ఎవరిని అడిగినా డీకే అరుణ ను దొరసాని అంటారని ముమ్మాటికీ డికె.అరుణ దొరసానేనని అన్నారు. పాలమూరు రంగారెడ్డి పథకం మంజూరు చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం అయితే ఆ పథకాన్ని తానే చేసినట్టు చెప్పుకోవడానికి అరుణమ్మకు సిగ్గుండాలని అన్నారు. పాలమూరు రంగారెడ్డి తానే తీసుకొచ్చినట్లైతే ఆ ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వం జాతీయ హోదా ఎందుకు కల్పించలేదు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు .బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలుగా భాద్యత చేపట్టిన డికె. అరుణ తన తండ్రి చిట్టెం నర్సిరెడ్డి పేరిట నిర్మించిన సంగంబండ రిజర్వాయర్ కెనాల్ బండ తొలగించేందుకు ప్రభుత్వం మంజూరు చేయాల్సిన పది కోట్ల రూపాయలను మంత్రిగా ఉండి ఎందుకు చేయలేక పోయారని వంశీచంద్ రెడ్డి ప్రశ్నించారు. అభివృద్ధి సంక్షేమం ఏమాత్రం డీకే అరుణకు పట్టదని స్వార్థ రాజకీయాలు పచ్చి రాక్షస రాజకీయాలు నడుపుతున్న డీకే అరుణకు ఈ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని అందుకు కాంగ్రెస్ కార్యకర్తలు కష్టపడి పనిచేసి మక్తల్ నియోజకవర్గంలో భారీ మెజారిటీతో తనను ఎంపిగా గెలిపించాలని వంశీచంద్ రెడ్డి విజ్ఞప్తి చేశారు . ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రతినిధి మాజీ ఎంపీ ఏపీ జితేందర్ రెడ్డి మాట్లాడుతూ నియోజ కవర్గంలో 284 పోలింగ్ బూత్ లు పార్టీ శ్రేణులు ఈ నెల రోజులు కష్టపడి పని చేస్తే నియోజకవర్గం లో అసెంబ్లీ ఎన్నికలకు రెట్టింపు ఓట్లు సాధించవచ్చునని అన్నారు. రానున్న రోజుల్లో ప్రతి పోలింగ్ బూత్ ను సందర్శిస్తా అని చెప్పారు .కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖాయమని మక్తల్ నియోజకవర్గంలో భారీ మెజార్టీ వచ్చేలా పార్టీ కార్యకర్తలు పని చేయాలని ఆయన పిలుపునిచ్చారు .ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్పర్సన్ కే. వనజ ఆంజనేయులు గౌడ్, మాజీ జెడ్పిటిసి జి. లక్ష్మారె డ్డి,మాజీ ఎంపిపి గడ్డంపల్లి హనుమంతు, నాయ కులు బోయ రవికుమార్,బి.గణేష్ కుమార్,కట్ట సురేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ క్రోధి నామ తెలుగు సంవత్సర వేడుకలు



మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి, ఏప్రిల్ 10 (ప్రజాజ్యోతి) :

మక్తల్ పట్టణ కేంద్రంలో కొలువైన అతి పురాతనమైన శ్రీ శ్రీ అఖండ లింగేశ్వరస్వామి ఆలయంలో మంగళవారం ఉగాది పండగ సందర్భంగా శ్రీ క్రోధి నామ తెలుగు సంవత్సర, ఉగాది పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని ఆలయ అర్చకులు శ్రీ శ్రీ అఖండలింగేశ్వర స్వామి వారికి అభిషేకలతో పాటు అలంకరణ చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం ఆలయ కమిటీ సభ్యులు ఉగాది పండుగ సందర్భంగా ఆలయ ఆవరణలో శ్రీ బలరాముడు, శ్రీకృష్ణుడి చిత్రపటాలకు ప్రత్యేక పూజలు నిర్వహించి పచ్చడి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శనం చేసుకుని పచ్చడిని స్వీకరించారు. అనంతరం ఆలయంలో తెలుగు సాంప్రదాయాలలో భాగంగా ఆలయ అర్చకులచే నూతన పంచాంగం రైతులతో కలిసి ఆలయ కమిటీ సభ్యులు శ్రవణం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కావలి వెంకటేష్,మామిళ్ళ కిష్టప్ప,మామిళ్ల మొగులప్ప, స్వామి, తిరుపతి వెంకటేష్, హరిబాబు, సందప్ప, రాజు, రాము, సురేష్, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపిలో కొనసాగుతున్న ... రాజీనామాల పర్వం

### డీకే అరుణ వైఖరికి నిరసన..... బీసీలను అణగదొక్కే కుట్ర...

దేవరకద్ర, ఏప్రిల్ 10 (ప్రజాజ్యోతి)

పాలమూరు బిజెపి పార్లమెంటు అభ్యర్థి డీకే అరుణ వైఖరికి నిరసనగా జిల్లాలో బిజెపి నాయకులు తమ పార్టీ పదవులకు రాజీనామాలు చేస్తున్నారు. జిల్లాలోని బీసీ నాయకు లను అణగదొక్కే కుట్రలో భాగంగానే బిజెపి అభ్యర్థి అరుణమ్మ పావులు కదుపుతున్నారని, చాలా సంవత్సరాల నుండి పార్టీని ఆదుకుని, జిల్లాలో ఓటు బ్యాంకు పెంచిన బీసీ నాయకుల విషయంలో అరుణమ్మ వ్యవహ రిస్తున్న తీరు సరిగ్గా లేదని రాజీనామా చేసిన నాయకులు ఆరోపి స్తున్నారు. మొన్న అడ్డాకుల, భూత్పూర్, కౌకుంట్ల, నేడు సీసీ కుంట మండలాలలోని నాయకులు తమ పదవులకు రాజీనామాలు చేశారు. అడ్డాకుల మండలం నుండి జిల్లా అధికార ప్రతినిధి మున్నూరు రమేష్, ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షులు పిల్లి సూర్యనారాయణ, మండల జనరల్ సెక్రెటరీ తిరుపతి నాయక్, మండల ఉపాధ్యక్షులు రాఘవేందర్, కిసాన్ మహోత్సవ ఉపాధ్యక్షులు గంగోలి, భూత్పూర్ మండలం నుండి అన్న సాగర్ మాజీ సర్పంచ్, మాజీ ఎంపిటిసి మండల జనరల్ సెక్రెటరీ గొడుగు అంజనేయులు, మండల ఉపాధ్యక్షులు మల్లేష్ ముదిరాజ్, మండల అధ్యక్షులు రవీందర్, రూరల్ మండల అధ్యక్షులు రాంరెడ్డి, కౌకుంట్ల మండల కన్వీనర్ గొల్ల ఆంజనేయులు, ఇప్పటికే రాజీనామాలు చేశారు. తాజాగా బుధవారం సీసీ కుంట మండలానికి చెందిన పాలమూరు జిల్లా జనరల్ సెక్రెటరీ నంది రాజు పార్టీ పదవికి రాజీనామా చేసి తన రాజీనామాను బిజెపి జిల్లా అధ్యక్షులకు అందజేశారు. అలాగే నాగర్ కర్నూల్ జిల్లా ఓబిసి మోర్చా జిల్లా అధ్యక్షులు నిరంజన్ గౌడ్ రాజీనామా చేశారు. రాజీనామాలు చేసిన ప్రతి ఒక్కరు గత 30 సంవత్సరాలుగా బిజెపి పార్టీలో ఉంటూ ఆర్ఎస్ఎస్ లో విభాగాలలో పనిచేసిన వారే. బిజెపి పార్టీలో ఉండి పార్టీ బలోపేతం కోసం అహర్నిశలు కృషిచేసి పార్టీ అభ్యర్థులను గెలిపించే ప్రయత్నం చేశారు. సీసీ కుంటలో రెండు ఎంపిటీసీలు, కందూరు మేజర్ గ్రామపంచా యతీలో ఉపసర్పంచ్, స్థానాలను గెలుచుకున్నారు. పార్టీ కోసం అహర్ని శలు పనిచేసే నాయకుల రాజీనామాలతో రానున్న ఎన్నికలలో బిజెపి అభ్యర్థి డీకే అరుణకు ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందని పలువురు పేర్కొంటున్నారు.

## అధికార అహంతో రేవంత్ రెడ్డి విర్ర వీగుతున్నాడు

### అధికారం ఎవరికి శాశ్వతం కాదు

- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి డీకే అరుణ సీరియస్ వార్నింగ్

మహబూబ్ నగర్ ఏప్రిల్ 10 ( ప్రజాజ్యోతిబ్యూరో )



అధికార అహంతో రేవంత్ రెడ్డి విర్ర వీగుతున్నాడు అధికారం ఎవరికి శాశ్వతం కాదనీ అధికారం ఉందని విర్రవీగితే కేసీఆర్ లాగా అవుతారనీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి డీకే అరుణ సీరియస్ వార్నింగ్ ఇచ్చారు. బుధవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొడంగల్ కార్యక్రమంలో చేసిన వ్యాఖ్యలపై ఫైర్ అయ్యారు. అభ్యర్థిగా ప్రతి నియోజకవర్గంలో తిరుగుతాకల్వకుర్తి నుంచి వచ్చిన మీ అభ్యర్థి ఏడు నియోజకవర్గాల్లో తిరుగుతున్నాడు కదా.? సొంత జిల్లాకు చెందిన నేను ఎందుకు తిరగకూడదురేవంత్ రెడ్డి సింపతి గేమ్ కోసం నా మీద కుట్ర చేస్తున్నారని అంటున్నారు.. కుట్ర ఎలా ఉంటదో చెప్పండి. మీ పార్టీ గెలుపు కోసం మీరు పని చేయండి మా పార్టీ గెలుపు కోసం మేం పని చేస్తామన్నారు. కొడంగల్ అభివృద్ధి డీకే అరుణ చేసింది.. రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి ఏం చేశావు అని ప్రశ్నించారు. నేను జిల్లా మంత్రిగా కొడంగల్ లో చాలా అభివృద్ధి చేశాను.. రోడ్లు, కాలేజీలు, స్కూల్ బిల్డింగ్స్ అభివృద్ధి కోసం పనిచేశానన్నారు. రంగారెడ్డి ప్రాజెక్టుని ఎందుకు తీసుకురావడం లేదు...? కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం రావడం ఖాయం... ఇక్కడ అరుణమ్మ గెలవడం ఖాయం కచ్చితంగా పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు నిధులు తీసుకొస్తామన్నారు.ఆరుహామిలు ఇవ్వకుండా ప్రజలను మోసం చేస్తున్నారన్నారు.

## పాలమూరు బీజేపీలో బీసీలపై కొనసాగుతున్న వివక్ష

- ఒక్కొక్కరుగా తమ పదవులకు రాజీనామా చేస్తున్న బీసీ నాయకులు.



మహబూబ్ నగర్ ఏప్రిల్ 10 ( ప్రజా జ్యోతి బ్యూరో )

పాలమూరు పార్లమెంటు నియోజకవర్గ పరిధిలోని బిజెపి పార్టీలో బీసీలపై వివక్షత కొనసాగుతోంది. డీకే అరుణ ఒంటెద్దు పోకడలతో ఒకొక్కరుగా తమ పార్టీ పదవులకు రాజీనామా చేస్తున్నారు. బుధవారం ప్రధాన కార్యదర్శి నంబీ రాజు తన పదవికి రాజీనామా సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ జాతీయ పార్టీ అధిష్టానం రాష్ట్ర ముఖ్యమంత్రిగా బీసీ అభ్యర్థినీ చేస్తామని ప్రకటించింది, కాని నేడు బీజేపీ అభ్యర్థి డీకే అరుణ తన సామాజిక వర్గానికి చెందిన నాయకులకు పెద్దపీట వేస్తుందని, బిసిలను అనగదొక్కుతుందని వాపోయారు.

## అబద్దాల కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెబుదాం

- జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి
- ఈనెల 12న బిఆర్ఎస్ కార్యకర్తల సమావేశం
- సమావేశానికి అధిక సంఖ్యలో తరలిరావాలని పిలుపు

ఇబ్రహీంపట్నం, మార్చి 10 (ప్రజాజ్యోతి):



అబద్దాల అడ్డదారిలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీకి పార్లమెంట్ ఎన్నికల్లో తగు బుద్ధి చెప్పుదామని జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ సత్తు వెంకట రమణారెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. మండల బిఆర్ఎస్ అధ్యక్షులు చిలకల బుగ్గ రాములు అధ్యక్షతన పార్టీ కార్యాలయంలో జరిగిన మండల కార్యవర్గ సమావేశంలో ఆయన ఎంపీపీ కృపేష్ తో కలిసి ప్రసంగించారు. తప్పిదారి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయడంతో అబద్ధాల హామీలకు ప్రజల ఆమోద ముద్ర లభించిందని వాటిని పాతరేస్తారని అన్నారు. రుణమాఫీ చేయనందున కాంగ్రెస్ పార్టీకి రైతులు ఓటు వేయవద్దని అన్నారు. రైతుబంధు 15వేలు, కౌలు రైతుకు 15 వేలు, ఇలా అమలుకు సాధ్యం కానీ హామీలపై కాంగ్రెస్ నాయకులను గ్రామాల్లో నిలదీయాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ వెంటే ప్రజలను తరుముకుంటూ కరువు వచ్చిందని పంట చేలు ఎండిపోయి రైతులు గగ్గోలు పెడుతుంటే కాంగ్రెస్ నాయకుల ఢిల్లీ టూర్లకు పరిమితమయ్యారని విమర్శించారు. బిజెపి అధికారంలోకి వచ్చాక నిత్యవసర ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని మరోవైపు నల్ల చట్టాలు తెచ్చి రైతులను అరిగోస పెట్టిందన్నారు. బిఆర్ఎస్ పార్టీకి ప్రజలే బాస్ లు అని అందుకే కారు గుర్తుకు ఓటెయ్యాలని వారు కోరారు. ఈనెల 12న జరిగే అసెంబ్లీ బిఆర్ఎస్ కార్యకర్తల సమావేశానికి పెద్ద సంఖ్యలో కార్యకర్తలు తరలిరావాలని పిలుపునిచ్చారు. మండల అధ్యక్షులు చిలుకల బుగ్గ రాములు, పిఏసిఎస్ చైర్మన్ మంచిరెడ్డి ప్రతాపరెడ్డి, జిల్లా సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షులు బూడిద రామిరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి గంగిరెడ్డి భాస్కర్ రెడ్డి తదితరులు సమావేశంలో పాల్గొన్నారు.

## ఈ నెల 12 వ తేదీన అంబేద్కర్ ఆలోచన పండుగ ర్యాలీ,సభను విజయవంతం చేయాలి

ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు మాచర్ల ప్రకాష్



గద్వాల్ (ప్రజాజ్యోతి) ఏప్రిల్ 10:

మాచర్ల ప్రకాష్ మాట్లాడుతూ..ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాతా ప్రపంచ మేధావి డాక్టర్, బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని ఈ నెల 12వ తారీఖున అంబేద్కర్ ఆలోచన పండుగ సభ జరుగును జోగుళాంబ గద్వాల జిల్లా కేంద్రంలో ఉదయం 10 గంటలకు అంబేద్కర్ చౌరస్తా నుండీ ర్యాలీగా రూరల్ పోలీస్ స్టేషన్ ఎదురుగా కే,ఎస్ ఈవెంట్ హాల్ నందు సభ జరుగును ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రధాన వక్తగా ప్రొఫెసర్ కాసిం, హాజరవుతున్నారు ఈ కార్యక్రమానికి జోగులాంబ గద్వాల జిల్లాలోని అంబేద్కర్ వాదులు దళిత,బహుజనులు, అన్నీ వర్గాల వారు అధిక సంఖ్యలో స్వచ్ఛందంగా పాల్గొని అంబేద్కర్ ని స్మరించుకుని సభను విజయవంతం చేయలని అన్నారు.ఈ కార్యక్రమంలో సంఘ ఉపాధ్యక్షులు మోహన్ రాజ్ , జిల్లా ప్రధాన కార్యదర్శి మర్లభిడ్ సుధాకర్, జిల్లా కార్యదర్శి దాసన్నా,గద్వాల మండల అధ్యక్షుడు పుడూర్ మహేష్, ధరూర్ మండల అధ్యక్షుడు సుదర్శన్, ఇన్చార్జి బీసన్న,నాయకులు పెద్ద దీన్నే కే ఎస్ పి .ప్రసంగి,నాగరాజు, ఉదండపురం మన్యం. పాల్గొన్నారు.

## స్ట్రాంగ్ రూమ్ ల వద్ద సి. సి .కెమేరాలు,

- కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు
- వెల్లడించిన ఎన్నికల సహాయ రిటర్నింగ్ అధికారి, తాండూర్ ఆర్డీవో ఎం. శ్రీనివాసరావు




తాండూర్ ఏప్రిల్ 10 ప్రజా జ్యోతి

వచ్చేనెల మే 13న నిర్వహించబోయే పార్లమెంటు ఎన్నికల సందర్భంగా తాండూరు అసెంబ్లీ సెగ్మెంట్ కు కావాల్సిన ఈవీఎం యంత్రాలు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. ఈవియం యంత్రాలను భద్రపరి చేందుకుగాను తాండూర్ పట్టణంలోని సెయింట్ మార్క్స్ ఉన్నత పాఠశాలలో గల ఓ గదిని స్వాధీనం చేసుకొని ఈవీఎంలు భద్రపరి చేందుకు స్ట్రాంగ్ రూమ్ లను ఏర్పాటుచేసి అక్కడ 24 గంటల పాటు పోలీస్ బందోబస్తు, సీసీ కెమెరాల మధ్య కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేయడమైనదని చెప్పారు. పోలీసు, పారా మిలిటరీ బృందం ఆధ్వర్యంలో తగు రక్షణ చర్యలు తీసుకోని సీసీ కెమెరాల యుక్తముగా స్ట్రాంగ్ రూమ్ ల పరిసరాలలో నిఘా ఉంటుందన్నారు బుధవారం రోజు తాండూరు ఆర్డీవో శ్రీనివాసరావు మరోసారి తాండూరు తహసిల్దార్ తారా సింగ్, రెవెన్యూ సిబ్బందితో కలిసి భారీ భద్రత మధ్య పరిశీలించారు.



## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన శ్రీనివాస్ యాదవ్

(ప్రజా జ్యోతి ఏప్రిల్10/ తలకొండపల్లి) : తలకొండపల్లి మండల పరిధిలోని వెంకటాపూర్ గ్రామ మాజీ ఉపసర్పంచ్ భాషమోని మల్లేష్ అన్న భాషమౌని రామస్వామి ఇటీవల అనారోగ్య కారణంతో మృతి చెందారు.రామస్వామి మృతి విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సిఎల్ శ్రీనివాస్ యాదవ్ బాధిత కుటుంబాన్ని పరామర్శించి మృతిని దహన సంస్కారాల నిమిత్తం తన వంతు సహకారంగా 4000 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో వెంకటాపూర్ గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఢిల్లీ నిరంజన్, దస్తగిరి, ప్రకాష్ గౌడ్, వెంకటయ్య గౌడ్, మాస్క్ వెంకటయ్య, భాషమోని శ్రీహరి, ఆంజనేయులు, యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.





## కొండలమ్మ గుడిని దర్శించుకున్న ఎమ్మెల్యే కోరం కనకయ్య

**గార్ల,ఏప్రిల్ 10(ప్రజా జ్యోతి):** గార్ల మండలం పినిరెడ్డిగూడెం పరిధిలో ఉన్న కొండలమ్మ దేవత గుడి కలదు.ప్రతి సంవత్సరం ఉగాది పర్వదినాన కొండలమ్మ జాతరను ఘనం గా జరుపుకున్నారు. ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని గార్ల మండలం లోని పినిరెడ్డి గూడెం పంచాయతీలో ఆలయ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు శ్రీ కొండలమ్మ తల్లిని దర్శించుకున్న ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు.. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉగాది పచ్చడిలోని తీపి చేదు మాదిరిగానే.. కష్టం సుఖం అనేవి జీవితంలో సహజమని తెలిపారు. కొత్త తెలుగు సంవత్సరంలో అంత శాంతంగా తాగాలని ప్రజలందరికీ మంచి జరగాలని అంత సుభిక్షంగా ఉండాలని కోరుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో గార్ల మండల ఎంపిపి బట్టు నాగరాజు, మండల అధ్యక్షులు ధనియాకుల రామారావు, ఇందుర్తి వెంకట్ రెడ్డి, పొలంపల్లి బిక్షపతి గౌడ్, మల్లేశం నవీన్, వీరన్న ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## కాశీనాథ్ నాయక్ మూడవ వర్ధంతి ఘనంగా జరుపుకోవడం జరిగింది



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 10(ప్రజాజ్యోతి ):** మహబూబాబాద్ పట్టణం 23వార్డు గోర్ మాటిఅధ్యక్షులు గుగులోత్ మోతిలాల్ మాట్లాడుతూ కాశినాధ్ నాయక్అఖండ భారతదేశం మొత్తం తండాలను సందర్శించి లంబాడా ఆచార వ్యవహారాలను సంస్కృతి సంప్రదాయాలను తెలియపరచి మా సంత్ సద్గురు సేవాలాల్ మహారాజుని తెలియజేశారు. గోరుమాటి సమాజానికి ఎనలేని కృషిచేసి ఏమి ఆశించకుండా తన జీవితాన్ని మహానీయులైన కాశీనాథ్ నాయక్ అతని కృషి మరువలేనిది అన్నారు. అయన మూడవ వర్ధంతిని ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో గోరుమాటి ప్రధాన కార్యదర్శి గుగులోతు రాంజీ నాయక్ కోశాధికారి బాబురావు నాయక్ సురేష్ నాయక్ వేణు నాయక్ పాల్గొన్నారు.

## తీపి, చేదు, పులుపు, వగరు, ఉప్పు, కారం వంటి షడ్రుచుల సమ్మేళనమే ఉగాది పచ్చడి



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 10ప్రజాజ్యోతి ):** మనిషి జీవితంలోని ఆనందం, దుఃఖం, కోపం, భయం, ఆశ్చర్యం, అస హ్యం వంటి ఆరు రకాల భావోద్వేగాలు ఉగాది పచ్చడిలోని ఆరు రుచులకు ప్రతీకగా భావించి, ఉగాది పచ్చడిని సేవించి నూతన సంవత్సరాన్ని ప్రారంభించుకునే ఒక ప్రత్యేకతతో కూడిన సాంప్రదాయం పండగ అని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షలు బానోత్ కృష్ణ అన్నారు.ఈ నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరి జీవితం, షడ్రుచులతో పరిపూర్ణత సంతరించుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ మీకు మీ కుటుంబ సభ్యులకు శ్రీ క్రోధి నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలియచేశారు.

## మృతుడికి నివాళులు అర్పించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి



**దేవరుప్పుల, ఏప్రిల్ 10, బుధవారం (ప్రజాజ్యోతి):** మండలంలోని కోలుకొండ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మాజీ ఎంపిపి కోతి ఉప్పలయ్య అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజి మంత్రి ఎర్రబెల్లి నేడు వారి పార్థివ దేహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారి వెంట దేవరుప్పుల మండల అధ్యక్షుడు తీగల దయాకర్ గౌడ్, బిఆర్ఎస్ జిల్లా నాయకుడు పల్లా సుందర్ రాంరెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు బస్వ మల్లేశ్, మండల ప్రధాన కార్యదర్శి చింత రవి, మండల బిఆర్ఎస్ నాయకులు బిళ్ల సుధీర్ రెడ్డి, సుడిగెల హన్మంతు, వంగ అర్జున్, గండిపెల్లి యాకయ్య, కోతి ప్రవీణ్, తదితరులున్నారు.

## మంత్రి సీతక్క పిఏ కుటుంబాన్ని పరామర్శించిన బాదం ప్రవీణ్

**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజా జ్యోతి):** మంత్రి సీతక్క వ్యక్తిగత సహాయకుడు (పిఏ)బండారి సతీష్ తండ్రి వెంకటేశ్వర్లు ఇటీవల అనారోగ్యంతో మరణించారు.కాగా, బుధవారం కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా సీనియర్ నాయకుడు బాదం ప్రవీణ్ మణుగూరుకు వెళ్లి బాధిత కుటుంబసభ్యులను పరామర్శించారు.ఈ సందర్భంగా ఆయన మృతుడి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించడంతో పాటు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. బాదం ప్రవీణ్ వెంట యూత్ కాంగ్రెస్ ములుగు జిల్లా సెక్రటరీ నేపాల్ రావు, ములుగు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కుక్కల నాగరాజు, ములుగు మండల యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ బండి మధు, కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు.

# పారిశుద్ధ కార్మికుల పని వేళలు మార్చాలి



**తొర్రూరు, ఏప్రిల్ 10( ప్రజా జ్యోతి ) :** తొర్రూర్ మున్సిపాలిటీ పరిధిలో పారిశుద్ధ పనులు చేస్తున్న సిబ్బంది పని వేళలు మార్చాలని భారత కార్మిక సంఘాల సమైక్య( ఐఎఫ్టియు) మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి రవి అన్నారు. బుధవారం తొర్రూర్ మున్సిపల్ ఆఫీస్ లో మేనేజర్ కట్ట స్వామికి ప్రతినిధి బృందంగా వినతిపత్రం ఇచ్చారు. అనంతరం రవి మాట్లాడుతూ ఏప్రిల్,మే నెలలో ఎండలు తీవ్రంగా ఉన్నాయని వాటి నుండి రక్షణ పొందటానికి తగు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రభుత్వం చెబుతుందని అన్నారు. Ors, నీడ పరికరాలు ఇవ్వాలని అన్నారు. మున్సిపల్ కార్మికులు ఉదయం 4 గంటల నుండి 12 గంటల వరకు విధులు నిర్వహిచాటానికి అవకాశం ఇవ్వాలని అన్నారు. ఇదే తరహాలో మహబూబాబాద్ మున్సిపాలిటీలో అమలవుతుందని తెలియజేశారు. సబ్బులు కొబ్బరి నూనెలు గత 7నెలల నుండి ఇవ్వటం లేదని వాటిని వెంటనే ఇవ్వాలని రవి డిమాండ్ చేశారు. పిఎఫ్ డబ్బులు జమ కావడం లేదని,ఈఎస్ఐ కార్డుల కోసం తిరిగి తిరిగి చెప్పులు అరుగుతున్నాయని అన్నారు. కార్మికులకు ఇవ్వాల్సిన ఏరియరస్ ను ఇస్తామని గత కమిషనర్లు నేటి కమిషనర్ ఇచ్చిన హామీలు అమలు కావటం లేదని వీటిని వెంటనే విడుదల చేయ కపోతే ఆందోళన తప్పదని రవి హెచ్చరించారు. జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకొని పై డిమాండ్లను పరిశీలించి అమలకు పూనుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రగతిశీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు వేర్పుల మహేందర్ తోరూర్ మున్సిపాలిటీ అధ్యక్షుడు మంగళపల్లి ప్రసాద్ తో పాటు కూడలి నవీన్, పొరానంది మోహన్, గుంటగ నరసమ్మ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. కమిషనర్ దృష్టికి తీసుకుపోయి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

## జనం మెచ్చిన నాయకుడు, జయహో సంజీవన్న పాట సీడీ ఆవిష్కరణ



* కాంగ్రెస్ మండల యూత్ నాయకులు భూక్య రాంచంద్రు నాయక్ ఆధ్వర్యంలో నిర్మాణం

**కేసముద్రం, ఏప్రిల్ 10(ప్రజా జ్యోతి):** మండల లోని కల్వల గ్రామంలో ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని గ్రామ మాజీ సర్పంచ్ గంట సంజీవ రెడ్డి పై అభిమానంతో మండల కాంగ్రెస్ యూత్ నాయకులు భూక్య రాంచంద్రు నాయక్ సమర్పణలో రూపొందించిన జనం మెచ్చిన నాయకుడు, జయహో సంజీవన్న పాట సీడీని ఆవిష్కరించినట్లు రాంచంద్రు నాయక్ తెలిపారు. తన సుదీర్ఘ రాజకీయ అనుభవంతో చేసిన పనులను పాట రూపంలో తెలిపామని, గ్రామ, మండల నాయకులు, ప్రజా ప్రతినిధులకు పెద్ద దిక్కుగా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రధాన సలహాదారు, మాజీ ఎమ్మెల్యే వేం నరేందర్ రెడ్డి కి అంత్యంత సన్నిహితులుగా ఉన్నారన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో డోర్నకల్ మండల కో ఆర్డినేటర్ నియామకమవడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. గ్రామ, మండల, జిల్లా స్థాయి నాయకులు పాల్గొన్న పాట సీడీ ఆవిష్కరణలో గంట సంజీవ రెడ్డిని శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి, కేసముద్రం, ఇనుగుర్తి మండలాధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు, కూరేళ్లి సతీష్, బ్లాక్ కాంగ్రెస్ నాయకులు భూక్య మల్సూర్ నాయక్, గ్రామ పార్టీ అధ్యక్షుడు గండి శ్రీనివాస్, నాయకులు, మాజీ వార్డు సభ్యులు కొంతం శ్రీనివాస్, గంట రామ్మోహన్ రెడ్డి, గంట బాలకృష్ణ రెడ్డి, కొంతం సూర్యనారాయణ, చింతనూరి చిన్న వెంకన్న, పెద్దగాని రవి, పెరుమాండ్ల ఎల్లా గౌడ్, రావుల మురళీ, పోలేపాక నాగరాజు, కొంతం శరత్, గండి బబ్బీ, కొంతం అశోక్, బిఆర్ఎస్ నాయకులు మోడెం రవీందర్ గౌడ్, సింగంశెట్టి ఏకాంతం, డొనికేని నాగేశ్వర్, భూక్య లక్పతి, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ పార్లమెంట్ సమగ్రాభివృద్ధికి కృషి చేస్తా

### బీజేపీ ఎంపీ అభ్యర్థి అరూరి రమేష్



**తొర్రూరు, ఏప్రిల్ 10( ప్రజా జ్యోతి )**దేశం సుభిక్షంగా. ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలంటే 3వసారి నరేంద్ర మోడీ ప్రధాని కావాలని ప్రజలంతా కోరుకుంటున్నారని, అందుకు పార్టీ శ్రేణులు సైనికుల్లా పనిచేయాల్సిన అవసరం ఉందని వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ బిజెపి అభ్యర్థి ఆరూరి రమేష్ పిలుపునిచ్చారు. బుధవారం తొర్రూరు లో స్థానిక వెంకటేశ్వర కళ్యాణ మండపంలో తొర్రూరు అర్బన్, రూరల్, పెదవంగర, రాయపర్తి మండలాల బిజెపి పార్టీ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పది సంవత్సరాల పాలనలో అవినీతి లేని పాలనను అందించి అంతర్జాతీయ స్థాయిలో భారత దేశానికి కీర్తి ప్రతిష్టలు తీసుకొచ్చిన ఘనత మన ప్రధాని నరేంద్ర మోడీ గారికి దక్కుతుందన్నారు. గతంలో ఇక్కడి నుంచి ప్రాతినిధ్యం వహించినవారు.ఈ ప్రాంత అభివృద్ధికి ఎలాంటి కృషి చేయకపోయినా ఈ ప్రాంత అభివృద్ధికి మోడీ గారు కృషి చేశారని, ఈసారి తనను ఆశీర్వదించి గెలిపిస్తే ప్రధాని మోదీ గారి ఆధ్వర్యంలో వరంగల్ అభివృద్ధికి కృషి చేస్తానని అందులో భాగంగా మామునూరు విమానాశ్రయం, వరంగల్ ఏనుమాములలో ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమ, పాలకుర్తిలో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ తో పాటు మోడల్ పార్లమెంట్ నియోజకవర్గంగా అభివృద్ధి చేసి చూపిస్తానని హామీ ఇస్తున్నట్లు చెప్పారు. ప్రజల కష్టసుఖాలు తెలిసిన వ్యక్తిగా, నాయకులు, కార్యకర్తలను సమన్వయం చేసుకొని, ఈ ప్రాంత అభివృద్ధిలో తన వంతు కృషి చేసేందుకు మీ ఆశీర్వాదాలు అందించాలని కోరారు. రాయపర్తి మాజీ ఎంపీపీ నాగపురి రాంబాబు, తొర్రూరు పట్టణానికి చెందిన చలువాది సత్యనారాయణ,కేవ్ సింగ్ లతో పాటు మరికొంత మంది పార్టీ లో చేరారు. పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్ సభాధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు మార్తినేని ధర్మారావు,వన్నాల శ్రీరాములు, డాక్టర్ టి రాజేశ్వరరావు, మానుకోట జిల్లా అధ్యక్షులు వైపీ రావు,, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లేగ రామ్మోహన్ రెడ్డి,మురళీధర్ గౌడ్, కుమార స్వామి, కోటేశ్వర్, మురళీ, మనోహర్, తిరుపతి రెడ్డి, దామోదర్ రెడ్డి,ధర్మారపు వెంకన్న, కొలుపుల శంకర్, పల్లె కుమార్,సాయిని ఝాన్సీ,రచ్చ కుమార్, నరేందర్, పులేందర్, అలిసేరి రవిబాబు, వడ్లకొండ రవి, బొచ్చు సురేష్, పైండ్ల రాజేష్, మంగళపల్లి యాకయ్య,గడల శేఖర్, గట్ల భరత్, కాగు నవీన్, గంధం రాజు, విజయ్ కుమార్, రాజకుమార్, జగదీష్, శ్రీనాథ్, శ్రీనివాస్, నాగేష్, సంతోష్, శివ,రాజు, అనిల్, శ్రవన్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులు పండించిన వరి పంటకు బోనస్ ప్రకటించాలి

### బిజెపి మండల ప్రధాన కార్యదర్శి నరహరిశెట్టి రామకృష్ణ,



**శాయంపేట ఏప్రిల్ 10 ప్రజా జ్యోతి:** రైతులు పండించిన వరి పంటకు 500 రూపాయలు బోనస్ ప్రకటించాలని భారతీయ జనతా పార్టీ మండల ప్రధాన కార్యదర్శి నరహరిశెట్టి రామకృష్ణ అన్నారు. మండల కేంద్రంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే బ్యాంకుకు వెళ్లి రైతులు రెండు లక్షల రుణం తెచ్చుకోండి అన్నారు.డిసెంబర్ 9న బ్యాంకు వెళ్లి రుణమాఫీ తెచ్చుకోమన్నా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటివరకు రుణాలు మాఫీ చేయకుండా రైతులను బ్యాంకు చుట్టూ తిప్పుకుంటున్నాడు, అదేవిధంగా రైతుబంధు ఎకరానికి 15000 ఇస్తానని చెప్పి ఇవ్వకుండా కాలం వెళ్లదీస్తున్నాడు అన్నారు. వరికి 500 రూపాయల బోనస్ ఇచ్చి పంటను కొనుగోలు చేస్తానని చెప్పి కొనుగోలు చేయకుండానే కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారు. పంటలు ఎండిపోయి రైతులు చనిపోతుంటే ముఖ్యమంత్రి మంత్రులు వెటకారంగా మాట్లాడుతు ఎంతమంది రైతులు చనిపోయారో చెప్పు ఎక్స్గ్రేషియా ఇస్తాం అని తిరుగు ప్రశ్నలు వేస్తున్నారన్నారు . వీళ్లు కూడా కేసీఆర్ అధికారంలో ఉన్నప్పుడు ఏ విధంగా అహంకారంతో మాట్లాడారో వీళ్ళు అదే విధంగా మాట్లాడుతున్నారు. రైతులు పండించిన పంటలకు నీరు అందించే బాధ్యత ఈ రాష్ట్ర ప్రభుత్వం మర్చిపోయి రైతులను మోసం చేస్తున్న ఈ రాష్ట్ర ప్రభుత్వానికి వచ్చే పార్లమెంట్ ఎన్నికలలో ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని ఆయన అన్నారు.

# పండుగ పూట విషాదం





చెరువులో పడి మూడు పాడి గేదెలు ఎద్దు మృత్యువాత

**సంగెం, ఏప్రిల్ 10,(ప్రజా జ్యోతి):** చెరువులు పడి మూడు పాడి గేదెలు ఎద్దు ఉగాది పండుగ పూట మృతి చెందాయి. గవిచర్ల గ్రామంలో ఉగాది పండుగ సందర్భంగా ఉదయం పత్తిపాక రమేష్ తన పాలేరుతో ఎద్దులు పాడి గేదెలను ఎడ్ల బండికి కట్టుకొని గ్రామ సమీపంలోని ఊర చెరువుకు వెళ్లి శుభ్రంగా కడుక్కొని రావాలని తెలిపారు. ఎడ్ల బండికి గేదెలను కట్టుకొని చెరువు వద్దకు వెళ్లగా అక్కడ కొందరు రైతులు పశువులను శుభ్రం చేయడానికి వెళ్ళగా ఒక్కసారిగా అక్కడ ఉన్న ఎద్దులను చూసి ఎద్దులు బెదిరి చెరువులోకి ఎడ్ల బండి వెళ్ళింది. గత ఐదు సంవత్సరాల క్రితం చెరువు కట్ట నిర్మాణానికి తీసిన భారీ గుంతలోకి ఎడ్ల బండి చెరువులోకి వెళ్లి పల్టీ కొట్టడంతో ఒక ఎద్దు ప్రాణాపాయంతో బయటపడగా ఎడ్లబండితో సహా రెండు సుడి బర్లు, ఒక పాడి గేదె, ఎద్దు నీళ్లలో మునిగి మృతి చెందాయి. రెండు ట్రాక్టర్ల సహాయంతో మృత్యువాత పడిన ఎద్దు, గేదెలను బయటకు తీశారు. ఈ ఘటనపై రైతు పత్తిపాక రమేష్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. అనంతరం పశువైద్యాధికారి పశువులు మృతి చెందిన సంఘటన స్థలానికి చేరుకొని పోస్టుమార్టం నిర్వహించారు. ఒక్కసారిగా నాలుగు పశువులు మృతి చెందడంతో కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నాడు. జీవనాధారమైన పాడి గేదెలను గత 30 సంవత్సరాల నుండి సాదుకుంటున్నానని ఒక్కసారిగా చెరువులో పడి నాలుగు చనిపోవడంతో రైతు కన్నీరు మున్నేరుగా కుటుంబ సభ్యులు విలపిస్తున్నారు. గేదెలు, ఎద్దు మృతితో రెండు లక్షల రూపాయలకు పైగా తీవ్ర నష్టం వచ్చిందని, రైతు వాపోయాడు. తనకు పరిహారం ఇప్పించి ఆదుకోవాలని బాధిత రైతు రమేష్ కుటుంబ సభ్యులు, గ్రామస్తులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

## భౌతిక శాస్త్రంలో డాక్టరేట్ సాధించిన సతీష్ గౌడ్

**మరిపెడ, ఏప్రిల్10(ప్రజా జ్యోతి) :** మరిపెడ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ డిగ్రీ కళాశా లలో భౌతిక శాస్త్ర అధ్యా పకులుగా పని చేస్తున్న జలగం సతీష్ గౌడ్ కు ఊస్మానియా విశ్వవిద్యాలయం భౌతిక శాస్త్ర విభాగంలో డాక్టరేట్ ను ప్రకటించింది. భౌతిక శాస్త్ర అసోసియేటెడ్ ప్రొఫెసర్ నాచగోని నర్సింలు మార్గదర్శకం లో లోహ ఆక్సైడ్ ల నానో కణాలను పివి ఏ మాత్రికలో చొప్పించిన నానో సంయోజకాల తయారి మరియు లక్షణీకరణ అనే అంశంపై 2018 వ సం నుండి చేసిన పరిశోధనకుగాను డాక్టరేట్ ఆయనను వరించింది. సతీష్ గౌడ్ గత 20 సంవత్సరాల నుండి అధ్యాపక వృత్తిలో కొనసాగుతు, పరిశోధన ను కూడా కొనసాగించి, మారుమూల ప్రాంతం నుంచి డాక్టరేట్ సాధించటం పట్ల డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డా.కె వేణుగోపాల్ రావు,అధ్యాపక బృందం, హార్ట్ ఫుల్ నెస్ ధ్యాన శిక్షకులు నందిగామ జనార్దనాచారి, విద్యార్థులు, పలువురు ఉపాధ్యా యు లు హర్షం వ్యక్తంచేసి అభినందనలు తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల పార్లమెంటరీ ఎన్నికల సమావేశం



**కొత్తగూడ ఏప్రిల్10 ప్రజాజ్యోతి :** ములుగు అసెంబ్లీ మహబూబాబాద్ జిల్లా తేది 11 ఏప్రిల్ గురువారం ఉదయం గం 10: 30 ని,లకు కొత్తగూడ మండలం వేలుబెల్లి లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వజ్జ సారయ్య నేతృత్వంలో... కొత్తగూడ & గంగారాం ఉమ్మడి మండలాల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల ఎన్నికల సమావేశం నిర్వహించబడును ఇట్టి కార్యక్రమంలో మహబూబాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి శ్రీ పోరిక బలరాం నాయక్ మాజీ సహాయ కేంద్ర మంత్రివర్యులు ముఖ్య అతిథిగా గౌరవ శ్రీ శ్రీమతి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ , గ్రామీణ అభివృద్ధి శాఖ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు. యూత్ కాంగ్రెస్ మ హబూబాబాద్ పార్లమెంటరీ ఇన్చార్జి సూర్య పాల్గొంటారు కావు న కొత్తగూడ గంగారం ఉమ్మడి మండలాల కాంగ్రెస్ పార్టీ మం డల నాయకులు, కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, అన్ని గ్రామాల గ్రామ పార్టీ అధ్యక్షులు, బూత్ కమిటీ అధ్యక్షులు, పార్టీ ఎన్ రోలర్స్, కిసాన్ సెల్ విభాగం నాయకులు, విద్యార్థి విభాగం నాయకులు, మహిళా విభాగం నాయకురాలు, కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా విభాగం నాయకులు కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు పార్టీ శ్రేణులు పత్రికా ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు... ఇట్టి కార్యక్రమం సకాలంలో పాల్గొని విజయవంతం చేయగలరని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వజ్జ సారయ్య పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.... సభ ప్రాంగణం వెలుబెల్లి ఉదయం 10 గంటల 30 లకు తేది 11 ఏప్రిల్ 2024 గురువారం.

## నూతన ప్రెస్ క్లబ్ కమిటీ ఎన్నిక





**శాయంపేట ఏప్రిల్ 10 ప్రజా జ్యోతి:** మండల వర్కింగ్ జర్నలిస్టులు నూతన ప్రెస్ క్లబ్ కమిటీనీ టియుడబ్లుజే (ఐజేయు) జిల్లా ఉపాధ్యక్షులు గన్ను సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రెస్ క్లబ్ కమిటీ అధ్యక్షులుగా కాళేశ్వరం నర్సయ్య, ప్రధాన కార్యదర్శి రంగు శ్రీధర్, గౌరవ అధ్యక్షులు చల్ల రాజిరెడ్డి, ముఖ్య సలహదారులుగా సీనియర్ జర్నలిస్టులు దుంపల మహేందర్ రెడ్డి, బాసాని నాగభూషణం, ఉపాధ్యక్షులుగా కొమ్ముల సతీష్ కుమార్ లను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ మండల జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని అన్నారు, తమపై నమ్మకంతో ఏకగ్రీవంగా ఎన్నుకున్న జర్నలిస్టులకు ధన్యవాదాలు తెలిపారు. నిజం తప్పిన వ్యవస్థ పై మడమ తిప్పకుండా ప్రజలకు, ప్రభుత్వ పాలకులకు వారధిగా అందర్నీ కలుపుకుని ముందుకు తీసుకుపోతామని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల జర్నలిస్టులు బలిజే వేణు, కొత్తపల్లి నవీన్,మాలోతు దేవ్ సింగ్, తుడుం క్రాంతి కుమార్,కొడిమాల రాజేందర్, అంకేశ్వరపు వంశీ, చెన్నబోయిన బుచ్చిబాబు, బంక ప్రవీణ్,బాసాని మల్లికార్జున్, జక్కుల కృష్ణమూర్తి, సురేష్,గిరబోయిన రాజు,తుడుం రవిందర్,తుడుం రాజు పాల్గొన్నారు.

## అన్నం పెట్టిన పార్టీకి సున్నం పెట్టే రకం ఎమ్మెల్యే కడియం



**రఘునాథపల్లి, ఏప్రిల్ 10 ( ప్రజాజ్యోతి):** బుధవారం రోజున రఘునాథపల్లి మండలం అశ్వరావుపల్లి గ్రామంలో బిఆర్ఎస్ యువజన విభాగం ఆధ్వర్యంలో ఏర్పాటు సమావేశంలో గ్రామ యువజన నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు,ఈ కార్యక్రమంలో యువజన నాయకులు కుర్ర కమలాకర్ గౌడ్ మాట్లాడుతూ,కడియం శ్రీహరి బీఆర్ఎస్ పార్టీలో అనేక పదవులు అనుభవించాక.. పార్టీ కష్టకాలంలో ఉన్న సమయంలో అధికార పార్టీలోకి వెళ్లడం కడియం అవకాశవాద రాజకీయానికి నిదర్శనమన్నారు. 40 ఏళ్ల రాజకీయ అనుభవం అని చెప్పుకునే కడియ శ్రీహరి.వెనక్కి తిరిగిచూసుకుంటే వెన్ను పోటు రాజకీయం తప్ప మరోటి ఉండబోదన్నారు. ఎందరో ఉద్య మకారులు పార్టీ కోసం తమ జీవితాలు త్యాగం చేస్తే.మధ్యలో వచ్చిన కడియంకు కేసీఆర్ పెద్దపీట వేసినా పార్టీని వీడడం బా ధాకరమన్నారు. తన కూతురు రాజకీయ భవిష్యత్ కోసం ఎంతో మందిని నట్టేటా ముంచారని విమర్శించారు. వరంగల్ నుంచి పోటీ చేస్తున్న కడియం కావ్యకు ప్రజలు తగిన గుణపాఠం చెప్తా రని హెచ్చరించారు. బీఆర్ఎస్ బీఫామ్ మీద ఎమ్మెల్యేగా గెలిచిన శ్రీహరి రాజీనామా చేయకపోతే తెలంగాణ చరిత్ర హీనుడు గా మిగిలిపోతారు అన్నారు

# కాంగ్రెస్ పార్టీతోనే ఎస్సీ, ఎస్టీ,బీసీ, మైనార్టీలకు, పేదలకు, రైతులకు న్యాయం

- యేకుల సురేష్ ..
- కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ నల్గొండ జిల్లా ఉపాధ్యక్షులు



కొండమల్లేపల్లి ఏప్రిల్ 10 ప్రజా జ్యోతి: అన్ని రంగాల్లో జనాభా ధమాషాన వాటా అని స్పష్టం చేసిన కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ప్రసంగం.
ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీ మరియు పేదలు, రైతులు అందరు కాంగ్రెస్ పార్టీతోనే కలిసి నడవాలని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ నల్గొండ జిల్లా ఉపాధ్యక్షులు యేకుల సురేష్ అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో హైదరాబాదులోని తుక్కుగూడ రాజీవ్ ప్రాంగణంలో ఏప్రిల్ 6న కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన జనజాతర మహాసభలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ప్రసంగం ద్వారా కాంగ్రెస్ పార్టీ దేశంలోని ప్రజలందరికీ ఏ విధమైనటువంటి న్యాయం చేస్తుందో స్పష్టం చేశారని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ నల్గొండ జిల్లా ఉపాధ్యక్షుడు తెలిపారు. ఆ సభలో రాహుల్ గాంధీ ప్రసంగిస్తూ దేశంలో 50 శాతం మంది ఓబీసీలు, 15 శాతం దళితులు, 8 శాతం ఆదివాసీలు, 15 శాతం మైనార్టీలు, 5 శాతం మంది పేదలు ఉన్నారు. వీరంతా కలిపి 90 శాతానికి పైనే. దేశంలోని టాప్ 200 సంస్థల యజమానుల్లో దళితులు, ఆదివాసీలు, మైనార్టీలు కనిపించరు. దేశ పరిపాలన కేవలం 90 మంది ఐఏఎస్ అధికారుల గుప్పిట్లో ఉంది. ఓబీసీల జనాభా 50 శాతం ఉంటే. ఆ 90 మంది ఐఏఎస్ లో ఓబీసీలు ముగ్గురు మాత్రమే అంటే ఐదు శాతమే ఉన్నారు. ఆదివాసీ ఐఏఎస్ ఒకరు, దళిత ఐఏఎస్ లు ముగ్గురు ఉన్నారు.
బడ్జెట్ పరంగా చూసినా రూ.100 ఖర్చులో రూ.6 ఖర్చు మాత్రమే ఎస్సీ, ఎస్టీ, బీసీ అధికారుల అజమాయిషీలో జరుగుతోంది. దేశ పరిపాలనలో 90 శాతం మంది భాగస్వాములుగా లేరని తెలిపారు. కావున కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే దేశవ్యాప్తంగా కులగణన చేపడతాం తద్వారా దేశ పరిపాలనలో ఎవరి వాటా వారికి జనాభా దమాషా కల్పిస్తామన్నారు. ఆ విధంగా అన్ని రంగాలలో యువత, మహిళలు, రైతులు, కార్మికులు, ఎస్సీలు, ఎస్టీలు, బీసీలు, మైనార్టీలకు న్యాయం చేస్తామని ఆ విధంగానే జాతీయ కాంగ్రెస్ పార్టీ 5 ముఖ్య న్యాయంలతో మేనిఫెస్టో రూపొందించామని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తెలిపారని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ నల్గొండ జిల్లా ఉపాధ్యక్షులు యేకుల సురేష్ అన్నారు.
అదేవిదంగా జాతీయ కాంగ్రెస్ పార్టీ ప్రవేశ పెట్టిన సామాజిక న్యాయం, యువ న్యాయం, రైతు న్యాయం,మహిళా న్యాయం, కార్మిక న్యాయం ఈ 5 న్యాయాలు ఆర్థిక, సామజిక అభివృద్ధిని సాధించేందుకు, ఉద్యోగ, ఉపాధి అవకాశాలను బలోపేతం చేసేందుకు, రైతులను, మహిళలను మరియు యువతను ప్రోత్సహించి వారి నైపుణ్యాలకు మెరుగులుదిద్ది భారత దేశాన్ని అన్ని రంగాలలో దృఢంగా చేసేందుకు తోడ్పడతాయని కావున యువత, పేదలు, రైతులు, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ ప్రజలు అంతా వారికి న్యాయం చేసేందుకు సిద్ధంగా ఉన్న కాంగ్రెస్ పార్టీని ఆదరించి రానున్న పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించి దేశంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చే విధంగా కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ నల్గొండ జిల్లా ఉపాధ్యక్షులు యేకుల సురేష్ పిలుపునిచ్చారు.

# పవిత్ర రంజాన్

## పర్వదిన శుభాకాంక్షలు ...
## దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి

కొండ మల్లేపల్లి ఏప్రిల్ 10 ప్రజా జ్యోతి: ముస్లిం సోదర , సోదరీమణులకు ప్రజలకు కొండ మల్లేపల్లి మండల ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి



పవిత్ర రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు... ఈసందర్భంగా వారు మాట్లాడుతూ సేవతత్పరతకు మత సామరస్యానికి ప్రతీక అని...ప్రతి ఒక్కరు సంతోష వాతావరణంలో పండుగను జరుపుకోవాలని ఆకాంక్షించారు.. ఈ రంజాన్ మాసంలో లో నెల రోజుల పాటు కఠోరమైన ఉపవాస దీక్షలు చేసిన ముస్లిం సోదరుల దీక్ష ఫలించాలని అల్లాను ప్రార్థించారు.

# రైతు సమస్యలపై లఘు చిత్రం నిర్మించడం అభినందనీయం

కోదాడ టౌన్ ఏప్రిల్ 10 ( ప్రజా జ్యోతి) దేశానికి అన్నం పెట్టే రైతుల సమస్యలు ప్రజలందరికీ అర్థమయ్యేలా వెబ్ సినిమా నిర్మించడం అభినందనీయమని కోదాడ మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి. చందర్ రావు అన్నారు. మంగళవారం కోదాడ పట్టణంలోని వారి నివాసంలో



నిర్మాతలురోడ్డవేని. శ్రీనివాస్, బుడిగం.లికిత్ కుమార్, పూజిత్ కుమార్, దర్శకులు ,సాయి నిఖిల్ లు , నిర్మించిన వ్యవస్థ యూట్యూబ్ షార్ట్ ఫిలింను వారు ప్రారంభించి మాట్లాడారు.హకోదాడ ప్రాంతానికి చెందిన కళాకారులు సందేశాత్మకమైన చిత్రాలను నిర్మిస్తూ ప్రజలందరి ఆదరాభిమానాలు పొందడం పట్ల చిత్ర బృందం యూనిట్ సభ్యులను వారు ప్రత్యేకంగా అభినందించారు.హకొగా ఈ షార్ట్ ఫిలిం లోహకోదాడకు చెందిన బుడిగం నరేష్, గుండపునేని ప్రభాకర్ రావు,ఓరుగంటి శ్రీనివాస్ రెడ్డి, అఖిల్, పుల్లారావు, శరత్, కమతం. వెంకటయ్య, సత్యనారాయణ లు నటులుగా నటించారు. సాయి శ్రీనివాస్ ఈ చిత్రానికి కెమెరామెన్ గా పనిచేశారు.

# ఇస్లాంపూర్ మసీదులో ఘనంగా ఘనంగా శబ్ ఎ ఖదర్ వేడుకలు

భువనగిరి ఏప్రిల్ 9 ప్రజాజ్యోతి భువనగిరి పట్టణంలోని ఇస్లాంపూర మసీదులో ఘనంగా ఘనంగా పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్క రించుకొని శబ్ ఎ ఖదర్ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మసీదులో,మౌలానా ధార్మిక సందేశం తో పాటు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిం చారు. ప్రతి ఒక్కరు దైవ భక్తితో ఖురాన్ పట్టణం చేస్తూ జాగారం నిర్వహించారు. మసీదులో చిన్న పిల్లలకు ఇస్లాం పై అవగాహనా ఉండాలనే ఉద్దేశంతో మసీదు కమిటీ సభ్యులు



కాంపిటిషన్ నిర్వహించారు.చిన్నారులు తమ ప్రతిభ కనబరచి దువాలను మరియు నాతే షరీఫ్ లను పఠించారు. ఇస్లాంపురా యూత్ ఆధ్వర్యంలో ఉపవాసం ఉండేవారికోసం సహెర్ నిర్వహించారు
ఈ సందర్భంగా మసీద్ కమిటీ పెద్దలు,మాట్లాడుతూ సమాజంలో,ప్రతి ఒక్కరు దైవ ప్రవక్త మహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లం,సన్మార్గంలో నడవాలని,యువత చెడు మార్గం లో పయనించరాదని పిలుపునిచ్చారు.అనంతరం కాంపిటిషన్ లో గెలుపొందిన పిల్లలకు గిఫ్ట్ లను అందజేశారు.అనంతరం జమాల్ షరీఫ్ అందరికి ఈద్ ముబారక్ తెలిపారు.ఈ కార్యక్రమం లో మసీద్ కమిటీ అధ్యక్షులు జాకిర్ సభ్యులు జమాల్ షరీఫ్ అసద్, వసీమ్, అఫ్జల్,మన్నాన్ఎండీ ఇస్తియాక్,ఎండీ ఇంతియాజ్, ఆదిల్ మౌజన్, మొఖ్తార్, రాశేద్,ఆసిఫ్ ఆసిమ్ ఉస్మాన్ జోబియా అజీమ్ మావియ నుసేబా,నాజ్, అర్షియా,శీరిన్ జబీన్,కౌసర్ బాను,అర్షియా కాఏరా,మరియం రిదా మరియం,మదిహ మూసా తదితరులు పాల్గొన్నారు.

# అల్లా దీవెనలు అందరిపై ఉండాలి

- ముస్లిం సోదరులు ఉపవాస దీక్షలు ఫలించాలి
- ఇఫ్తార్ విందులు మతసామరస్యానికి ప్రతీకలు

కోదాడ టౌన్ ఏప్రిల్ 10 (ప్రజా జ్యోతి)

ఆ అల్లా దీవెనలు ప్రతి ఒక్కరిపై ఉండాలని పవిత్ర రంజాన్ మాసంలో ముస్లిం సోదరులు చేసే ఉపవాస దీక్షలు ఫలించాలని మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. మంగళవారం కోదాడ పట్టణంలోని రోసమ్మ వీధిలో ముస్లిం సోదరులకు షాకీర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో మాజీ ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడుతూ.....బిఆర్ఎస్ ప్రభుత్వంలో ముస్లింలకు రంజాన్ తోఫా అందచేసేదని- కాంగ్రెస్ ప్రభుత్వం అటువంటి సంప్రదాయాలను పాటించకపోవడం దురదృష్టకరమని ఆయన అన్నారు.గత ప్రభుత్వం మైనార్టీలకు ప్రభుత్వం తరపున ఇఫ్తార్ విందులను ఏర్పాటు చేసేదని- కాంగ్రెస్ ప్రభుత్వం సాంప్రదాయాలను విస్మరించిందని ఆయన అన్నారు .సమాజానికి ఉపయోగపడే అల్లా బోధనలను ప్రతి ఒక్కరు పాటించాలన్నారు.ఇఫ్తార్ విందులు మతసామరస్యానికి ప్రతీకలు అన్నారు. అల్లా బోధనలు సమాజానికి ఆదర్శమైనవన్న సమాజం బాగుండాలని ప్రకృతి కరణించాలని ముస్లిం సోదరులు చేస్తున్న కటోర ఉపవాస దీక్షలు విజయవంత కావాలని ఆకాంక్షించారు. ముస్లిం సోదరులకు ఎంతో పవిత్రమైన పెద్దదిగా భావించే రంజాన్ పండుగను ప్రశాంత వాతావరణంలో సంతోషంగా



కలిసిమెలసి జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ కార్మికులు విభాగం నాయకులు నయీం కౌన్సిలర్లు షఫీ, ఫాతిమా కాజా, మహిళా నాయకురాలు పిట్టల భాగ్యమా, ముస్లిం మైనార్టీ నాయకులు, మత పెద్దలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన మోర్చా నియోజకవర్గ స్థాయి సమావేశము

దేవరకొండ, ఏప్రిల్ 10 (ప్రజా జ్యోతి ) భారతీయ జనతా పార్టీ దేవరకొండ గిరిజన మోర్చా నియోజకవర్గ స్థాయి సమావేశము ను టిటిడి కళ్యాణ మండపంలో బుధవారం నాడు నిర్వహించడం జరిగింది ముఖ్య అతిథిగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కర్నాటి సురేష్, గిరిజన మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు దేవరకొండ నియోజకవర్గం ఇన్చార్జి మల్లేష్ నాయక్ పాల్గొన్నారు.వారు మాట్లాడుతూ నరేంద్ర మోడీని





మూడవసారి ప్రధానమంత్రి చేయడమే లక్ష్యంగా పార్లమెంటు అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి ని భారీ మెజారిటీతో గెలిపించడం కోసం ప్రతి ఒక్క కార్యకర్త పనిచేయాలని తెలంగాణ కోసం నరేంద్ర మోడీ చేసిన సంక్షేమల గురించి ప్రజలను చైతన్య పరచాలని, ప్రతి తండాలో కార్నర్ మీటింగ్ ఏర్పాటు చేయాలని, నరేంద్ర మోడీ పథకాలను వివరించాలని కోరారు. ఈ సమావేశంలో దేవరకొండ గిరిజన మోర్చా అసెంబ్లీ కన్వీనర్ వడ్త్యా బిక్షపతి జాదవ్,టౌన్ అధ్యక్షులు గుండాల అంజయ్య యాదవ్, ఎస్టి మోర్చా రాష్ట్ర మీడియా కన్వీనర్ వినోద్ రాథోడ్, ఎస్టి మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు సంతోష్ నాయక్, ఎస్టి మోర్చా మండల అధ్యక్షులు కొర్ర రాజు నాయక్,అంజి నాయక్, శంకర్ నాయక్,జయరాం నాయక్ నందు నాయక్,లచ్చిరాం నాయక్, రవీందర్ నాయక్ మరియు వివిధ నాయకులకు కార్యకర్తలు పాల్గొన్నారు.

# భువనగిరి పార్లమెంటు అభివృద్ధి సీపీఎం పార్టీతోనే అభివృద్ధి సాధ్యం

నాంపల్లి, ఏప్రిల్,10(ప్రజా జ్యోతి): భువనగిరి పార్లమెంట్ పరిధిలో ఉన్న ఏడు నియోజకవర్గాల అభివృద్ధి సీపీఎం పార్టీతోనే సాధ్యమని సిపిఎం మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి అన్నారు.బుధవారం నాంపల్లి మండలం మేళ్లవాయి గ్రామ సీపీఎం శాఖ సమావేశం కొమ్ము లక్ష్మయ్య అధ్యక్షతన నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సీపీఎం మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి హాజరై మాట్లాడుతూ గత పాలకుల పుణ్యమా అని భువనగిరి పార్లమెంటు నియోజకవర్గం అభివృద్ధిలో ఆమడ దూరంలో ఉందని అన్నారు. పార్లమెంటులో వామపక్షాల బలం తగ్గడంతో బీజేపి కార్పొరేట్ శక్తులు గత పది సంవత్సరాల కాలం నుండి ప్రజావ్యతిరేక బిల్లులను తీసుకువచ్చి పార్లమెంట్లో ఆమోదింప



చేసుకుంటున్నారని అన్నారు. దేశంలో ప్రజాస్వామ్యం అత్యంత ప్రమాదంలో పడిందని, భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత భారత ప్రజలపైన ఉందన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం నుండి ఎంతోమంది అమరవీరులు తమ ప్రాణాలను ప్రజల కోసం త్యాగం చేసి పేదలకు 10 లక్షల ఎకరాల భూమి పంచిన చరిత్ర ఎర్రజెండాకు ఉందన్నారు. భువనగిరి పార్లమెంట్ సిపిఎం అభ్యర్థి ఎండి జహంగీర్ సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓట్లు వేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సీపీఎం మండల కమిటీ సభ్యులు కొమ్ము ముఖేష్, కె వెంకటయ్య, కుందేళ్ళ పర్వతాలు ,కృష్ణ, ఎం గీత, కవిత, జయసుధ, శ్వేత, సుజాత, నాగమణి, గిరి,తదితరులు పాల్గొన్నారు.

# ఓటింగ్ శాతం పెంచడానికి అన్ని వర్గాల ప్రజలతో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి

## పిడబ్ల్యుడి, ట్రాన్స్ జెండర్స్ లకు ఓటు పై అవగాహన కల్పించాలి
## ఎఫ్ ఎస్ టి, స్ ఎస్ టి, వి ఎస్ టి, టీంలు బాగా పని చేయాలి

నల్లగొండ ఏప్రిల్ 10(ప్రజాజ్యోతి): సూర్యాపేట జిల్లా కలెక్టరేట్లో ని మీటింగ్ హాల్లో పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు సంబంధించి సూర్యాపేట జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట రావుతో కలిసి
నల్గొండ జిల్లా, సూర్యాపేట జిల్లాకు చెందిన ఎస్పీలు, అదనపు కలెక్టర్లు, సూర్యాపేట జిల్లా ఏఆర్వోలు, నోడల్ ఆఫీసర్స్,సెక్టోరియల్ ఆఫీసర్స్ తో నల్గొండపార్లమెంట్ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ దాసరి హరి చందన" సమీక్ష సమావేశం నిర్వహించారు.ఎన్నికల గడువు సమీపిస్తున్న తరుణంలో ఎన్నికల ప్రక్రియలో పాల్గొనే అధికారులు, సిబ్బంది జాగ్రత్తగా ఉండాలని ఆమె సూచించారు. విభాగలవారీగా సూర్యాపేట జిల్లా పరిధిలోని మూడు నియోజకవర్గాల ఏఆర్ఓ లను నోడల్ ఆఫీసర్లు, సెక్టోరియల్ అధికారులను ఎన్నికల నిర్వహణ పనుల గురించి అడిగి తెలుసుకున్నారు.సోషల్ మీడియా ఎస్ ఎస్ టి, వి ఎస్ టి నోడల్ ఆఫీసర్స్ యాక్టివ్ గా ఉండాలని కోరారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో సమస్యాత్మకంగా ఉన్న పోలింగ్ కేంద్రాలపై దృష్టి సారించాలని చెప్పారు. 18వ తేదీ నుండి నామినేషన్ల ప్రక్రియ మొదలవుతుందని, ఈలోపే ట్రాన్స్ జెండర్స్, పిడబ్ల్యుడి ల తో ఓటరు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ప్రతి పోలింగ్ స్టేషన్ వద్ద కనీస సౌకర్యాలు అయిన తాగునీరు మరుగుదొడ్లు నీడ ఎండను తట్టుకునే విధంగా అవసరమైతే కూలర్స్ ఉండేలా చూడాలన్నారు. పోలింగ్ స్టేషన్ ల కు సంబంధించి రాండమైజేషన్ ప్రక్రియ పూర్తయిందని, ఈవీఎంల తనిఖీ సైతం పూర్తి చేశామని, ఈ



విషయంలో ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. నామినేషన్ ప్రక్రియ అయిపోయిన తర్వాత హోమ్ ఓటింగ్ ప్రక్రియ మొదలవుతుందని, హోమ్ ఓటింగ్ పై పిడబ్ల్యుడి, 85 సంవత్సరాలు నిండిన ఓటర్లలో చైతన్యం తీసుకురావాలని అన్నారు. హీట్ వేవ్ ఉన్న నేపథ్యంలో పోలింగ్ సిబ్బంది జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఈ సందర్భంగా సూర్యాపేట జిల్లా పరిధిలో ఉన్న మూడు నియోజకవర్గాల లో నియోజకవర్గాల వారిగా ఉన్నఓటర్లు......? పోలింగ్ స్టేషన్స్,ఎన్నికల నిర్వహణ ప్రక్రియ ఏ విధంగా చేస్తున్నామనే విషయాలకు సంబంధించి సూర్యాపేట స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సిహెచ్ ప్రియాంక నల్గొండ పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ దాసరి హరిచందనకు వివరించారు. సమావేశం అనంతరం సూర్యాపేట జిల్లా కలెక్టరేట్లో ఏర్పాటుచేసిన ఎలక్షన్ ఇంటిగ్రేటెడ్ కంట్రోల్ రూమ్, మీడియా సెంటర్, సోషల్ మీడియా పోస్ట్ ట్రైనింగ్ సెంటర్, బ్యాంకు ట్రాన్సాక్షన్ మోనిటరింగ్ సెల్ లను సందర్శించి పనితీరును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావు, సూర్యాపేట జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే, నల్గొండ జిల్లా ఎస్పీ చందనా దీప్తి,సూర్యాపేట జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సిహెచ్ ప్రియాంక, రెవిన్యూ అదనపు కలెక్టర్ పుష్పలత, నల్గొండ రెవిన్యూ అదనపు కలెక్టర్జె. శ్రీనివాస్, నల్గొండ జిల్లా డిప్యూటీ డిఈఓ నటరాజ్, సూర్యాపేట ఏఎస్పీ నాగేశ్వరరావు తదితరులు హాజరయ్యారు.



# లోక్ సభ ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రం, రిసెప్షన్ కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు చేయాలి

## జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి దాసరి చందన

నల్లగొండ ఏప్రిల్ 10(ప్రజాజ్యోతి): లోక్ సభ ఎన్నికల సందర్భంగా ఏర్పాటు చేయనున్న ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రం, రిసెప్షన్ కేంద్రాల్లో అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి దాసరి చందన ఆదేశించారు. బుధవారం ఆమె మిర్యాలగూడ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటుచేసిన ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రం, రిసెప్షన్ కేంద్రాన్ని, ఈవీఎంలు భద్రపరిచే స్ట్రాంగ్ రూములను, ఈవీఎంల కమీషనింగ్ రూములను పరిశీలించారు. ఈ వి ఎం లు భద్రపరిచే స్ట్రాంగ్ రూముల వద్ద ఏర్పాటు చేయాల్సిన సిసి కెమెరాలు, భద్రత ఏర్పాట్లు,



తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ అధికారులకు పలు సూచనలను చేశారు. గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఇక్కడే డిఆర్ సి కేంద్రాలను, స్ట్రాంగ్ రూములు ఏర్పాటు చేసిన విషయాన్ని తెలుసుకొని గతంలోని అనుభవాలను దృష్టిలో ఉంచుకొని ఏవైనా సమస్యలు ఉన్నట్లయితే వాటి పరిష్కారానికి తగు చర్యలు తీసుకోవాలని ఆమె సూచించారు. జిల్లా కలెక్టర్ తో పాటు, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, మిర్యాలగూడ ఆర్డీవో శ్రీనివాస్ రావు, డిఎస్పి రాజశేఖర్ రాజు, తహసిల్దార్ హరిబాబు తదితరులు ఉన్నారు.

# రామాపురంలో ఉచిత వైద్య శిబిరం

నడిగూడెం, ఏప్రిల్ 10 ,ప్రజా జ్యోతి: నడిగూడెం మండలం రామాపురంలో సికింద్రాబాద్ మహంకాళి పోలీస్ స్టేషన్. సి ఐ కుక్కడపు పరశురాం సహకారంతో, నల్గొండ జిల్లా కామినేని వైద్య కళాశాల డాక్టర్లచే ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. వైద్య పరీక్షలు నిర్వహించిన డాక్టర్లు 11వ తారీఖున శస్త్రచికిత్సలకు నార్కట్ పల్లి కి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బూత్కూరు వెంకటరెడ్డి, తిప్పిరెడ్డి చిన్నకోటిరెడ్డి , మందుల శ్రీను,కుక్కడపు భార్గవ్, సాంబ శివారావు, వైద్య సిబ్బంది, ఆశా సిబ్బంది పప్పుల అన్నపూర్ణ ,విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## కేజీబీవీ బాలికల పాఠశాలలో ఆంగ్ల మాధ్యమంలో
# ఆరవ తరగతి ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం



రుద్రూర్, ఏప్రిల్ 10 (ప్రజా జ్యోతి) : రుద్రూర్ మండల కేంద్రంలో గల కేజీబీవీ బాలికల పాఠశాలలో ఆంగ్ల మాధ్యమంలో ఆరవ తరగతి ప్రవేశాలకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు కేజీబీవి పాఠశాల ప్రత్యేక అధికారిణి బి. శ్యామల ఒక ప్రకటనలో తెలిపారు. కేవలం ఆరవ తరగతి యందు 40 సీట్లకు ప్రవేశాలు ఉన్నాయన్నారు. అనాధలు, తల్లి /తండ్రి లేనివారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వబడుతుందని, పేద మధ్యతరగతికి చెందిన విద్యార్థినులకు ప్రాధాన్యత ఇవ్వబడుతుందని పేర్కొన్నారు. పాఠశాల నుండి మూడు నుండి ఐదు కిలోమీటర్ల దూరంలో గల రుద్రూర్ మండలానికి చెందిన పరిసర గ్రామాల విద్యార్థినులకు ప్రాధాన్యం ఉంటుందని తెలిపారు.

**దరఖాస్తుదారులు సమర్పించవలసిన పత్రాలు:**
1.ఆధార్ కార్డు జిరాక్స్. 2.పూర్వం చదివిన పాఠశాల బోనాఫైడ్, విద్యా సంబంధిత పత్రాలు.. 3.జనన ధ్రువీకరణ పత్రం .. 4.కుల ధ్రువీకరణ పత్రం .. 5.ఆదాయ ధృవీకరణ పత్రం .. 6.ఆరోగ్య ధ్రువీకరణ పత్రం.. 7.నాలుగు పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు.. పైన తెలిపిన పత్రాలన్నీ కూడా తప్పనిసరిగా సమర్పించవలెనన్నారు. నిర్ణీత సమయంలో, సకాలంలో స్పందించి పాఠశాల సిబ్బందికి సహకరించగలరని మనవి.

**దరఖాస్తు ఫారంకి సమర్పించవలసిన పత్రాలు :** నకిలీలు/జిరాక్స్ కాఫీస్ లు స్వీకరించబడతాయని ఆమె తెలిపారు.

# ఐపీఎల్ బెట్టింగ్ జోరు..

- ఆన్‌లైన్‌లో దర్జాగా బెట్టింగ్ చేస్తున్న బెట్టింగ్ రాయుళ్లు
- బెట్టింగ్ కూపంలో ఇరుక్కుపోయి అప్పులపాలు



రుద్రూర్, ఏప్రిల్ 10 (ప్రజా జ్యోతి) : క్రికెట్ బెట్టింగ్ మోజు రోజురోజుకు పెరిగిపోతోంది. ప్రస్తుతం ఐపిఎల్ బెట్టింగ్ బెంబేలెత్తిస్తోంది. జెంటిల్ మెన్ గేమ్ గా పేరున్న క్రికెట్ ను పందేలతో బెట్టింగ్ ముఠా సొమ్ముగా మలుచుకుంటుంది. క్రికెట్ బుకీల చేతుల్లో చిక్కి అనేకమంది యువత, వ్యాపారులు, ఉద్యోగులు మంచి జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. అనేక ఏళ్లుగా నడుస్తున్న బెట్టింగ్ దందా ఐపిఎల్ తో తారస్థాయికి చేరింది. పట్టణాలకు పరిమితమైన బెట్టింగ్ నేడు పల్లెలకు పాకింది. ఆన్ లైన్ కావడంతో విచ్చలవిడిగా వెబ్ సైట్లు పుట్టుకొస్తున్నాయి. ప్రధాన బుకీలు నగరాల్లో అంటూ సబ్ ఎజెంట్లను జిల్లా కేంద్రాలకు పంపి బెట్టింగ్ వ్యాపారాన్ని దర్జాగా కొనసాగిస్తున్నారు. ఉమ్మడి నిజామాబాద్ లో క్రికెట్ బెట్టింగ్ దాదాపు ఇరవై ఏళ్లుగా నడుస్తోంది. ఇంటర్ నెట్ విస్తరించడంతో ఆన్ లైన్ గా మారిన బెట్టింగ్ రోజుకు రూ. కోట్లల్లో కొనసాగుతుందని పలు ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. నిజామా బాద్ జిల్లా కేంద్రంగా గత అనేక ఏళ్లుగా బెట్టింగ్ కొనసాగుతోంది. పోలీసులు ఎంత ప్రయత్నం చేసినా బెట్టింగ్ రాయళ్లు చిక్కడం లేదు. గతంలో కొందరు చిక్కినా మళ్ళీ బెట్టింగ్ షరామామూలే అయ్యింది. ప్రస్తుతం ఐపిఎల్ సీజన్ నడుస్తుండడంతో నిజామాబాద్, ఆర్మూర్, కామారెడ్డి, బాన్సువాడ పట్టణాలతో పాటు పల్లెల్లో కూడా బెట్టింగ్ జోరుగా కొనసాగుతోంది.

**నిత్యం రూ. 20 కోట్ల పైనే బెట్టింగ్**

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా కొనసాగుతున్న బెట్టింగ్ లో రోజుకు రూ. 20 కోట్ల పైనే ఉందని సమచారం. ఇటీవల రాష్ట్రంలో కోట్లాది రూపాయలు బెట్టింగ్ ముఠా నుంచి పోలీసుల దాడుల్లో బయటపడుతున్నాయి. నిజామాబాద్ జిల్లాలో ఇంత జోరుగా బెట్టింగ్ జరుగుతున్నప్పటికీ పోలీసులు అవైపుగా ఎందుకు దృష్టి సారించడం లేదో మరి. గతంలో అనేక మంది బెట్టింగ్ రాయుళ్ళని, బుకీలను ఆర్మూర్, నిజమాబాద్ పట్టణాల్లో అరెస్ట్ చేసిన సంఘటనలు ఉన్నాయి. ప్రత్యేక నిఘా పెడితే క్రికెట్ బెట్టింగ్ రాయుళ్లను, ముఠాను పట్టుకునే అవకాశం లేకపోలేదు. ఎన్నికల సమయం కావడంతో పోలీసులు తీవ్ర పనిభారంలో ఉన్నారు. ఇదే అదనుగా బెట్టింగ్ రాయుళ్లు దర్జాగా అక్రమదందా కొనసాగిస్తున్నారు.

**- అప్పుల ఊబిలో బెట్టింగ్ రాయుళ్ళు**

బెట్టింగ్ మహమ్మారి అనేక కుటుంబాలను ఆర్థికంగా ఛిద్రం చేస్తోంది. బెట్టింగ్ కు అలవాటు పడ్డవారు అప్పులు చేసైనా పందెం కాస్తారు. వ్యాపారాలను, ఉద్యోగాలను వదిలి బెట్టింగ్ పై మోజుతో చక్కని సంసారాలను నాశనం చేసుకుంటున్నారు. వ్యాపారాలలో పెట్టుబడులను బెట్టింగ్ కు పెట్టి దెబ్బతింటున్నారు. బెట్టింగ్ లో డబ్బులు సంపాదించవచ్చని ఆశపడి రూ. కోట్లల్లో పోగొట్టుకున్న వాళ్ళు అనేకమంది ఉన్నారు. ఇట్లా సగభాగం మంది ఆర్థికంగా నష్టపోయిన వాళ్ళు ఉన్నారు. కొందరు ఆర్థికంగా కోలుకోలేని స్థితిలో ఆత్మహత్యలు చేసుకున్నారు. అప్పులు పెరిగి పరారైన వాళ్ళు. అప్పులు తీసుకుని ఎగవేసిన వాళ్ళు ఉన్నారు. ఇలా ఉమ్మడి జిల్లాలో బెట్టింగ్ రక్కసి అనేక కుటుంబాలను బజారుపాలు చేసింది. బెట్టింగ్ పై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించి, నిలువరించాల్సిన అవసరం ఎంతైనా ఉందని పలువురు ఆరోపిస్తున్నారు.

## కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పనిచేయాలి

- వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ





బిచ్కుంద ఏప్రిల్ 10 (ప్రజా జ్యోతి) కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గం బిచ్కుంద మండల కేంద్రంలోని బండయ్యప్ప ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు సైనికుల్లాగా పనిచేయాలని దామోదర్ రాజనర్సింహ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గతంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ప్రజలకు చేసిన అభివృద్ధి పనులు రేపు కేంద్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత అందించే పథకాలపై ప్రచారం చేస్తూ.. రాబోయే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్క కార్యకర్త, నాయకుడు కలిసి పని చేయాలని కార్యకర్తలకు నాయకులకు దిశా నిర్దేశించారు. అదేవిధంగా బిచ్కుంద మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ విధి విధానాలు నచ్చక పదిమంది కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జుక్కల్ నియోజకవర్గం స్థాయి అన్ని మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మరియు పార్టీ శ్రేణులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక పాఠశాలలో వీడుకోలు సమావేశం





నిజాంసాగర్ ఏప్రిల్ 10 ప్రజా జ్యోతి నిజాంసాగర్ మండలం వడ్డెపల్లి గ్రామంలో ప్రాథమిక ఉన్నత పాఠశాలలో 7వ తరగతి చదువుతున్న విద్యార్థులకు వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మణ్ మాట్లాడుతూ... విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలనీ అన్నారు. విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకొని తల్లిదండ్రులకు సమాజానికి మంచి చేయాలని ఆయన అన్నారు. అనంతరం విద్యార్థులు నృత్యాలు చేసి అందరిని అలరించారు. ఈ కార్యక్రమంలో సి ఆర్ పి శ్రీధర్, అమ్మ ఆదర్శ కమిటీ పాఠశాల సభ్యులు మాజీ ఎస్ఎంసి చైర్మన్ పాఠశాల ఉపాధ్యాయులు విట్టల్ రావు మౌనిక హరీష్ చిన్న సాయిలు సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## జహీరాబాద్ పార్లమెంట్‌లో కాషాయ జెండా ఎగురవేస్తాం

- గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పనిచేయాలి
- బీజేపీ రాష్ట్ర నాయకుడు బాణాల లక్ష్మారెడ్డి





నాగిరెడ్డిపేట ఏప్రిల్ 10(ప్రజా జ్యోతి) జహీరాబాద్ పార్లమెంట్ లో కాషాయ జెండా ఎగురవేస్తాం అని గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని బీజేపీ రాష్ట్ర నాయకులు బాణాల లక్ష్మా రెడ్డి అన్నారు బుధవారం మండల కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ నూతన కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. బాణాల లక్ష్మా రెడ్డి మాట్లాడుతూ.. గత పది సంవత్సరాలు అబద్దాల మాటలతో మాయమాటలు చెప్పిన బిఆర్ఎస్ పార్టీ కి ప్రజలు బుద్ధిచెప్పి కాంగ్రెస్ పార్టీకి పట్టం కడితే అన్ని మోసపూరిత హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చిన వెంటనే ఆ హామీలను మర్చిపోయారని రైతులకు డిసెంబర్ 09 లోగరెండు లక్షల రుణ మాఫీ చేస్తా అన్న కాంగ్రెస్ ప్రభుత్వం హామీలను నెరవేర్చిందా నిరుద్యోగ భృతి, రైతుబంధు హామీలను అమలుపరచరా ప్రజలు ఒకసారి ఆలోచించాలని అని అయన కోరారు. ఎమ్మెల్యే మదన్ మోహన్ రావుకి బీబీ పాటిల్ గురించి మాట్లాడే నైతిక హక్కు కూడా లేదని గత పది ఏండ్లలో బీబీ పాటిల్ చేసిన అభివృద్ధి శ్వేత పత్రంతో బహిరంగ చర్చకు సిద్ధమని ఆయన తెలిపారు. గత పది సంవత్సరాలలో జహీరాబాద్ నియోజక వర్గంలో అవినీతి మచ్చ లేని నాయకుడని ప్రతి గ్రామాలను అభివృద్ధి చేసిన ఘనత బీబీ పాటిల్ ది అని అన్నారు. జహీరాబాద్ పార్లమెంట్ నియోజక వర్గంలో కాషాయ జెండా ఎగురవేస్తాం అని ధీమా వ్యక్తం చేసారు.నరేంద్ర మోడీ నాయకత్వంలో బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో చేస్తున్న పనులు, లక్ష్యాలను ప్రతీ ఇంటికి చేర్చడానికి కార్యకర్తలు కృషిచేయాలన్నారు. ఈ పార్లమెంట్ ఎన్నికలలో బీజేపీ అభ్యర్థి అయినా బీబీ పాటిల్ గెలిపించుకోవడానికి ప్రతి కార్యకర్త అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. నూతనంగా ప్రారంభించిన పార్టీ కార్యాలయాలను వేదికలుగా చేసుకుని పార్టీని మరింత విస్తరించాలని సూచించారు మోదీ చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు.జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో బీజేపీ గెలుపుకు కృషి చేయాలని యువకులకు, కార్యకర్తలకు సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మర్రి బాపు రెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి రవీందర్ రావు,అసెంబ్లీ కన్వీనర్ లింగారావు,మండల అధ్యక్షుడు సత్యబోయిన శ్రీకాంత్,మండల సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంత వాతావరణంలో పార్లమెంటు
# ఎన్నికల సిబ్బంది సమన్వయంతో పని చేయాలి

- జిల్లా ఎన్నికల అధికారి జీతేష్ వి పాటిల్



కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి ఏప్రిల్ 10. ప్రశాంత వాతావరణంలో పార్లమెంటు ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు అందరు నోడల్ అధికారులు, ఎన్నికల సిబ్బంది సమన్వయంతో పనిచేయవలసినదిగా జిల్లా ఎన్నికల అధికారి జితేష్ వి పాటిల్ కోరారు. బుధవారం కలెక్టరేట్ లోని మినీ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్లు చంద్రమోహన్, శ్రీనివాస్ రెడ్డి ,అదనపు ఎస్పీ నరసింహ రెడ్డి లతో కలిసి నోడల్ అధికారులతో ఎన్నికల ప్రవర్తనా నియమావళి, అనుమతులు, ఫిర్యాదుల పై స్పందించుట,అక్రమ డబ్బు,మద్యం, కానుకల వంటివి స్వాధీనపరచుకొనుట, పోస్టల్ బ్యాలెట్, ఈ.వి.ఏం.ల తరలింపు తదితర అంశాలపై సుదీర్ఘంగా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అభ్యర్థి చేసే ప్రతి ఖర్చు లెక్కలో చూపవలసి ఉంటుందని అన్నారు. ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనలో ప్రధానంగా ముందస్తుగా అనుమతులు లేని వాహనాలు, సభలు, సమావేశాలు, లౌడ్ స్పీకర్ లతో పాటు డబ్బు, మద్యం, బహుమతులు తరలించుటపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. కోడ్ ఉలంఘన, అక్రమ డబ్బు, మద్యం తరలింపులపై కేసులు నమోదు చేసి రోజు వారి నివేదికలు సమర్పించాలని సూచించారు. సి విజిల్ యాప్ ద్వారా వస్తున్న ఫిర్యాదులపై తక్షణమే ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాలకు సమాచార మందించాలని, కంట్రోల్ రూమ్ సిబ్బంది అప్రమత్తంగా పనిచేయాలని అన్నారు. ట్విట్టర్, పేస్ బుక్, వాట్స్ ఆప్, యూ ట్యూబ్ వంటి సామాజిక మాధ్యమాలలో వస్తున్న అసత్య వార్తలకు తక్షణమే స్పందించి అట్టి వార్తలు వ్యాప్తి చెందకుండా చూడాలన్నారు. చెల్లింపు వార్తలపై దృష్టిపెట్టాలని, కరపత్రాలు, ఫ్లెక్సీలు వంటివి ముంద్రించే విషయంలో ప్రజాప్రాతినిధ్య చట్టంలోని సెక్షన్ 127-ఏ సూచనలు పాటించాలన్నారు. ఎన్నికల ప్రచార ప్రకటనలు, ప్రచార అంశాలు, ఎల్.ఈ.డి. డిస్ ప్లే తదితర వాటికి ఎంసిఎంసి ద్వారా అనుమతులు జారీ చేయాలన్నారు. ఎన్నికల నోటిఫికేషన్ పడిన వెంటనే డివిజన్ ల వారీగా ఈ.వి.ఏం. లను క్లోస్డ్ కంటైనెర్ లో తరలించేలా ఏర్పాట్లు చేయాలన్నారు. బ్యాలెట్ యూనిట్ ద్వారా ఓటు వేసే విధానంపై పట్టణ ప్రధాన కూడళ్లలో ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలన్నారు. పోలింగ్ అధికారులు, మైక్రో అబ్జర్వర్లు, పోలీసు సిబ్బంది తదితరులకు అవసరమైన వాహనాలు సిద్ధం చేయాలన్నారు. పోస్టల్ బ్యాలెట్ కు సంబందించిన ప్రక్రియ సోమవారం నాటికి పూర్తిచేయాలన్నారు. ఎన్నికల విధులు కేటాయించిన వారికి ఎలాంటి మినహాయింపు లేదని, హాజరు కానీ వారికి షో కాజ్ నోటీసులు జారీచేస్తామని. ఉద్యోగులు ఎవ్వరు రాజకీయ పార్టీల సభలు, సమావేశాలు తదితర కార్యక్రమాలలో పాల్గొనరాదని హెచ్చరించారు. ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద వికలాంగుల కోసం వీల్ చైర్ సిద్ధంగా ఉంచాలన్నారు. ఎన్నికల నిర్వహణ పై ప్రకటన వెలువడిన నాటి నుండి నేటి వరకు 50 లక్షల నగదుతో పాటు 41 లక్షల విలువగల మద్యం స్వాదీనం చేసుకున్నామని కలెక్టర్ తెలిపారు. ఎన్నికల సాధారణ పరిశీలకులుగా గోపాల్ జి తివారి, పోలిసు పరిశీలకులుగా దీపక్ భార్గవ్ ను ఎన్నికల కమీషన్ నియమించిందని కలెక్టర్ చెప్పారు. ఈ సమావేశంలో నోడల్ అధికారులు వరదా రెడ్డి , శ్రీనివాస్, అంబాజీ, శ్రీనివాస్ రెడ్డి, రాజారామ్, ఏ..ఓ. మసూర్ అహ్మద్, ఎన్నికల పర్యవేక్షకులు ప్రేమ్ కుమార్, ఇందిరా ప్రియదర్శిని, జ్యోతి, స్వప్న, అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీకి బిగ్ షాక్

- ఎమ్మెల్యే ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలోకి తన అనుచర వర్గంతో చేరిన సంగోజీవడి గ్రామ ఉపసర్పంచ్



కామారెడ్డి జిల్లా తాడ్వాయి ఏప్రిల్ 10 (ప్రజా జ్యోతి):- ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్ చేస్తున్న అభివృద్ధి పనులను చూసి ,సంగోజివాడి బీఆర్ఎస్ పార్టీ గ్రామ ఉపసర్పంచ్ గైని శివాజీ తన అనుచరులతో ఎమ్మెల్యే మధన్ మోహన్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందని తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు గడ్డం లింగం ,యూత్ అధ్యక్షుడు గంటా ప్రశాంత్ ,మైనార్టీ యూత్ అధ్యక్షులు ఎండి గని, షాబుద్దీన్ హమీద్, గైనీ రాజు , నాగరాజు, ఏక్ బాల్, బుదయ్య , కరామత్ ,షాదుల్, గైని బాలయ్య ,సాజిద్ ,రాజశేఖర్, రవి, భూమయ్య, మరి కొంతమంది టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు తెలిపారు. గైని శివాజీ మాట్లాడుతూ గతంలో టిఆర్ఎస్ పార్టీ చేసిన అరాచకాలను, అవినీతి , నచ్చక టిఆర్ఎస్ పార్టీ వీడుతున్నామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే మదన్మోహన్ ఎల్లారెడ్డిలో చేస్తున్న అభివృద్ధి పనులు చూసి కాంగ్రెస్ పార్టీలో చేరామని తెలిపారు. రాబోయే జహీరాబాద్ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరఫున కష్టపడి, అందర్నీ కలుపుకొని ఖచ్చితంగా ఎంపీ సురేష్ శెట్కర్ ను భారీ మెజార్టీతో గెలిపిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ తాడ్వాయి మండల అధ్యక్షుడు వెంకట్ రెడ్డి, మద్ది మహేందర్ రెడ్డి, అంబీర్ శ్యామ్ రావు ,జంగం రాజు, షౌకత్, మండల నాయకులు పాల్గొన్నారు.



## త్రాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు చేపట్టాలి



రెంజల్ ప్రజా జ్యోతి ఏప్రిల్ 10 : వేసవికాలంలో గ్రామాలలో త్రాగినీటి ఎద్దడి ఏర్పడకుండా చర్యలను చేపట్టాలని మండల అభివృద్ధి అధికారి శంకర్ అన్నారు. రెంజల్ మండలంలోని కల్లాపూర్, కిసాన్ తాండా, బాగేపల్లి, గ్రామ ప్రత్యేక అధికారులతో కలిసి వాటర్ ట్యాంకులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు గ్రామాలలో త్రాగునీటి ఎద్దడి రాకుండా ఎప్పటికప్పుడు చర్యలు చేపడుతూ, ప్రజలకు తాగునీరు అందించేలా ప్రణాళికలను సిద్ధం చేసి ఉంచాలన్నారు. గ్రామాలలో ప్రత్యేక అధికారులు ఎప్పటికప్పుడు వాటర్ ట్యాంకులను, లీకేజీలను, బోరు మోటార్లను సిబ్బందితో పరిశీలిస్తూ సమస్య రాకుండా చూడాలన్నారు. నర్సరీలలో మొక్కలు ఎండిపోకుండా నీటి ట్యాంకర్ ద్వారా అందించాలన్నారు. ఆయన వెంట ఎంపీవో గౌస్ ఉద్దీన్, సూపరిడెంట్ శ్రీనివాస్, గ్రామపంచాయతీ కార్యదర్శులు నవీన్, సాయిబాబా, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మైనార్టీ సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు

- అంకన్న గారి నాగరాజు గౌడ్



కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి ఏప్రిల్ 10. బీబీపేట్ మండలంలోని మాందాపూర్ గ్రామంలో జామ మసీద్ లో బుధవారం సాయంత్రం మండల రైతుబంధు సమితి మాజీ అధ్యక్షులు అంకన్నగారి నాగరాజ్ గౌడ్ ముస్లిం మైనార్టీ సోదరులకు రంజాన్ మాసం సందర్భంగా ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని ఉపవాసం ఉన్న మైనార్టీ సోదరులకు పండ్లు ఇచ్చి ఉపవాస దీక్ష విరమింపజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంజాన్ మాసం అత్యంత పవిత్రమైనదని, రంజాన్ పర్వదినం సందర్భంగా అడ్వాన్స్ గా ముస్లిం సోదరి, సోదరీమణులకు శుభాకాంక్షలు తెలిపారు. మతసామరస్యానికి ప్రతీక రంజాన్ మాసమను నెలవంక చూసినప్పటినుంచి ప్రారంభమయ్యే ఈ మాసంలో ముస్లిం సోదరులు కఠోరమైన ఉపవాస దీక్షలు చేపట్టి, దేవుని కృపకు పాత్రులవుతారన్నారు. ఈ కార్యక్రమంలో సలీం, నహీం, మౌల్సాబ్, అరిఫ్, అస్లాం, అయూబ్,అదిమ్, షారుక్ ఖాన్, మహిపాల్ రెడ్డి, శ్రీమాన్ గౌడ్ పాల్గొన్నారు.

## ఉగాది సందర్భంగా హనుమాన్
# టెంపుల్ వద్ద పంచాంగ శ్రవణం

- జ్యోతిష్య పండిత మఠం శివప్రసాద్ శాస్త్రి



కామారెడ్డి జిల్లా తాడ్వాయి ఏప్రిల్ 10 (ప్రజా జ్యోతి):- తాడ్వాయి మండలం చిట్యాల గ్రామంలో క్రోధి నామ సంవత్సర ఉగాది సందర్భంగా చిట్యాల హనుమాన్ టెంపుల్ వద్ద గ్రామ ప్రజల సమక్షంలో జ్యోతిష్య మఠం శివప్రసాద్ శాస్త్రి పంచాంగ శ్రవణం చేయడం జరిగింది. శివ ప్రసాద్ శాస్త్రి మాట్లాడుతూ ఈ క్రోది నామ సంవత్సరంలో కోపాన్ని విడిచి స్థిత ప్రజ్ఞ స్థితికి చేరుకోవాలని, భూమి మీద రెండు శాతం వర్షపాతం పడుతుందని, ఈ సంవత్సరం ఎర్ర పంటలకు అనుకూలంగా ఉంటుందని, దొంగతనాలు ఎక్కువ అవుతాయని, తెలిపారు. అలాగే దానము ధాన్యంతో ఆనందమయ జీవితాన్ని ప్రసాదించాలని ఆ ఆ పరమేశ్వరుడి ని ప్రార్థించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో చిట్యాల గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## తాడ్వాయి మండలం కాంగ్రెస్
## పార్టీ స్పోక్ పర్సన్‌గా మహమ్మద్ షౌకత్



కామారెడ్డి జిల్లా తాడ్వాయి ఏప్రిల్ 10 ( ప్రజా జ్యోతి):- ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ ఆదేశాల మేరకు తాడ్వాయి మండలం చందాపూర్ గ్రామానికి చెందిన మహమ్మద్ షౌకత్ ను మండల స్పోక్ పర్సన్ గా నియమించి నందుకు ఎమ్మెల్యే కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గత మూడు సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీలో పార్టీ కార్యక్రమాలలో చురుకైన పాత్ర పోషించి నందుకు, శ్రమను గుర్తించి మండల స్పోక్ పర్సన్ గా నియమించడం జరిగిందని తెలిపారు. ఎమ్మెల్యే ఆదేశాలను గౌరవిస్తూ వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కష్టపడి మండల నాయకులతో సమన్వయంతో పనిచేస్తూ జహీరాబాద్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి సురేష్ షెత్కర్ ను భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని తెలిపారు. ఈ అవకాశం ఇచ్చిన ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# మెదక్ పార్లమెంట్ స్థానం కాంగ్రెస్‌దే

- వంద రోజుల్లోనే సెగ్మెంట్లో అభివృద్ధి పరుగులు
- వివిధ పథకాల ద్వారా 15 కోట్ల రూపాయల నిధులు
- టిఎస్ఎఫ్ఐడిసి పథకం ద్వారా 62.11 కోట్ల రూపాయలు
- మెదక్ పట్టణంలో చౌరస్తాల సుందరీకరణతో పాటు పార్క్ నిర్మాణం
- తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీకి ఒక్క ఎంపి సీటురాదు
- మెదక్ నియోజక వర్గ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్



మెదక్ ప్రజాజ్యోతి : గత పదేండ్ల బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వంలో అభివృద్ధి పనులు జరిగినాయ అంటే బూతద్దంలో పెట్టి చూడాల్సిన పరిస్థితి దాపురించిందని మెదక్ నియోజక వర్గ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ మండిపడ్డారు. ఎక్కడ చూసినా అవినీతి లెక్కలు తప్ప అభివృద్ధిని చేసిన పాపాన పోలేదని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే వంద రోజుల్లో ఆరుగ్యారెంటీల పథకాల అమలుతో పాటు నియోజక వర్గాలను అభివృద్ధి చేసేందుకు కాంగ్రెస్ పార్టీ కంకణం కట్టుకుందని ఆయన అన్నారు. మెదక్ నియోజక వర్గానికి ఎంజిఎన్ఆర్ఇజిఎస్ ద్వారా 15 కోట్ల రూపాయలతో సిసి రోడ్లు, డ్రైనేజీ నిర్మాణ పనులు, ఎస్.డి.ఎఫ్., ద్వారా 10 కోట్ల రూపాయల అభివృద్ధి పనులతో పాటు మెదక్ పట్టణానికి టిఎస్ఎఫ్ఐడిసి ద్వారా 37.5 కోట్లు, రామాయంపేట పట్టణ అభివృద్ధి పనులకు 25.06 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులను శంఖుస్థాపన చేసుకున్నామని ఆయన తెలిపారు. మొత్తంగా నియోజక వర్గ అభివృద్ధికి వంద రోజుల్లో రూ. 88.00 కోట్లతో శ్రీకారం చుట్టామని ఆయన పేర్కొన్నారు. అలాగే పట్టణాలను సుందరీకరించుకునేందుకు అందమైన చౌరస్తాల నిర్మాణంతో పాటు మెదక్ పట్టణంలో పార్క్ నిర్మాణం, మెదక్ ఖిల్లా ను అభివృద్ధి పర్చడం జరుగుతుందని అన్నారు. ఎన్నికల కోడ్ ముగియగానే మరింతగా అభివృద్ధికి నిధులు మంజూరు చేయించుకొని మెదక్ నియోజక వర్గాన్ని అభివృద్ధిలో మొట్టమొదటి స్థానంలో ఉంచుతానని ఆయన తెలిపారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీకి ఒక్కసీటు కూడా రాదని ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ తెలిపారు. మెదక్ పార్లమెంట్ స్థానాన్ని ఇంధిరా గాంధీ గెలిచిన తరువాత నేడు మా ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటుందని ఆయన తెలిపారు. మెదక్ ఎంపి స్థానాని కాంగ్రెస్ పార్టీ గెలుచుకొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి గిఫ్ట్ ను ఇస్తామని ధీమా వ్యక్తం చేశారు.

# ఘనంగా ఉగాది పర్వదిన వేడుకలు



**జహీరాబాద్, ఏప్రిల్ 10( ప్రజా జ్యోతి న్యూస్ )** ఉగాది పర్వదిన సందర్భంగా జహీరాబాద్ పట్టణ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఏప్రిల్ 9న మంగళవారం నాడు సాయంత్రం 5:30 గంటలకు శ్రీ వేణుభట్టు ఆధ్వర్యంలో శ్రీ క్రోధి నామ సంవత్సర పంచాంగ శ్రవణమును శ్రీ భక్త మార్కండేశ్వర మందిర ప్రాంగణంలో నిర్వహించ బడినది. అనంతరం ఆహుతులకు షడ్రుచుల పచ్చడి వితరణ కార్యక్రమం నిర్వ హించబడింది. అనంతరం ఎంతో నైపుణ్యత గల కోలాటం ను శ్రీ పెగడ రాములు ఆధ్వర్యంలో పద్మశాలి కుల బాంధవులు ఎంతో ఉత్సాహంతో పాల్గొన్నారు. ఇట్టి కార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్యక్షులు గడ్డం జనార్ధన్, కర్దాస్ మనోహర్, గడ్డం నాందేవ్, కనుకుంట్ల నరసింహులు, పద్మ రమేష్, ఒగ్గు విట్టల్,కొండ శివరాజ్, పగిడిమర్రి రాములు నేత, కర్దాస్ పవన్ కుమార్, మాడిశెట్టి జగదీష్, దోమల పండరి, బండారి సుదర్శన్, బండారి సుధీర్,

గుంజేటి విజయ్, బిజ్జదశరథ్, పల్లె తుకారం, సగ్గంశ్రీనివాస్, పెగడ శ్రీనివాస్, గాజుల రామలింగం, జెట్ల శివకుమార్, గుండ్ల మల్లయ్య, మరెల్లి వెంకటయ్య, గడ్డం పాండు, గూడ జగన్,అరిగే అంజయ్య, సగ్గం విట్టల్, గుజ్జరి రాందాస్, మంత్రి వీరేశం, గద్దె వెంకటేశం, నీలిరాజేష్ మేనేజర్, కులబాంధవులు అప్పం వెంకటేశ్వర్లు, గాజుల లక్ష్మయ్య, బీమనిపల్లి సుభాష్, గొంటెల మహేష్, కర్దాస్ శ్రీనివాస్, బోడ పెంటయ్య, గాజుల విట్టల్, దేవదేశి రాములు, సోమ అనిల్,బండారి ప్రమోద్, గద్దె నరసింహులు, అప్పం పండరి, నామాల సునీల్,మాజీ కౌన్సిలర్ నారాయణరెడ్డి తదితరులు పాల్గొని ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# విశ్వగురు బసవేశ్వర వీరశైవ లింగాయత్ ఆధ్వర్యంలో....!

**విశ్వశాంతి పాఠశాలలో ఉగాది పంచాంగ శ్రవణం**



**జహీరాబాద్, ఏప్రిల్ 10( ప్రజా జ్యోతి న్యూస్ )** సంగారెడ్డి జిల్లా కోహిర్ మండల కోహిర్ స్థానిక గ్రామంలో మంగళ వారం సాయంత్రం విశ్వగురు బసవేశ్వర వీరశైవ లింగాయత్ ఆధ్వర్యంలో విశ్వశాంతి పాఠశాలలో కరస్పాండెంట్ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో సాయంత్రం ఉగాది నూతన సంవత్సర ఉగాది పండగ పురస్కరించుకొని వీరశైవ లింగాయత్ అధ్యక్షుడు భోగ బసవరాజ్ ప్రధాన కార్యదర్శి విజయకుమార్ దంపతులు విశ్వగురు బసవేశ్వర చిత్రపటానికి పూజలు నిర్వహించి నూతన సంవత్సర ఉగాది పండగ పంచాంగ పురోహితుడు అనిల్ స్వామి పంచాంగ శ్రవణం ప్రారంభించారు. అనిల్ స్వామి పంచాంగ శ్రవణం ఆ సమావేశంలో పంచాంగంసంవత్సరం ఉగాది పండుగ సందర్భంగా ఆయా రాశుల వారికి పంచాంగంతో వివరించారు అని స్వామి మాట్లాడుతూ క్రోధి నామ సంవత్సరం ఈసారి పంటలు వర్షాలు ప్రజలకు ఆరోగ్యపరంగా జాగ్రత్తలు తీసుకో వాలని వారన్నారు ప్రధాన కార్యదర్శి విజయ్ కుమార్ మాట్లాడుతూ మన వీరశైవ లింగాయత్ అందరం ఏకదాటి పై ఉండాలని ఉగాది పండుగ సందర్భంగా మన సనాతన ధర్మం కాపాడుకోవాల్సిన బాధ్యత మన హిందూ ధర్మంపై ఉంటుందని ఇది మనము మరువకూడదని రాబోయే కాలంలో మన పిల్లల్ని గాని సనాతన ధర్మం గురించి వివరించాలని వారు తెలిపారు. మన పిల్లల్ని ఆధ్యాత్మిక మార్గంలో సనాతన ధర్మములు మార్గంలో చూపించాలని వారు తెలిపారు. ఉగాది పండుగ పంచాంగ శ్రవణ కార్యక్రమంలో రాహుల్, వీరేశం, శ్రీనివాస్, అక్షయ్ జాడే, మల్లేశంర, వీందర్, నాగేష్, వీరసేవ లింగాయత్ మహిళా అధ్యక్షులు రేణుక, లక్ష్మి, అనురాధ, వీరశైవ లింగాయత్ యూత్ పంచాంగ శ్రవణ కార్యక్ర మంలో పాల్గొన్నారు.

# ఘనంగా రేణుక మాతా అభిషేకం



- అంగరంగ వైభవంగా ఉగాది వేడుకలు
- అమ్మ వార్లకు బండ్ల ఊరేగింపు

**కొల్చారం ప్రజాజ్యోతి :** అమ్మా రేణుక ఎల్లమ్మ తల్లి ఆశీస్సులతో అందరు చల్లగా ఉండాలని పాల్వంచ శోభ సత్యగౌడ్, సంతోషి రాజేందర్ గౌడ్ లు కోరుకున్నారు . అమ్మను నమ్ముకుని చేసిన పనులు సత్ఫలితాలనిస్తాయని పేర్కొన్నారు. మండల కేంద్రం కొల్చారంలో శ్రీ రేణుక ఎల్లమ్మ తృతీయ వార్షికోత్సవము అనంతరం 15 వ మంగళవారం నాడు శ్రీ రేణుకా ఎల్లమ్మ ఆలయంలో శోభ సత్యాగౌడ్, సంతోషి రాజేందర్ గౌడ్ దంపతులు శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయంలో అభిషేక,అలంకరణ, అర్చన కార్యక్రమం నిర్వహించగా చల్లూరి కృష్ణ శర్మ, సాగరికల మంత్రోచ్ఛహరణల మధ్య పూజలు ఘనంగా జరిపారు. భక్తులు నూతన క్రోది నామ సంవత్సరం పురస్కరించుకొని అధిక సంఖ్యలో హాజరై తీర్థ ప్రసాదాలు స్వీకరించారు .ఈ కార్యక్రమంలో , రామకృష్ణ గౌడ్ ,కిరణ్ గౌడ్ రామాగౌడ్, లక్ష్మి నారాయణ గౌడ్,పాపగౌడ్,సుధాకర్ గౌడ్, యాదగౌడ్, పోతాగౌడ్, యువజన సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

**అమ్మ వార్లకు బండ్ల ఊరేగింపు**

తెలుగు సంవత్సరాది శ్రీ క్రోధి నూతన సంవత్సరము పురస్కరించుకొని మంగళ, బుద వారం నాడు గ్రామ దేవతలైన పోచమ్మ,దుర్గమ్మ రేణుక ఎల్లమ్మ, కాళికాదేవి, నల్ల పోచమ్మ, రాధమ్మ ఆలయాల చుట్టు అందంగా అలంకరించిన బండ్ల ను శివ సత్తుల పూనకలు, యువకుల నృత్యాలు, బాజా బాజా బజంత్రిల మధ్య ఊరేగించారు.

**రేణుకా ఎల్లమ్మకు మొక్కు చెల్లింపు**

మాతా రేణుకా ఎల్లమ్మ దేవి కి పాల్వంచ సంతోషి రాజేందర్ గౌడ్ ల దంపతుల చిన్న కూతురు తల నీలాలు తీసి అమ్మ వారికీ సమర్పించి మొక్కును చెల్లించుకున్నారు.

# దేశ రక్షణకు సైనికుల పాత్ర గొప్పది

- సురక్షిత్ భారత్ ను నేలకొలపాలి
- రిటైర్డ్ ఆర్మీ -నీల చంద్రం



**రాయపోల్ ఏప్రిల్ 10 (ప్రజా జ్యోతి):** దుబ్బాక అసెంబ్లీ పరిధిలో ఉన్న రాయపోల్ మండలం లింగారెడ్డిపల్లి గ్రామానికి చెందిన జవాన్ మహేష్ కుటుంబాన్ని కలిసి దేశ రక్షణకి సైనికులు అయితే ఆ సైనికుల యొక్క ప్రాణాలకి మోడీ గవర్నమెంట్ గ్యారెంటీ ఇస్తుందని తెలిపారు. అలాంటి మోడీ సర్కార్ని మరొకసారి అధికారంలోకి తేవడానికి వారి కుటుంబాల తరఫున కృషి చేయాలని రిటైర్డ్ ఆర్మీ జవానుగా నీల చంద్రం విజ్ఞప్తి చేశారు.ప్రజాస్వామ్యంలో ప్రజల బలంతో గెలిచి ప్రజలను పాలించాలి కానీ,ధన బలముతో గెలిచి ప్రజలను దోచుకోవాలని చూడడం చాలా దురదృష్టకరమని రిటైర్డ్ ఆర్మీ చంద్రం ఒక ప్రకటనలో తెలిపారు. చట్టం తెలిసిన వ్యక్తిగా పార్లమెంట్ సభ్యుడిగా నన్ను గెలిపిస్తే ప్రజలకి సేవ చేస్తానని ప్రగద్బాలు పలికే మెదక్ పార్లమెంట్ బిఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రాంరెడ్డి చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడడం సిగ్గు చేటు అని తీవ్రంగా ఆక్షేపించారు. నిజంగా మీకు కనుక అంబేద్కర్ గారు రాసిన రాజ్యాంగంపై గౌరవం ఉన్నట్లయితే వెంటనే ప్రజలకు క్షమాపణ చెప్పి పోటిలో నుంచి తప్పుకోవాలని ఒక ప్రజాసానిక వాదిగా డిమాండ్ చేస్తున్నాను. జిల్లా కలెక్టర్గా మీరు మంచి పనులు చేసినట్లయితే ఎన్నికలు నియామలి అమల్లో ఉన్న సందర్భంలో ఏరకంగా ప్రభుత్వ ఉద్యోగులను సమకూర్చి వారి ద్వారా డబ్బులు పొంచాలి అని ఏ విదంగా చూస్తారో చెప్పాలి. దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ని అనుసరించి ఓటుకు నోట్ ఇచ్చి గెలవాలని చూడడం ఈ సభ్య సమాజానికి మంచిది కాదని ఈ విషయాన్ని సమాజంలో ఉన్న ప్రజాసామిక వాదులు అందరు ఖండించాలని కోరుతున్నాను. దాశరథి మహాకవి పేర్కొన్నట్లుగా "ఒక రాజును నిలబెట్టుటలో బలి అయినా నరకంట్లలెన్నో" వ్యాఖ్యలను గుర్తు చేసేటట్లుగా 106 మంది ప్రభుత్వ ఉద్యోగులను సస్పెండ్ కు కారణమై ఆ కుటుంబాలు మనోవేదనకు గురైయ్యేటట్లు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం.ప్రజాస్వామ్యంలో ప్రజలే అంతిమంగా న్యాయ నిర్ణేతలు అయినప్పటికీ కొంతమంది BRS రాజకీయ నాయకులు ఓట్ల బ్రోకర్లుగా మారి,ఓట్ల కొనుగోలు కార్యక్రమనికి పాల్పడుతున్నారని దీనిని సమాజంలో ఉన్న ఉద్యోగ, ఉపాధ్యాయ, విద్యార్థి మేధావి వర్గం ఎప్పటికక్కడ ఖండించాలని రిటైర్డ్ ఆర్మీ చంద్రం తెలిపారు. జవాన్ కుటుంబాన్ని కలిసిన వారిలో లింగారెడ్డిపల్లి బిజెపి భూత్ అధ్యక్షులు యాదగిరి,తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ రాచణ్ణ స్వామి దేవస్థానంలో ఉగాది వేడుకలు



**జహీరాబాద్, ఏప్రిల్ 10( ప్రజా జ్యోతి న్యూస్ )** శ్రీ రాచణ్ణ స్వామి దేవస్థానం బడంపేట గ్రామం కోహీర్ మండలం సంగారెడ్డి జిల్లాలో మంగళవారం శ్రీ క్రోధి నామ సంవత్సర ఉగాది వేడుకలు నిర్వహించడం జరిగింది. మరియు పంచాంగ శ్రవణం నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వహణాధికారి శివ రుద్రప్ప గ్రామ పెద్దలు కర్ణాటక మహారాష్ట్ర భక్తులు ఆలయ అర్చకులు సిబ్బంది పాల్గొన్నారు. కొత్త ఆశలకు, కలలకు, కృషికి నాంది పలికే శుభదినం ఉగాది. ఈ సంవత్సరం మీ జీవితంలో శ్రేయస్సు, సంతోషం నింపాలని కోరుకుందాం. ఉగాది పండుగ మనల్ని మనం పునరుద్ధరించుకోవడానికి, మన జీవితాలను మెరుగుపరచుకోవడానికి ఒక అవకాశం అని అన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులూ కలగకుండా ఆలయ కార్యనిర్వహణాధికారి శివ రుద్రప్ప పర్యవేక్షణ నిర్వహించారు.

## అల్లాదుర్గం ప్రెస్ క్లబ్ తొలి అధ్యక్షుడిగా రఘుపతి



**అల్లాదుర్గం ఏప్రిల్ 10 (ప్రజాజ్యోతి):** అల్లాదుర్గం ప్రెస్ క్లబ్ తొలి అధ్యక్షుడిగా గొండ రఘుపతి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బుధవారం అల్లాదుర్గం ఎల్లమ్మ దేవాలయ పరిధిలో ప్రెస్ క్లబ్ ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగాయి.ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షునిగా గొండ రఘుపతి, సూర్య) ప్రధాన కార్యదర్శిగా కృష్ణ (మన తెలంగాణ), ఉపాధ్యక్షులుగా వీరేందర్ సాక్షి. రమేష్ ఆంధ్రజ్యోతి, కార్యదర్శిగా పాపయ్యచారి, కోశాధికారిగా వెంకట్ రామ్ నమస్తే తెలంగాణ, గౌరవ అధ్యక్షులుగా భూమయ్య వార్త, సలహాదారులుగా కుమార్, సభ్యులుగా సాయిలు, నరేష్, శేఖర్, వెంకట్, రాజు, నర్సింలు, శంకర్, రాజు, తదితరులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షులు గొండ రఘుపతి, ప్రధాన కార్యదర్శి కృష్ణ మాట్లాడుతూ ప్రెస్ క్లబ్ అభివృద్ధి కోసం ఎల్లవేళలా పాటుపడతామని, జర్నలిస్టుల డబుల్ బెడ్ లు. ఇళ్లస్థలాల కోసం కృషి చేస్తామని జర్నలిస్టుల ఆర్థికంగా అభివృద్ధి కోసం పాటుపడతామని వారన్నారు.

## జాతరలో నర్సాపూర్ కాంగ్రెస్ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి డిసిసి ఆంజనేయులు గౌడ్,



**శివంపేట ప్రజాజ్యోతి:** శివంపేట మండలం పిలుట్ల గ్రామ శివారులో గల శ్రీ బర్మా స్వామి దేవాలయంలో జరుగుతున్న జాతరలో పాల్గొన్న నర్సాపూర్ కాంగ్రెస్ ఇంచార్జి ఆవుల రాజిరెడ్డి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగు నూతన సంవత్సరం ఉగాది రోజు బర్మా స్వామిని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉంది అన్నారు,అలాగే క్రోధి నామ సంవత్సరలో శ్రీ బర్మా స్వామి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని, వర్షాలు సమృద్ధిగా పడి పాడిపంట తో రైతులు సంతోషంగా ఉండాలని బర్మా స్వామి ని కోరుకున్నట్లు తెలిపారు,ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు కొడకంచి సుదర్శన్ గౌడ్,మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్త,కరుణాకర్ రెడ్డి, కొడకాంచి రవీందర్ గౌడ్,గణేష్ గౌడ్, అజిజ్, కాంగ్రెస్ నాయకులు,బర్మా స్వామి భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం సోదరులకు రంజాన్ కానుకలను అందజేసిన

- జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా



**శివంపేట ప్రజాజ్యోతి:** శివంపేట మండలం మగ్దంపూర్ గ్రామంలో పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ముస్లిం సోదరులకు రంజాన్ కానుకలు అందజేసిన జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా,వారి వెంట నరేందర్,పవన్ గుప్తా,శివంపేట్ మాజీ సర్పంచ్ పత్రాల శ్రీనివాస్ గౌడ్, పత్రాల దేవేందర్ గౌడ్,శోభన్ గౌడ్,ముస్లిం సోదరులు,గ్రామస్తులు తదితరులు ఉన్నారు

## మాజీ సీఎం కేసీఆర్‌ను కలిసిన నరేష్



**జగదేవపూర్, ఏప్రిల్9( ప్రజాజ్యోతి):** ఉగాది పర్వదినం సందర్భంగా జగదేవపూర్ మండలం చాట్లపల్లి మాజీ సర్పంచ్, మండల సర్పం చ్ల ఫోరం మాజీ మండల అధ్యక్షుడు రాచర్ల నరేష్ గుప్తా మంగళవా రం మార్కుక్ మండలం ఎర్రవల్లిలోని మాజీ సీఎం కేసీఆర్ వ్యవసా య క్షేత్రంలో కేసీఆర్ ను కలిసి ఉగాది శుభాకాంక్షలు తెలిపారు . శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.



## శ్రీ కోదండ రామాలయంలో పంచాంగ శ్రవణం

**శివంపేట ప్రజాజ్యోతి;** ఉగాది పర్వదినం పురస్కరించుకొని శివంపేట శ్రీ కోదండ రామాలయ ఆవరణలో మంగళవారం పంచాంగ శ్రవణం వేద బ్రాహ్మణ పండితులు పురుషోత్తం శర్మ, వామన్ శర్మ,లు పఠించారు.. ఈ సంవత్సరం ఆదాయం.. వ్యయం..వర్షాకాలపు పంటలు వాణిజ్య పంటలు తదితర అంశాల గురించి పంచాంగం లో ఉన్న విషయాలను వివరించారు.. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పత్రాల శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుదర్శన్ గౌడ్, శివంపేట మండలం కాంగ్రెస్ సీనియర్ నాయకులు వారాల గణేష్,రాజిపేట్ వెంకటేష్, బీచ్కుంది అంజయ్య,గౌరీ శంకర్,బిజిలిపూర్ సత్తయ్య,కొండల్, బసంపల్లి రాములు గౌడ్,ముద్దగల లక్ష్మీ నరసయ్య,పత్రాల దేవేందర్, యాదగిరి, కమలయ్యగారి వెంకటేష్, ఆంజనేయులు,ఈసారపు శ్రీనివాస్ గౌడ్, నారాయణ,రాజు గౌడ్, నాగేష్,గణేష్ గౌడ్,ప్రజలు ఉన్నారు.

## శ్రీ బర్మా స్వామీని దర్శించుకున్న ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి

-జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా
-వైస్ ఎంపిపీ రమాకాంత్ రెడ్డి



**శివంపేట ప్రజాజ్యోతి:** శివంపేట మండలం పిలుట్ల గ్రామ శివారులో గల శ్రీ బర్మా స్వామి దేవాలయంలో జరుగుతున్న జాతర మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మిరెడ్డి, జడ్పిటిసి మహేష్ గుప్తా,వైస్ ఎంపీపీ రమాకాంత్ రెడ్డి,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజానీకానికి ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు, అలాగే క్రోధి నామ సంవత్సరలో శ్రీ బర్మా స్వామి ఆశీస్సులతో ప్రజలందరూ సంతోషాలతో ఉండాలని స్వామివారిని కోరుకున్నట్టు వారు తెలిపారు,ఈకార్యక్రమంలో చింత స్వామి,పత్రాల శ్రీనివాస్ గౌడ్,వెంకటేష్,ముద్దుగల లక్ష్మి నరసయ్య, కొండల్,సారా శేఖర్ గౌడ్,పండరి గౌడ్,బిఆర్ఎస్ నాయకులు బర్మా స్వామి భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నరేంద్ర మహారాజ్ పాదుక దర్శనం



**కంగ్టి, ఏప్రిల్ 10(ప్రజాజ్యోతి)** మండల కేంద్రమైన కంగ్టిలో ఘనంగా శ్రీ నరేంద్ర మహారాజ్ పాదుకా దర్శన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కర్ణాటక, మహారాష్ట్ర, తెలంగాణ తదితర ప్రాంతాల నుంచి వేలాదిగా భక్తులు తరలివచ్చారు. గ్రామంలోని గణేష్ మందిరం నుంచి ప్రారంభమైన ఊరేగింపు ఉత్సవం ఆద్యంతం భవ్యంగా కొనసాగింది. భక్తులు భక్తి గేయాలు, భజనలతో స్థానిక బసవ ప్రదీప్ ఫంక్షన్ హాల్ వరకు ఊరేగింపు కొనసాగించారు. ఫంక్షన్ హాల్ లో స్వామీ వారి పాదాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం చందర్ రెడ్డి ప్రవచన కార్యక్రమం చేపట్టారు. ప్రతి ఒక్కరూ గురు మార్గాన్ని ఎంచుకోవాలని సూచించారు. వేలాదిగా భక్తులు తరలి రావడంతో స్వామి వారి పాదాల దర్శనం రాత్రి వరకు కొనసాగింది. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు అశోక్ సంగడే, దేవిదాస్, బస్వరాజు కోరే, వెంకట్ సాగర్, తుకారాం తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు



**సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి :** ఈద్-ఉల్-ఫితర్ (పవిత్ర రంజాన్) పర్వదినం సందర్భంగా ముస్లిం సోదర, సోదరీమణులకు మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు శుభాకాంక్షలు తెలిపారు.పవిత్ర దివ్య ఖురాన్ అవతరించిన ఈ గొప్ప మాసంలో కఠోర ఉపవాస దీక్షలకు రంజాన్ ఒక ముగింపు వేడుక అని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా జరుపుకునే అతిపెద్ద గొప్ప పండుగల్లో ఒకటి రంజాన్ అని కొనియాడారు. చెడు భావనల్ని, అధర్మాన్ని, ద్వేషాన్ని రూపుమాపే గొప్ప పండుగ రంజాన్ అని అన్నారు.ఈ పవిత్ర మాసం దీక్షలు , ప్రేమ, దయ సౌభ్రాతృత్వ గుణాలను పంచుతుందని పేర్కొన్నారు. గంగా జమునా తెహజీబ్‌కు తెలంగాణ ప్రతీక అని అన్నారు. లౌకికవాదం, మత సామరస్య పరిరక్షణలో తెలంగాణ, దేశానికే ఆదర్శంగా నిలిచిందని పేర్కొన్నారు. అల్లా దయతో రాష్ట్ర ప్రజ లంతా సుభిక్షంగా ఉండాలని ప్రార్థించారు .ఈ పండుగ మాన వాళికి ఇచ్చే సందేశమని పేర్కొన్నారు. కుల మతాలకతీతంగా ఒకరి పండుగలను మరొకరు సోదర భావంతో కలిసిమెలిసి జరుపుకునే సంస్కృతి మన తెలంగాణ వారిదిన్నారు. ముస్లిం సోదరులు చేసే ప్రార్థనలు సఫలం కావాలని, అల్లా దీవెనలతో రాష్ట్ర ప్రజలకు సకల శుభాలు కలగాలని ఆయన ఆకాంక్షించారు.

## ఎమ్మెల్యేకు పుస్తకాన్ని అందజేసిన నరేందర్ గౌడ్

తాండూరు ఏప్రిల్ 10 ప్రజా జ్యోతి:-
తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డికి ఇబ్రహీంపట్నం నియోజకవర్గం చర్ల పటేల్ గూడా గ్రామానికి చెందిన న్యాయవాది



నరేందర్ గౌడ్ ఉగాది తెలుగు క్రోధి నామ సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ రాజయోగం పుస్తకాన్ని అందజేశారు. మంగళవారం రోజు తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డిని కలిసిన స్వామి వివేకానంద రాజయోగం పుస్తకాన్ని ఆయన ఎమ్మెల్యేకు బహూకరించారు. ఈ సందర్భంగా నరేందర్ గౌడ్ మాట్లాడుతూ బి ఏం ఆర్ ఫౌండేషన్ ద్వారా ఎంతో మంది నిరుద్యోగులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించి తోడ్పాటు అందించాడని చెప్పారు . తనదైన శైలిలో సామాజిక సేవ కార్యక్రమాలు చేసుకుంటూ తన ప్రజా జీవితంలో ఎంతో మంది పేద ప్రజలకు అండగా నిలుస్తున్నాడని గుర్తు చేశారు . ప్రస్తుతం వర్తమాన రాజకీయాల్లో ముందుకు సాగాలని తెలుగు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఘనంగా పిఎసిఎస్ చైర్మన్ జన్మదిన వేడుకలు

యాలాల్ ఏప్రిల్ 10 ప్రజా జ్యోతి
వికారాబాద్ జిల్లా యాలాల మండల పిఎసిఎస్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సురేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు నాయకులు,



అభిమానులు, కార్యకర్తల నడుమ ఘనంగా జరిగాయి. కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు నర్సిరెడ్డి ఈ వేడుకల్లో పాల్గొని కేక్ తినిపించి శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గౌరవ పిఎసిఎస్ చైర్మన్ సురేందర్ రెడ్డి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, తాండూర్ నియోజకవర్గంలో తిరుగులేని నేతగా ప్రజలందరికీ హృదయాల్లో చిరుస్తాయిగా ఉంటారని అన్నారు. ఆయన సేవలు పేద ప్రజలకు నిరంతరం కొనసాగాలని, రానున్న రోజుల్లో సురేందర్ రెడ్డి ఇంకా ఉన్నతమైన పదవులు చేపట్టి , ప్రజలకు మరింత సేవలు అందించాలని కోరుకున్నారు. అనంతరం నాయకులు హనుమంతుడు, సకల దేవుళ్ళ ఆశీస్సులు సురేందర్ రెడ్డి పైన ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో. వెంకటయ్య అశోక్ నాగరాజు శేఖర్ అంజయ్య నరేందర్ నర్సింలు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## ధారూర్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షునిగా పట్లోళ్ల శ్రీకాంత్ రెడ్డి

వికారాబాద్ ఏప్రిల్ 10(ప్రజా జ్యోతి)
వికారాబాద్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు,వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ సమక్షంలో ధారూర్ మండల బీఆర్ఎస్ పార్టీ



అధ్యక్షునిగా ఎబ్బనూర్ గ్రామ మాజీ సర్పంచ్,ధారూర్ మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు పట్లోళ్ల శ్రీకాంత్ రెడ్డి ని నియమించారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ సీనియర్ నాయకులు మండల మాజీ అధ్యక్షుడు వేణుగోపాల్ రెడ్డి,పిఎసిఎస్ చైర్మన్ సత్యనారాయణ రెడ్డి, సీనియర్ నాయకుడు రాజేందర్ రెడ్డి,రవీందర్ రెడ్డి, వెంకటయ్య,బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి రాజు గుప్తా,కావలి అంజయ్య,మాజీ సర్పంచ్ లు అంజయ్య,చంద్రమౌళి,బాలు నాయక్,హఫీజ్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జీవన్గిలో ఘనంగా ఉగాది పండుగ వేడుకలు

బషీరాబాద్ ఏప్రిల్ 10 ప్రజాజ్యోతి
పాత సంవత్సరపు చేదు, తీపి జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ కొత్త ఆశలతో కొత్త సంవత్సరంతో అడుగిడుతున్న సందర్భంలో మీ ఆశయాలు



నెరవేరాలని ఆకాంక్షిస్తూ శ్రీ క్రోధి నామ సంవత్సరం సందర్భంగా బషీరాబాద్ మండలం జీవన్గి గ్రామంలో ఎంపీటీసీ సునీత నర్సింలు, మాజీ సర్పంచ్ రాములు, ఎస్సీ కాలనీ పెద్దలు, యువకుల ఆధ్వర్యంలో గాంధీ చౌక్ దగ్గర ఉగాది పండుగ,కార్యక్రమాన్ని స్వామి జగ్గయ్య వారిచే పంచాంగాన్ని చూసుకొని, పచ్చడి తయారు చేయించి, అక్కడికి వచ్చిన యువకులకు, చిన్నారులకు పచ్చడి పంపిణీ చేసి, ఉగాది శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఉగాది కొత్త సంవత్సరం సందర్భంగా వ్యవసాయ రైతులు,ఒక్కొక్కరి పేరుమీద రాశి ఫలాన్ని చూసుకొని వ్యవసాయ పొలానికి వెళ్లి, పూజా కార్యక్రమం చేసి, ఈ సంవత్సరం కూడాప్రకృతి అనుకూలించి, మంచి వర్షాలతో పాడిపంటలతో సుఖసంతోషాలుగా ఉండాలని కోరుకోవడం జరిగింది,పొలంలో ఎద్దులతో, ట్రాక్టర్లతో, ఐదు ట్రిప్పులు తిరిగి సంతోషంతో వ్యవసాయ రైతులు ఇంటికి రావడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాముని ఎంకప్ప, బాలకృష్ణ, నర్సింలు, బీమప్ప,ఈ రప్ప, సంజీవరావు, లక్ష్మప్ప, వెంకటప్ప నర్సింలు, రామప్ప, కల్లప్ప,లక్ష్మయ్య,ప్రకాశం, రాములు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

# ఇఫ్తార్ విందు మత సామరస్యానికి ప్రతీక

### కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బుయ్యాని శ్రీనివాస్ రెడ్డి,

బషీరాబాద్ ఏప్రిల్ 10 ప్రజా జ్యోతి
ఇఫ్తార్ విందు మతసామరాష్యానికి ప్రతీక కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఆర్ బి ఎల్ ఎండి బుయ్యాని శ్రీనివాస్



రెడ్డి అన్నారు. పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులకు బుధవారం రోజు బషీరాబాద్ మండలం జీవన్గి ( బర్కాల ) గ్రామంలో జామ మసీద్ నందు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బుయ్యాని శ్రీనివాస్ రెడ్డి, వెంకటేష్ మహారాజ్, రోహిత్ మహారాజ్, ఇఫ్తార్ విందులో పాల్గొనడం జరిగింది, ఈ కార్యక్రమంలో పండ్లు పలాలు తినిపించి ఉపవాస దీక్షను విరివింపజేశారు. ఈ సందర్భంలో వారు మాట్లాడుతూ పండగలు కులమతాలు అతీతంగా జరుపుకోవాలని సూచించారు. ముస్లిం సోదరులు పవిత్ర రంజాన్ మాసంలో కఠినమైన రోజాలు పాటించి ప్రతిరోజు ప్రార్థనలతోపాటు తరావీహ ప్రత్యేక నమాజ్ ఆచరించి సమస్త మానవాళికి కోరుతారని అన్నారు. హిందూ ముస్లిం భాయ్



భాయ్ అంటూ సోదర భావాన్ని పెంపొందింప చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాములు, ఆర్ఎంపీ డాక్టర్ చంద్రశేఖర్, శ్రీనివాసరెడ్డి,మాణిక్ రెడ్డి,నర్సిరెడ్డి, శంకు పటేల్, పవన్ ఠాకూర్, ప్రతాపరెడ్డి,కృపదానం, సిద్ధు, శ్రీకాంత్ మునీర్,కాజా మియా, ఇమ్రాన్, బాబా, హజ్ముదిన్, చోటా జాంగిర్,ఆశప్ప, కాశప్ప, ప్రదీప్ కుమార్, రఘునాథ్ రెడ్డి, రాములు, సేజాద్ , సాలం, పార్వతప్ప,ముస్లిం పెద్దలు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేద్దాం

### ముడిమ్యాల పిఎసిఎస్ చైర్మన్ గోనె ప్రతాప్ రెడ్డి

చేవెళ్ల ఏప్రిల్ 10(ప్రజా జ్యోతి):
అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ముడిమ్యాల సొసైటీ డైరెక్టర్ గోనె ప్రతాప్ రెడ్డి అన్నారు.ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం రంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జీవిత చరిత్ర కరపత్రాన్ని ముడిమాల పిఎసిఎస్ చైర్మన్ గోనె ప్రతాప్ రెడ్డి ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ... భారతదేశంలోని అసమానతలపై విరోచిత పోరాటం చేసిన మహనీయుడు అంబేద్కర్ అన్నారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరునిపై ఉందన్నారు. అంబేద్కర్ త్యాగాల పోరాట ఫలితంగా భారత రాజ్యాంగం ద్వారా భారతదేశ ప్రజలకు హక్కులు రిజర్వేషన్లు కల్పించబడ్డాయి అన్నారు. అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని, సమ సమాజమే లక్ష్యంగా ముందుకు కొనసాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ముడిమ్యాల మాజీ సర్పంచ్ పడాల ప్రభాకర్, మాజీ ఉపసర్పంచ్ గోనే మాధవరెడ్డి, చేవెళ్ల మండలం మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి వాజిద్, పిఎసిఎస్ డైరెక్టర్ పడాల రాములు, ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి మహేష్, రంగారెడ్డి జిల్లా కోశాధికారి యంజాల వినోద్, చేవెళ్ల మండల అధ్యక్షులు మల్లెపల్లి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు కావలి



గణేష్, లింగమయ్య, బీరప్ప, యాదయ్య, పెంటయ్య, సూర్యాపేట కృష్ణ గౌడ్, దుర్గయ్య, యంజాల రవి, మంగలి పద్మ, కర్రే యాదమ్మ, యాంజల మల్లమ్మ, యంజాల పద్మమ్మ, పి.లక్ష్మి, నీల లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# మోదీ వెంటే దేశం: కొండా విశ్వేశ్వర్ రెడ్డి

శేరిలింగంపల్లి,ఏప్రిల్ 10 (ప్రజాజ్యోతి):
నరేంద్ర మోడీ పరిపాలన భారతదేశ కీర్తి ప్రతిష్టలు గణనీయంగా పెరిగాయి చేవెళ్ల బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్



రెడ్డి అన్నారు. ప్రజా ఆశీర్వాద యాత్రలో భాగంగా ఆయన చేవెళ్ల నియోజకవర్గంలోని శంకర్ పల్లి మండలంలో పర్యటించారు.లక్ష్మారెడ్డి గూడా,గాజుల గూడ, దోబి పెట్ అలంకాన్ గూడ, ఫతేపూర్, బుల్కాపూర్,మూకిళ్ల, ప్రొద్దుటూరు గ్రామాల్లో పర్యటించిన కొండా విశ్వేశ్వర్ రెడ్డి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ యావత్ భారతదేశం నరేంద్ర మోడీ వింటే నడుస్తోందన్నారు.ప్రస్తుత సార్వత్రిక ఎన్నికల్లో మోడీకి పోటీని లేదని కొండా విశ్వేశ్వర్ రెడ్డి స్పష్టం చేశారు. మోడీ ప్రభంజనాన్ని ఎదుర్కోలేక రాహుల్ గాంధీ కేరళకు పారిపోయారని ఆయన విమర్శించారు.నరేంద్ర మోడీ రైతులను ఆదుకోవాలని సబ్సిడీ ఎరువులు అందించడమే కాకుండా పండించే పంటకు మద్దతు ధరను, కిసాన్ సన్మాన్ నిధి పథకం ద్వారా పెట్టుబడి సాయం కూడా అందిస్తున్నారని ఆయన తెలిపారు.గ్రామాల అభివృద్ధికి రోడ్లు వైకుంఠ ధామాలు రైతు వేదికలను కూడా కేంద్ర ప్రభుత్వం తన సొంత నిధులతో నిర్మించిందని కొండా విశ్వేశ్వర్ రెడ్డి చెప్పారు.అయితే రాష్ట్ర ప్రభుత్వాలు మాత్రం ఆ పనులన్నీ తామే చేసినట్టుగా గొప్పలు చెప్పుకొని ప్రజలను మోసం చేస్తున్నాయని ఆరోపించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందని ఆరోపించారు.వృద్ధులకు పెన్షన్లను పెంచలేక పోయారని చెప్పారు.రెండు లక్షల రుణ మాఫీ చేస్తానన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రెండు పైసలు కూడా మాఫీ చేయలేకపోయారని కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఎద్దేవా చేశారు.వారికి బోనస్ ఎందుకు ఇవ్వలేకపోతున్నారు చెప్పాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు.ఇక బీఆర్ఎస్ అధినేత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్.. పదేళ్లు పాలించి రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారని కొండా విశ్వేశ్వర్ రెడ్డి విమర్శించారు. ధనిక రాష్ట్రాన్ని దివాలా తీసిన రాష్ట్రంగా మార్చిన ఘనత కేసిఆర్ కు మాత్రమే దక్కుతుందని ఆయన దేవ చేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి చేవెళ్ల కన్వీనర్ %డ% చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కే ఎస్ రత్నంబీ రాజేంద్రనగర్ కంటెస్టెంట్ ఎమ్మెల్యే, మైలార్ దేవులపల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డిబీ బిజెపి శంకర్ పల్లి మండల అధ్యక్షుడు రాములు గౌడ్, కన్వీనర్ ప్రతాపరెడ్డి, పార్టీ నాయకులు నరసింహులు, సురేష్ యాదవ్, పరమేశ్వర్ రెడ్డి,కన్నా వాసుదేవ్, కోమటి రెడ్డి దినేష్ రెడ్డి, కృష్ణారెడ్డి, ప్రభాకర్ రెడ్డి, రవి,జంగారెడ్డి, వెంకటేష్,లక్ష్మారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# నిజాలను నిర్భయంగా రాసే జర్నలిస్ట్ "కేపి"

### టీయూడబ్ల్యూజే రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా నియమించినందుకు హర్షం

### జర్నలిస్ట్ ఎండి. ఖాజాపాషాను సన్మానించిన ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్"

కొత్తూరు ఏప్రిల్ 10 (ప్రజా జ్యోతి)
నిజాలను నిర్భయంగా రాస్తూ నియోజకవర్గంలోనే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా ఎంతో పేరు సంపాదించుకున్న డైనమిక్ జర్నలిస్ట్ ఎండి. ఖాజాపాషా (కేపి) అని టీయూడబ్ల్యూజే (143) జర్నలిస్టు సంఘం రాష్ట్ర శాఖల కార్యనిర్వాహక కార్యదర్శిగా ఎంపిక చేయడం



హర్షణీయమని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కొనియాడారు. మంగళవారం ఎమ్మెల్యే కార్యాలయంలో సీనియర్ జర్నలిస్ట్ కేపీని సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దాదాపు మూడు దశాబ్దాల కాలం నుండి ఎన్నో సంచలనాత్మక కథనాలతో ప్రజలకు జర్నలిస్ట్ కేపీ ఎంతో సుపరిచితమని కొనియాడారు. ప్రజలకు ఉపయోగకరమైన వార్తలను అత్యంత శీఘ్రంగా అందిస్తూ సోషల్ మీడియా ద్వారా కూడా తన ఉన్నతిని చాటుకున్నాడని ఎమ్మెల్యే అన్నారు. గతంలో తాను కూడా జర్నలిస్టుగా అతని వెంట పత్రికలో పనిచేసిన అనుభవం ఉందని, ఖాజా పాషాను చాలా దగ్గర నుండి చూసిన అనుభవం ఉందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. వాస్తవాలను ప్రతిబింబించడంలో ఖాజా పాషాది అందెవేసిన చెయ్యి అని అన్నారు. రాష్ట్రస్థాయిలో కార్యనిర్వాహక కార్యదర్శి బాధ్యతలు తీసుకోవడం మంచి విషయమని ఈ ప్రాంతానికి మంచి గుర్తింపు కూడా ఉంటుందని అన్నారు. మొదటి నుండి జర్నలిస్టు ఖాజాపాషా ఎన్నో పోరాటాలు నిర్వహించారని జర్నలిస్టుల కోసం ప్రత్యక్షంగా పరోక్షంగా వారి వెంట ఉన్నారని పేర్కొన్నారు. జర్నలిస్టు వృత్తిలో ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొన్నారని గత పది ఏళ్లలో విపరీతమైన కేసులు చుట్టుముట్టిన నిర్భయంగా వాటిని ఎదుర్కొన్నారని పేర్కొన్నారు. ఎవరిని కష్టాలకు గురిచేసిన చివరకు న్యాయం గెలిచిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో జర్నలిస్టులకు పూర్తి స్వేచ్ఛ ఉందని, కలం వీరులకు ప్రత్యేక గుర్తింపు ఉంటుందని అన్నారు. వాస్తవాలను ఎల్లప్పుడూ ప్రతిబింబించాలని పేర్కొన్నారు. విషయ పరిజ్ఞానంతో వచ్చే వార్తలకు విలువ ఎక్కువగా ఉంటుందని అలాంటి వార్తలను ఇవ్వడంలో ఖాజాపాషా ముందుంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చెంది తిరుపతి రెడ్డి, ఎంపిటిసి కృష్ణ, చెన్నయ్య, మండల పార్టీ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, బాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గోపన్‌పల్లిలోని రంగనాథ స్వామి దేవాలయంలో ఉగాది ఉత్సవాలు

శేరిలింగంపల్లి,ఏప్రిల్ 10(ప్రజాజ్యోతి):
శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గోపన్ పల్లి గ్రామం లో గల రంగనాథ స్వామి దేవాలయంలో క్రోధి నామ సంవత్సర ఉగాది పర్వదినం సందర్భంగా నిర్వహించిన ఉగాది ఉత్సవాలలో శేరిలింగంపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ,చేవెళ్ల మాజీ పార్లమెంటు సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి,బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,కాంటెస్టెడ్ ఎమ్మెల్యే ఎం. రవికుమార్ యాదవ్,చేవెళ్ల ఎంపీ డాక్టర్ జి. రంజిత్ రెడ్డి సతీమణి టీటీడీ బోర్డ్ మెంబర్ సీతా రంజిత్ రెడ్డి, మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ తో కలిసి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి.గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఉగాది ఉత్సవాలలో భక్తులు,నాయకులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని,భక్తి శ్రద్దలతో పూజలు



నిర్వహించారు.ఈ సందర్భంగా గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ క్రోధి నామ సంవత్సరంలో ప్రజలు సుఖ సంతోషాలతో అష్టైశ్వర్యాలతో సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు.మీ బిడ్డగా ఇప్పటికి గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గొప్పగా ఆశీర్వదించారు రాబోవు రోజుల్లో కూడా ఇలానే మీ అందరి ఆశీర్వాదం అందించాలని కోరుకుంటున్నానన్నారు.ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు,పలువురు ప్రముఖులు, సీనియర్ నాయకులు,డివిజన్ నాయకులు, బీజేపీ శ్రేణులు, భక్తులు,గోపనపల్లి గ్రామం వాసులు, మహిళలు,పిల్లలు, స్థానిక నేతలు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## గ్రామీణ ఉపాధి హామీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

### షాద్ నగర్ చేవెళ్ల క్లస్టర్ అడిషనల్ పి.డి చరణ్ గౌతమ్ కు వినతిపత్రం అందజేత

నందిగామ, ఏప్రిల్ 10(ప్రజాజ్యోతి):
మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం షాద్ నగర్ కమిటీ ఆధ్వర్యంలో ఈరోజు ఫరూక్ నగర్ మండలంలో వివిధ గ్రామాల్లో పర్యటిస్తున్న షాద్ నగర్ చేవెళ్ల అడిషనల్ ప్రాజెక్ట్ అధికారి చరణ్ గౌతమ్ కు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని



అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం షాద్ నగర్ నియోజకవర్గం ఇంచార్జ్ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీను నాయక్ మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న ఉపాధి హామీ కార్మికుల 9 వారాల కూలీ డబ్బులను ఇవ్వాలని కనీస పని దినాలను 100 నుంచి 200 రోజులకు పెంచాలని రోజువారి కూలి 800 పెంచి ఇవ్వాలని ఆయన కోరారు అదేవిధంగా ఉపాధి పని ప్రదేశంలో మౌలిక సదుపాయాలు మంచినీటి సౌకర్యం మెడికల్ కిట్టు వడదెబ్బ నుంచి ఆరోగ్యాన్ని కాపాడుకోవడం కోసం టెంటు ను ఏర్పాటు చేయాలని మరియు వారం వారం కూలీ డబ్బులను వారి అకౌంట్ లో పడే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు లేనిచో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మికులు లింగం దీప్లా. రవి వెంకటేష్ నాణ్య నాయక్ తులసి తదితరులు పాల్గొన్నారు.

## లంబాడీల సంస్కృతికి ప్రతిబింబం దసరావ్ పండుగ

### ఎంపీపీ పిన్నింటి మధుసూదన్ రెడ్డి

### మల్లాపూర్ తండా తాజా మాజీ సర్పంచ్ రవి నాయక్,మాజీ కో ఆప్షన్ సభ్యుడు శంకర్ నాయక్ ఆధ్వర్యంలో ఘనంగా దసరావ్

కొత్తూరు ఏప్రిల్ 10 (ప్రజా జ్యోతి)
లంబాడీలు జరుపుకొనే దసరావ్ పండుగలు వారి సంస్కృతీ సంప్రదాయాలను ప్రతిబింబిస్తాయి అని ఎంపీపీ పిన్నింటి మధుసూదన్ రెడ్డి అన్నారు.కొత్తూరు మండలంలోని మల్లాపూర్ తాండ తాజా మాజీ సర్పంచ్ రవి నాయక్,మాజీ కో ఆప్షన్ సభ్యుడు శంకర్ నాయక్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీపీ పిన్నింటి మధుసూదన్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం ఎంపీపీని శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..మా తల్లి తుల్జా భవానీ మాతకు మొక్కుకుంటే మా కోరికలు తీరుతాయి.అందుకే అమ్మవారికి భక్తి శ్రద్ధలతో పూజలు చేస్తాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మక్తగూడెం తాజా మాజీ సర్పంచ్ కాట్న రాజు,పిఎసిఎస్ డైరెక్టర్ పాండు నాయక్,కో ఆప్షన్ మెంబర్ శంకర్ నాయక్,మల్లాపూర్ మాజీ ఉప సర్పంచ్ నరసింహారెడ్డి,జయేంద్ర రెడ్డి, మల్లపూర్ తండా తాజా మాజీ ఉపసర్పంచ్ దశరథ్ నాయక్, మాజీ ఎంపీటీసీ మోడీ దర్శన్, రాజు గౌడ్,రాములు గౌడ్, దామోదర్ రెడ్డి,శేఖర్ రెడ్డి, పాపిరెడ్డి,శివరాజ్,నరేందర్,కట్ట రమేష్,మల్లాపూర్ తాండ మాజీ వార్డ్ మెంబర్ రవి నాయక్,నరేష్ నాయక్,తాండ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## ఓటు హక్కు వినియోగంపై కళా ప్రదర్శనలు



**వేములవాడ, ఏప్రిల్ 10, (ప్రజాజ్యోతి):** భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు సిస్టమేటిక్ ఓటర్స్ ఎడ్యుకేషన్ ఎలక్ట్రోరల్ పాటిస్పేషన్ (స్వీప్)కార్యక్రమంలో భాగంగా ఓటు హక్కు వినియోగంపై, ప్రతి ఒక్కరికి తమ ఓటు విలువను తెలిపే విధంగా, గ్రామీణ, పట్టణ ప్రాంత ఓటర్లకు చైతన్యం కల్పించడానికి మార్చి 17 నుండి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తెలంగాణ సాంస్కృతిక సారథి కలకారులచే ప్రదర్శనలు నిర్వహించడం జరుగుతుంది. ఈ సందర్భంగా వేములవాడ పట్టణం 7వ వార్డు తిప్పాపూర్ బస్ స్టేషన్ లో తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు ఆటపాటల ద్వారా కళా ప్రదర్శనను ప్రదర్శిస్తు ప్రజలకు అవగాహన కల్పించారు. ఓటు హక్కు మన అందరి హక్కు అని, రాజ్యాంగం ద్వార కల్పించిన ఓటు హక్కును భారత దేశంలోనీ పౌరులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కళాకారులు అవగాహన కల్పించారు. తెలంగాణ రాష్ట్రంలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో జిల్లా వ్యాప్తంగా ఉన్న ఓటర్లు విధిగా తమ ఓటు హక్కు వినియోగించుకొని, రాజ్యాంగ బద్దంగా వ్యవహరించాలని వివరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సాంస్కృతిక సారథి టీమ్ లీడర్ పొత్తూరి రాజు, కళాకారులు గడ్డం దేవయ్య, పుదూరి సంజీవ్, అంతడుపుల ఝాన్సీ,అంతడుపుల లావణ్య, కిన్నెర శ్రీలత, అనుముల శిరీష తదితరులు పాల్గొన్నారు.

## హుజురాబాద్‌లో చెల్లని రూపాయి మల్కాజ్గిరిలో చెల్లుతుందా

- అక్రమ ఆస్తులు కాపాడుకోవడం కోసం మల్కాజిగిరిలో ఈటల పోటీ
- రేవంత్ రెడ్డి పై సంచలన వ్యాఖ్యలు
- హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి



**జమ్మికుంట,ఏప్రిల్10( ప్రజా జ్యోతి):** హుజరాబాద్ నియోజకవర్గంలో చెల్లని రూపాయి మల్కాజ్గిరి లో ఎలా చెల్లుతుంది అని ప్రజలు ఆలోచన చేయాలని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. బుధవారం పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా మల్కాజ్గిరి పార్లమెంటు లోని ఉమ్మడి ఘట్కేసర్ జిల్లాలో ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడారు. హుజురాబాద్ నియోజకవర్గం లో 20 సంవత్సరాలు ఎమ్మెల్యేగా ఉన్నప్పటికీ కనీసం తట్టెడు మట్టి కూడా పోయలేదన్నారు. బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ ఈటల రాజేందర్ కు ఎంతో అవకాశం ఇచ్చి తన సొంత మనిషిగా చూసుకున్నప్పటికీ కేసీఆర్ ని మోసం చేశాడని, దీంతోపాటు హుజురాబాద్, గజ్వేల్ ప్రజలను కూడా ఆయన మోసం చేశారని అన్నారు. ప్రస్తుతం మల్కాజిగిరి ప్రజలను మరోసారి మోసం చేసేందుకే ఈటెల ఇక్కడికి వచ్చారని అన్నారు. ప్రజలంతా తస్మాత్ జాగ్రత్తగా ఉండాలని పిలుపునిచ్చారు. 20 సంవత్సరాలు హుజురాబాద్ ఎమ్మెల్యేగా ఉండి మంత్రిగా ఉండి నియోజకవర్గానికి ఏమీ చేయలేదని, అందుకే ప్రజలు ఓడించారని అన్నారు. రెండు చోట్ల ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓడిపోయినప్పటికీ ఐదు సంవత్సరాలు కూడా పదవి లేకుండా ఉండలేకనే మరోసారి మల్కాజిగిరిలో ఎంపీగా పోటీ చేసేందుకు సిద్ధమయ్యాడని అన్నారు. ఈటల ప్రజలకు సేవ చేసేందుకు పోటీ చేయడం లేదని అతని అక్రమ ఆస్తులు, భూములు కాపాడుకునేందుకే పోటీ చేస్తున్నారని అన్నారు. హుజురాబాద్ లో ఏనాడు కనీసం దేవుడు బొట్టు పెట్టుకోని ఈటల ఇక్కడికి వచ్చి దేవుని గుడి కట్టాలంటూ మాట్లాడడం సిగ్గుచేటు అన్నారు. మల్కాజ్గిరి సమస్యల కోసం బిఆర్ఎస్ అభ్యర్థి లక్ష్మారెడ్డి పార్లమెంటులో మాట్లాడతారని ఆయనను గెలిపించుకోవాలని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేసిఆర్, కేటీఆర్ వి వెంట్రుక కూడా పీకలేరని మండి పడ్డారు... ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమ్ముడుపోయే వ్యక్తి అని నాకంటే బాగా ప్రజలకే తెలుసు అని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గత ఐదు సంవత్సరాలుగా ఇదే మల్కాజిగిరి కి ఎంపీగా ఉండి ఏ రోజైనా మల్కాజిగిరి ప్రజలకు ముఖం చూపించాడా అని ఆయన ప్రశ్నించారు. బిజెపితో కుమ్మక్కై ఈటల రాజేందర్ ను గెలిపించేందుకే కావాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సునీత మహేందర్ రెడ్డిని మల్కాజ్గిరి అభ్యర్థిగా నిలబెట్టారని, ఆనాడు హుజురాబాద్ బై ఎలక్షన్ సమయంలో కూడా ఈటల రాజేందర్ దగ్గర 25 కోట్లు తీసుకొని ఈటల రాజేందర్ గెలుస్తాడని చెప్పారని అన్నారు. పది సంవత్సరాలు తెలంగాణ రాష్ట్రాన్ని కెసిఆర్ కేటీఆర్ చేసిన అభివృద్ధి చేశారా లేదా అని ప్రజలు ఆలోచించుకోవాలని అన్నారు. ఈ సమావేశానికి బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఎమ్మెల్యేలు మల్లారెడ్డి, మల్కాజ్గిరి అభ్యర్థి లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు టిఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

## నిరుపేద ముస్లింలకు దుస్తుల పంపిణీ

- టీజీపీఏ రాష్ట్ర అధ్యక్షుడు అంబాల ప్రభాకర్



**జమ్మికుంట, ఏప్రిల్10( ప్రజా జ్యోతి):** రంజాన్ పవిత్ర మాసం సందర్భంగా జమ్మికుంట పట్టణంలోని ప్రభు ఆర్ట్స్ గ్యాలరీలో బుధవారం నిరుపేద ముస్లిం సోదరులకు టి జి పి ఏ రాష్ట్ర అధ్యక్షులు అంబాల ప్రభాకర్ సాంప్రదాయ నూతన దుస్తులను అందజేసి వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అంబాల ప్రభాకర్ మాట్లాడుతూ విభిన్న మతాల కలయికనే భారత దేశమని అభివర్ణిస్తూ, భారత దేశం లౌకిక దేశమని అన్నారు...భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ సూచించిన మార్గంలో తనకు ఉన్న సంపదలో నుండి ఈ సమాజానికి ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ నిరుపేదలకు సహాయ సహకారం అందిస్తూ హిందూ, ముస్లిం , క్రిస్మస్ పండుగలకు వారిలో ఉండే నిరుపేదలకు నూతన దుస్తులను అందజేస్తున్నట్లు తెలిపారు...డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ సూచించిన మార్గంలో పే బ్యాక్ చేస్తున్నానని అన్నారు..ప్రతి సంవత్సరం కూడా నిరుపేదలను ఎంపిక చేసి వారికి సాంప్రదాయ నూతన దుస్తులను అందజేయడం సంతోషకరమని అన్నారు...దేశ ప్రజలందరూ తమ ప్రాంతాలలో ఉన్నటువంటి నిరుపేద ముస్లింలకు రంజాన్ మాసం సందర్భంగా ఆదుకొని అండగా నిలవాలని కోరారు.

## బీజేపీ మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలు

– అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య రాష్ట్ర నాయకుడు రాజన్న



**గోదావరిఖని, ఏప్రిల్ 10 (ప్రజా జ్యోతి)** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న మతోన్మాదన విధాల కు వ్యతిరేకంగా విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలు చేయాలని అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య రాష్ట్ర నాయకులు బతుకుల రాజన్న పిలుపునిచ్చారు. బుధవారం గోదావరిఖని గాంధీ నగర్ లోని ఐ ఎఫ్ టి యు కార్యాలయంలో కుల సాంస్కృతిక ఉద్యమ శిఖరం దివంగత కానూరి వెంకటేశ్వరరావు 9వ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కానూరి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.అనంతరం బతుకుల రాజన్న , సిపిఐ (ఎం ఎల్) న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు ఐ.కృష్ణ మాట్లాడుతూ కానూరీ వెంకటేశ్వరరావు1916 లో కృష్ణాజిల్లా గుడివాడ తాలూకా కోడూరులో జన్మించారని చిన్నతనం నుంచే అభ్యుదయ భావాలతో పోరాటాల్లోకి వచ్చారని, ఆయన తుది శ్వాస వరకు ప్రజల్లో తిరుగుతూ ప్రజల కష్టాలను బాధలను పాటల రూపంలో రాసి పాడి చైతన్య పరిచారని,1977 ఎమర్జెన్సీలో దేశం కోసం దున్నేవాడికి భూమి కావాలని పోరాడిన అమర వీరులు పొట్ల రామ నర్సయ్య, నీలం రామచంద్రయ్య లాంటి వాళ్ల జీవిత చరిత్రను బుర్రకథ రూపంలో రాసి పాడి ప్రజలకు వినిపించారని,1967 లో జరిగిన శ్రీకాకుళం రైతాంగ పోరాటంలో అమరులైన వారి చరిత్రను బుర్రకథ రూపంలో రచించి పాడి ప్రజలకు వివరించారని, శ్రీకాకుళంలోన చెందిన రక్తము ఏరులై ప్రవహించే కొండవాగులలోన అనే పాట పాడుతుంటే ప్రజలు కంటతడి పెట్టేవారని. వందలాది మంది కళాకారులను తయారు చేశారు. వేలాది గ్రామాల్లో తమ రచనల ద్వారా ప్రజలను చైతన్యం చేశారు. 1982నుంచి 1993 వరకు సాగిన సారా నిషేధ ఉద్యమం లో సారను బంద్ చేయాలనే ఉద్యమంలో ప్రజల బాధలను తెలుసుకొని పాటలు రాసి పాడారని,ప్రాణిగ్రాహి సుబ్బారావు అరుణోదయ నాగన్న, అరుణోదయ రామారావు లాంటి ఎంతోమంది కళాకారులని తయారు చేశారని తెలిపారు. కానూరి 1940 ప్రజానాట్య మండలిని ఏర్పాటు చేసినప్పటి నుంచి తుది శ్వాస వరకు అరుణోదయ సంస్కృతిక సమాఖ్య ఉద్యమానికి రథ సారథిగా ఉన్నారన్నారు. కానూరి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టీ యు జిల్లా అధ్యక్షులు ఈ.నరేష్, జిల్లా నాయకులు ఎడ్ల రవికుమార్, అరుణోదయ జిల్లా నాయకులు సిహెచ్ అబేద్నేగో,కాసర్ల మల్లేష్, జనగామ బానేష్, పి వై ఎల్ జిల్లా అధ్యక్షులు ధర్మేందర్, నాయకులు రామ్ కి, శ్రీకాంత్, రాజు, సాంబయ్య, కాంపెల్లి మల్లేష్ పాల్గొన్నారు.

## అమరులైన సింగరేణి కార్మికులకు స్తూపం నిర్మించాలి

– టీబీకేఎస్ స్టీరింగ్ కమిటీ చైర్మన్ రాజిరెడ్డి



**గోదావరిఖని, ఏప్రిల్ 10 (ప్రజా జ్యోతి)** సింగరేణి బొగ్గు బావులలో పనిచేస్తూ వివిధ ప్రమాదాలలో అమరులైన కార్మికులకు పెద్ద స్థూపం నిర్మించాలని టీబీజీకేఎస్ స్టీరింగ్ కమిటీ చైర్మన్ మిర్యాల రాజిరెడ్డి డిమాండ్ చేశారు.బుధవారం గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 150 ఏళ్ల చరిత్ర కలిగిన సింగరేణి అమరులైన కార్మికుల జ్ఞాపకార్థం స్థూపం లేకపోవడం బాధాకరమని విచారం వ్యక్తం చేశారు.ఎంతో ఘనమైన చరిత్ర ఉన్న సింగరేణి బొగ్గు బాయిలలో బొగ్గు వెలికి తీసే క్రమంలో ఎంతోమంది తమ ప్రాణాలను పోగొట్టుకున్నారని, వారికి గుర్తుగా సింగరేణి రీజియన్ లో మే ఒకటి వరకు స్థలం కేటాయించాలని, భూమి పూజ చేసి స్తూపం నిర్మించి నివాళులర్పించాలని సింగరేణి యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. గోదావరిఖనిలో 7 ఎల్.ఇ.పి, 8ఎ గనులపై చిన్న స్థూపాలు గతంలో ఏర్పాటు చేసారనీ, వాటి మాదిరిగానే గోదావరిఖనిలో పెద్ద స్థూపం ఏర్పాటు చేయాలనీ అన్నారు. సింగరేణి బొగ్గు బాయిలో కార్మికులు చనిపోతే కార్మిక కుటుంబానికి సింగరేణి యాజమాన్యం ఇచ్చే బెనిఫిట్స్ బ్యాంకుల ద్వారా వచ్చే బెనిఫిట్స్ కంటే చాలా తక్కువగా వస్తున్నాయన్నారు. విదేశాల లో కార్మికుల గుర్తుగా అనేక స్తూపాలు ఏర్పాటు చేశారని, అదే మాదిరిగా ఇక్కడ కూడా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. విలేకరుల ఈ సమావేశంలో నాయకులు మాదాసు రామమూర్తి,నూనె కొమురయ్య,జాహెద్ పాషా,పర్లపల్లి రవి,రవీందర్,రాములు,శ్రీనివాస్ గౌడ్,శ్రీకాంత్ పాల్గొన్నారు.

## ఇల్లందకుంటలో నిత్య అన్నదాన సత్రం ఏర్పాటు

- ఆర్యవైశ్య సంస్థాన్ ఆధ్వర్యంలో నిత్య అన్నసత్రం
- శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానంకి వివిధ ప్రాంతాల నుండి ఆర్యవైశ్యులు
- నిత్య అన్నసత్రం ఏర్పాటుపై పలువురి ప్రముఖుల అభినందన






**జమ్మికుంట, ఏప్రిల్10( ప్రజా జ్యోతి):** అపర భద్రాద్రి శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానానికి వచ్చే ఆర్యవైశ్య భక్తుల సౌకర్యార్థం ఇల్లందకుంట మండల కేంద్రంలో నూతన ఆర్యవైశ్య సత్రాన్ని సంఘ సభ్యుల అధ్యక్షతన ఘనంగా స్థానిక తహశీల్దార్ రాణి ఆలయ ఈవో కె సుధాకర్ లు ప్రారంభించారు...ఈ సందర్భంగా తహశీల్దార్ రాణి ఆలయ ఈవో కె సుధాకర్ లు మాట్లాడుతూ ఇల్లందకుంట దేవస్థానంలో మొట్ట మొదటి సారిగా నిత్య అన్నసత్రం ఆర్య వైశ్యుల కోసం ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు...అనంతరం ఆర్యవైశ్య సంస్థాన్ కమిటీ సభ్యులు మాట్లాడుతూ అపర భద్రాద్రిగా పేరుగాంచిన శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానానికి ఇల్లందకుంట,జమ్మికుంట మండల ఆర్యవైశ్యులు కాకుండా రాష్ట్ర నలుమూలలా నుండి కూడా ఆర్యవైశ్య భక్తులు మొక్కులు చెల్లించుకొనుటకు వస్తున్నారని,వారి సౌకర్యం కోసం ఆర్యవైశ్యులు అందరం కలిసి సేవ చేయాలనే సంకల్పంతో ఇల్లందకుంట మండల కేంద్రంలో ఆర్యవైశ్య సత్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు ఎలుగూరి రమేష్, అధ్యక్షులు కాసం నాగరాజు, ఉపాధ్యక్షులు చిదురాల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి సుద్దాల శ్రీనివాస్, కోశాధికారి దొడ్డ వెంకటేశ్వర్లు, ఆర్గనైజర్ సుదం సత్యం, సలహాదారుడు కంభంపాటి శివ శంకర్, ఉపాధ్యక్షులు గుండ శ్రీనివాస్, అడిషనల్ జనరల్ సెక్రెటరీ రేణికుంట రాజు, సేవా సంస్థాన్ ఫౌండర్స్ బజ్జూరి శ్రీనివాస్, గుడివాడ వెంకట సతీష్, కందెం వేణు, సుమారు 30 మంది సేవా సంస్థాన్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు..

## లారీలు.. క్వారీలు నాయన్నోళ్ల ఆధారాలు చూపించాలే

– నిరాధార ఆరోపణలు చేసి ప్రజల నుంచి దూరం చేసిండ్లు
– ప్రజల కోసమే పని చేశా.. నా పక్షాన ప్రజలే ప్రశ్నించాలే
– ప్రెస్‌మీట్‌లో జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్



**మంథని,ఏప్రిల్ 10 (ప్రజా జ్యోతి)** బుధవారం మంథని పట్టణంలోని రాజగృహాలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంత ప్రజల ఆశీర్వాదంలో ఒకసారి ఎమ్మెల్యేగా, మరోసారి జెడ్పీచైర్మన్‌గా పదవీ బాధ్యతలు నిర్వహించానని, ఆనాడు ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత హైదరాబాద్‌కు మకాం మార్చకుండా ఇక్కడే ఉంటూ ప్రజలతో కలిసి వారికి తనవంతు సేవలు అందించానని అన్నారు. ప్రజలకు సేవ చేయడాన్ని జీర్ణించుకోలేని కాంగ్రెస్ పార్టీ నాయకులు నాటి నుంచి మొన్నటి వరకు తనపై అసత్యపు ఆరోపణలు చేశారని అన్నారు. ఈ ప్రాంతంలో నడుస్తున్న ఇసుక క్వారీలన్నీ తనవేనని, లారీలన్నీ తనవేనని ప్రచారం చేసి ప్రజలను మభ్యపెట్టారని అన్నారు.ఆనాడు బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఉన్న క్వారీలే ఇప్పుడు నడుస్తున్నాయని, ఆనాడు ఇసుక క్వారీలు, ఇసుకకు సంబంధించి డబ్బులు ప్రభుత్వ ఖజానాకు చేరేవని, కానీ ఈనాడు అక్రమ ఇసుక రవాణా జరుగుతోందని అన్నారు. ఇటీవలి కాలంలో భూపాలపల్లి జిల్లా మహాదేవ్‌పూర్, కాటారం, మంథని, ముత్తారం మండలాల్లోని ఇసుక క్వారీల నుంచి అక్రమంగా తరలివెళ్లున్న అనేక లారీలను పోలీసులు పట్టుకుని కేసులు నమోదు చేస్తున్నారని ఆయన అన్నారు. అక్రమ ఇసుక రవాణా ఏ ప్రభుత్వం,ఎవరి హయాంలో జరుగుతుందో ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు. ఆనాడు తనపై అసత్య ప్రచారం చేశారని, ఈనాడు కాంగ్రెస్ ప్రభుత్వంలో తనపై చేసిన ఆరోపణలను ఎందుకు రుజువు చేయడం లేదని ప్రశ్నించారు. కేవలం ప్రజలను తప్పుదోవ పట్టించి తనను దూరం చేయాలన్నదే కాంగ్రెస్ నాయకుల లక్ష్యమన్నారు. కాంగ్రెస్ పార్టీని నమ్మి అధికారం అప్పగిస్తే వంద రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏం చేసిందో ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు. ఎమ్మెల్యేగా జెడ్పీ చైర్మన్‌గా తాను ఈ ప్రాంత ప్రజల కోసమే పనిచేశానని, మొట్టమొదటి బీసీ బిడ్డగా అవకాశం వస్తే ఈ ప్రాంతంలోనిపేదవర్గాలకు మేలు చేయాలని తాపత్రయపడ్డానని అన్నారు. నిరాధారమైన ఆరోపణలు చేసి ప్రజల నుంచి దూరం చేసిన కాంగ్రెస్సోళ్లను ప్రశ్నించాల్సిన బాధ్యత ప్రజలపై ఉందని, మంథని నియోజకవర్గ ప్రజలు తన పక్షాన కాంగ్రెస్ నాయకులను ఆధారాలు చూపించాలని డిమాండ్ చేయాలన్నారు. ఇసుక క్వారీలు, లారీలో కోట్లు సంపాదిస్తున్నాడని, బదనాం చేశారని, కానీ మంత్రి అక్కడ, క్యాడర్ ఇక్కడ వసూళ్లు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. 2018, 2023లో కోట్లాది రూపాయలు ఖర్చు చేసి అధికారం చేజిక్కించుకున్న కాంగ్రెస్ నాయకులు రాబోయే ఎన్నికల వరకు ఎదురు లేకుండా చేయాలని కుట్రలు చేస్తున్నారని, రాబోయే రోజులు మంథని నియోజకవర్గంలో ఎవరిని ఎదుగనీయకుండా చేయడంతో పాటు ఎదిగిన తనను ఖతం చేయాలని చూస్తున్నారని ఆయన వాపోయారు. తన గన్‌మెన్‌లు పోయిన వెంటనే తనపై దాడులు చేస్తారని ఆయన స్పష్టం చేశారు. ఇప్పటికైనా ప్రజలు చైతన్యవంతులై తనపై చేసిన ఆరోపణలకు ఆధారాలు చూపించాలని కాంగ్రెస్సోళ్లను ప్రశ్నించాలని ఆయన కోరారు.

## సమస్యలు పరిష్కరించకుండా ఓట్లు ఎలా అడుగుతారు

– మాజీ మంత్రిని నిలదీసిన సింగరేణి మహిళా కార్మికులు

**గోదావరిఖని, ఏప్రిల్ 10 (ప్రజా జ్యోతి)** మాజీ మంత్రి, బిఆర్ఎస్ పెద్దపల్లి పార్లమెంటు అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ కు సింగరేణి బొగ్గు గనులపై చుక్కెదురైంది.బుధవారం ఎన్నికల ప్రచారానికి వెళ్లిన ఆయనకు ఆర్జీవన్ వన్ ఇంక్లైన్ లో మహిళ కార్మికుల నుంచి చేదు అనుభవం ఎదురైంది. బొగ్గు గనులలో పనిచేస్తున్న మహిళా కార్మికులు అనేక సమస్యలతో సతమతమవుతున్నారని, పదేళ్లపాటు అధికారంలో ఉన్న మీరు ఆ సమస్యలు ఎందుకు పరిష్కరించలేదని ప్రశ్నించారు.ఇప్పుడు పార్లమెంటు ఎన్నికల లో ఓటు వేయమని ఎలా అడుగుతారని నిలదీశారు. అధికారంలో ఉన్న సమయంలో ఏం చేశారో ఏం చేయలేదో తమకు తెలుసునని ఇప్పుడు మీరు కొత్తగా చెప్పేది ఏమీ లేదన్నారు.కార్మిక సమస్యలు పరిష్కరించకుండా మళ్ళీ ఓట్లు ఆడగటం లో ఆంతర్యం ఏమిటన్నారు. సర్ది చెప్పేందుకు టీబీజీకేఎస్ నాయకులు ప్రయత్నించినప్పటికీ మహిళా కార్మికులు వినలేదు. దీంతో చేసేదేమీ లేక మాజీ మంత్రి తోపాటు టీబీజీకేఎస్ నాయకులు ప్రచారం నుంచి వెనుదిరిగారు.



## ఉత్తమ సేవలతో డాక్టరేట్ పొందిన గౌటి గణేష్

శివసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి




**గంభీరావుపేట ఏప్రిల్ 10 (ప్రజా జ్యోతి):** గాడ్ సన్ హెూలీ స్పిరిట్ థియోలాజికల్ అకాడెమీ ఆధ్వర్యంలో ప్రముఖ సామాజిక సేవకుడు రాజకీయ నాయకుడు ఉద్యమకారుడు శివసేన పార్టీ రాష్ట్ర కోర్ కమిటీ సభ్యుడు రాష్ట్ర అధికార ప్రతినిధి పలు రంగాలలో విశిష్ట సేవలు అందించి. కొవిడ్ సమయంలో ఆయన సేవా కార్యక్రమాలను రాష్ట్రవ్యాప్తంగా చేస్తు పలువురి మన్ననలు పొందినటువంటి సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం కొత్తపల్లి గ్రామ వాస్తవ్యుడైన డాక్టర్ గౌటి గణేష్ సిరిసిల్ల నియోజవర్గం నుండి రెండు పర్యాయాలు శివసేన పార్టీ నుండి ఎమ్మెల్యే గా పోటీ చేసిన డాక్టర్ గౌటే గణేష్ ఉత్తమసేవ అవార్డుల, మరియు టెక్సాస్, అమెరికా లో వున్న డేస్ప్రింగ్ థియోలాజికల్ యూనివర్సిటీ ద్వారా సోషల్ సర్వీస్ లో డాక్టరేట్ సర్టిఫికెట్ డాక్టర్, పి.అబ్దుల్ రెహ్మాన్ చేతుల మీదగా ప్రదానం చేశారు. వారు మాట్లాడుతూ ఇలాంటి మరెన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ సికింద్రాబాద్ నుండి పార్లమెంట్ అభ్యర్థిగా బరిలో ఉంటున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్, పి.అబ్దుల్ రెహ్మాన్, నేషనల్ కన్సుమర్ రైట్స్ కమీషన్ అడ్వైజరీ బోర్డ్ చైర్మన్. హ్యూమన్ రైట్స్ ప్రోటక్షన్ కౌన్సిల్ నేషనల్ చైర్మన్, టి.ప్రసన్నకుమార్, గాడ్ సన్ హెూలీ స్పిరిట్ థియోలాజికల్ అకాడెమీ చైర్మన్, ఆర్చ్ బిషప్,రైట్స్ రెవరెండ్,డాక్టర్. ఎం.వర ప్రసాద్, ఛాన్స్ లర్, డాక్టర్. సి. హెచ్.స్టీవెన్ రాజ్. రిజిస్టర్. డాక్టర్. కె.మరియకుమర్. ప్రిన్సిపల్. డి. పి. రాజు. ఎగ్జామ్ కంట్రోలర్.%డ% వైస్ చాన్సలర్, బిషప్.ప్రవీణ్ కుమార్. డా సుజన డా ప్రియాంక తెలంగాణ కోఆర్డినేటర్, డాక్టర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక రీచ్‌లు బంద్ అయ్యేవరకు పోరాటం ఆగదు

– కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు జెడ్పీటీసీ మినుపాల స్వరూప ప్రకాశరావు
– మానేరు పరివాహక ప్రాంతాన్ని కాపాడుకుంటాం
– 5 వ రోజుకు చేరిన రిలే నిరాహార దీక్షలు
– నిరాహార దీక్షకు మద్దతు తెలిపిన ప్రకాష్ రావు, అన్నయ్య గౌడ్



**సుల్తానాబాద్ ఏప్రిల్ 10 ( ప్రజా జ్యోతి)** గట్టపల్లి ఇసుక రీచ్ టెండర్ బంద్ అయ్యేవరకు పోరాటం ఆగదని గట్టేపల్లి గ్రామ ప్రజాప్రతినిధులు అఖిలపక్ష సభ్యులు ,రైతులు అన్నారు. రిలే నిరాహార దీక్షలు ఐదవ రోజుకు చేరగా దీక్షలకు మద్దతుగా సుల్తానాబాద్ జడ్పిటిసి కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు మినుపాల స్వరూప ప్రకాష్ రావు, ఉమ్మడి కరీంనగర్ జిల్లా సర్పంచుల ఫోరం సంఘం జిల్లా అధ్యక్షుడు అంతటి అన్నయ్య గౌడులు దీక్షలకు మద్దతుగా సంఘీభావం తెలిపి రిలే నిరాహార దీక్షలో కూర్చున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గట్టపల్లి ఇసుక రీచ్ వలన మానేరు పరివాహక ప్రాంతం పూర్తిగా ఎడారిగా మారిందని రైతులకు సాగునీరు అందక పంట పొలాలు సైతం ఎండిపోయాయని ముఖ్యంగా ప్రజలకు తాగునీటి కష్టాలు ఏర్పడి నానా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. టిఎస్ ఎండి, మైనింగ్ శాఖ నిర్లక్ష్య వైఖరి వలన రీ టెండర్ వచ్చాయని ఇక్కడి వాగు పరిస్థితులు అనుకూలంగా అధికారులు రిపోర్ట్ ఇవ్వడంతో రి టైండర్ వచ్చాయని, అధికారులు తప్పుడు నివేదిక అందించారని ఆవేదన వ్యక్తం చేశారు .ఇసుక రీచ్ బంద్ అయ్యేవరకు దీక్షలు కొనసాగుతాయని , అఖిలపక్ష కమిటీ ఆధ్వర్యంలో ఆమరణ దీక్షకు కూడా వెనకాడబోమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దన్నాయక్ దామోదర్ రావు, ఎంపీటీసీ శీలం శంకర్, మాజీ సర్పంచులు నల్లవెల్లి రాజమౌళి, కోడి కనకయ్య, గుర్రం శ్రీనివాస్ రైతులు అఖిలపక్ష సభ్యులు పాల్గొన్నారు.

## చిన్న హనుమాన్ జయంతి

### భద్రతా ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్



**మల్యాల, ఏప్రిల్ 10 (ప్రజాజ్యోతి) :** తెలంగాణలోని ప్రముఖ పుణ్యక్షేత్రం జగిత్యాల జిల్లా మల్యాల మండలం ముత్యంపేట గ్రామంలోని శ్రీ కొండగట్టు ఆంజనేయస్వామి సన్నిధిలో ఏప్రిల్ 23 వ తేదీ బుధవారం శ్రీ చిన్న హనుమాన్ జయంతి సందర్భంగా నిర్వహించే ఉత్సవాలకు భద్రతా ఏర్పాట్లను బుధవారం జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ పరిశీలించారు.చిన్న హనుమాన్ జయంతి కి రాష్ట్రం నలుమూలల నుంచి దీక్ష స్వాములు భక్తులు అధిక సంఖ్యలో స్వామిని దర్శించుకుంటారు కాబట్టి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ప్రశాంత వాతావరణంలో స్వామివారిని దర్శించుకునే విధంగా మరియు అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పటిష్టమైన భద్రత ఏర్పాట్లు చేయాలని ఎస్పీ అధికారులను ఆదేశించారు.ఆలయ పరిసరాల్లో, మాలవిరమణ, క్యూలైన్లలో, వాహనాల పార్కింగ్, వాహనాల రాకపోకలు మొదలైన ప్రదేశాల్లో ఏర్పాటు చేయవలసిన భద్రత ఏర్పాట్ల గురించి అధికారులకు పలు సూచనలు చేశారు.ఎస్పీ వెంట డిఎస్పి రఘుచందర్,సీఐ నీలం రవి,ఎస్సై అబ్దుల్ రహీం ఉన్నారు.

# ప్రలోభాలకు లోను కాకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలి

– ఎంపీడీవో విజయభాస్కర్ రెడ్డి

పాల్వంచ, ఏప్రిల్ 10, ప్రజాజ్యోతి : ప్రజాస్వామ్యంలో ఓటు అత్యంత శక్తివంతమైనదని, అందుకు ఎలాంటి ప్రలోభాలకు లోను కాకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలని పాల్వంచ ఎంపీడీవో విజయ భాస్కర్ రెడ్డి అన్నారు. బుధవారం పాల్వంచ మండల పరిధి ప్రభాత్ నగర్ గ్రామ పంచాయతీ పరిధిలోని గొత్తి కోయ ఆవాస గ్రామంలో ఓటు హక్కు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఓటు హక్కు ప్రాధాన్యతను



వివరించారు. ప్రతి ఒక్కరు రాబోయే పార్లమెంటు ఎన్నికలలో ఓటు హక్కు వినియోగించుకోవాలని సూచించారు. అనంతరం గొత్తి కోయ గిరిజనులతో సమావేశం నిర్వహించారు. వారి సమస్యలు తెలుసుకున్నారు. ఉపాధి హామీ పథకం గురించి తెలియజేసి ఆధార్ కార్డు అకౌంటు ఉన్న అందరూ జాబ్ కార్డు తీసుకొని పనులు చేయాలన్నారు. అనంతరం యానంబైలు, ప్రభాత్ నగర్ పరిధిలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను పరిశీలించి కూలీలతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ నారాయణ, ఏపీవో పోరండ్ల రంగా, ఏపిఎం రాంబాబు, సిసి శ్రీను, గ్రామ పంచాయతీ కార్యదర్శి రమేష్, క్షేత్ర, సాంకేతిక సహాయకులు దేవరాజు, సామ్రాజ్యం వీవోలు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ కనకదుర్గ అమ్మవారి సేవలో కాంగ్రెస్ శ్రేణులు..

బూర్గంపహాడ్, ఏప్రిల్ 10, ప్రజాజ్యోతి బూర్గంపాడు మండలం సారపాక గాంధీనగర్ లో రెండవ జరుగుతున్న శ్రీ శ్రీ శ్రీ కనకదుర్గ అమ్మవారి పొంగళ్ళ జాతరలో కాంగ్రెసు శ్రేణులు అమ్మవారిని సేవించుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెసు పార్టీ మండల అధ్యక్షుడు దుగ్గెంపూడి క్రుష్ణారెడ్డి మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాలుగా శ్రీకనకదుర్గ అమ్మవారి పొంగళ్ళ జాతరను నిర్వహించడం శుభపరిణామం అని తద్వారా అష్ట ఐశ్వర్యాలు కలుగుతాయని రాష్ట్రం శుభిక్షంగా ఉంటుందని ఆలయ అభివృద్ధికి తమవంతు సహాయం అందిస్తానని అన్నారు. అనంతరం కాంగ్రెసు పార్టీ మైనారిటీ జిల్లా అధ్యక్షుడు మొహమూద్ ఖాన్ మాట్లాడుతూ ప్రతీఏటా రాష్ట్ర వ్యాప్తంగా జరిగే వినాయకచవితి ఉత్సవాలతో మేముసైతం ప్రత్యేక పూజలు చేస్తూ జగదధి రాముని కళ్యాణం శ్రీరామనవమి రోజున కూడా తీర్థప్రసాదాలు



, పానకం అందిస్తూ రావడం సంతోషదాయకమని ఈ సందర్భంగా అమ్మవారిని సేవించుకోవడం ఆనందదాయకంగా ఉందని అన్నారు. అనంతరం అమ్మవారి చిత్రపటాన్ని ఆలయకమిటీ సభ్యుల చేతులు మీదుగా బహూకరించారు. అనంతరం అతిధుల చేతులు మీదుగా అన్నదానం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెసు నాయకులు ఇంగువ రమేశ్ , చల్లా వెంకట నారాయణ, సీపీఐ నాయకులు ముువ్వా వెంకటేశ్వరరావు (లడ్డా) ఆలయ అర్చకులు వెల్ది శివసాయికుమార్ శర్మ, కమిటీ సభ్యులు అజ్మీర రాంజీ, పప్పు కుమారస్వామి, సిలివేరు శ్రీనివాస్ రావు,సిలివేరు వీరాంజనేయులు,నాగులవంచ రమేశ్, భూక్య రమేశ్,కర్రి జగన్నాధరావు, పాలిన.రమేశ్, కానూరి మోహన్ రావు, సంఘసేవకురాలు పప్పు జయ,తదితరులు పాల్గొన్నారు.

# ఐ ఎన్ టీ ఎస్ ఓ ఫైనల్లో శ్రీ చైతన్య విద్యార్థుల ప్రతిభ

పాల్వంచ, ఏప్రిల్ 10, ప్రజాజ్యోతి : పాల్వంచ పట్టణ పరిధి కాంట్రాక్టర్స్ కాలనీలోని శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు ఇండియన్ నేషనల్ టాలెంట్ సెర్చ్ ఒలంపియాడ ఫైనల్ లెవల్ ఫలితాలలో విజయదుందుభి మోగించారు. 5వ తరగతికి చెందిన నక్క సాత్విక్ 2వ





బహుమతి, 6వ తరగతికి చెందిన చెరుకూరి రిషిత 4వ బహుమతి, 3వ తరగతికి చెందిన లునావత్ నిక్షిత్ 5వ బహుమతి సాధించారు. వీటితో పాటుగా 49 మంది విద్యార్థులు కన్సోలేషన్ బహుమతులు, గోల్డ్ మెడల్స్ మెరిట్ సర్టిఫికెట్స్ పొందారు. ఈ సందర్భంగా బుధవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో విజయం సాధించిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఇస్మాయిల్, డీన్ నాగేశ్వర రావు, సి ఇంచార్జ్ నాగబాబు, ప్రైమరీ ఇంచార్జ్ వర్ధిని, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు. అదేవిధంగా ఈ సందర్భాన్ని పురస్కరించుకొని పాఠశాల చైర్మన్ శ్రీధర్, డైరెక్టర్ శ్రీ విద్య, ఏ జి ఎం జయ ప్రకాష్ విజయం సాధించిన విద్యార్థులను, పాఠశాల సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు.

# రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసిన మాజీ ఎమ్మెల్యే సండ్ర



కల్లూరు ఏప్రిల్ 10(ప్రజా జ్యోతి): రంజాన్ (ఈద్ ఉల్ ఫితర్) పండుగను గురువారం జరుపుకోనున్న సందర్భంగా నియోజకవర్గంలో ఉన్న ముస్లిం సోదరులందరికీ మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య శుభాకాంక్షలు తెలిపారు.నెల రోజులు ఎంతో నిష్ఠ తో ఉపవాస ప్రార్థనలు చేసి పవిత్రంగా జరుపుకునే ఈద్ ఇదని పేర్కొన్నారు.సహనం,త్యాగం, జాలి,దయ,సేవాగుణాలను ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలనే దృఢ సంకల్పంతో పిల్లలు,యువతకు దిశా నిర్దేశం చేసిన రంజాన్ నెల ఇదని తెలిపారు.మహమ్మద్ ప్రవక్త ఆదేశానుసారం అనాది నుంచి నేటి వరకు ఫిత్రా పేరిట ఆహారం,వస్త్రాలు,నగదు రూపంలో పేదలకు సాయం చేస్తూ వస్తోన్న సంప్రదాయం ఎంతో గొప్పదని మాజీ ఎమ్మెల్యే సండ్ర అన్నారు.అంతటా ఈద్గాలు,మసీదులలో ప్రత్యేక ప్రార్థనల నడుమ రంజాన్ పండుగను సంతోషంగా జరుపుకోవాలని,ఈద్ ముబారక్ ఆత్మీయ శుభాకాంక్షలతో ఆనందం వెల్లివిరియాలని ఆకాంక్షించారు.

# వీరివీరి గుమ్మడి పండు..

ఖమ్మం పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థిపై వీడని ఉత్కంఠ...



## రోజుకో పేరు, పూటకో మాట...

## తీవ్ర నిర్వేదంలో శ్రేణులు...

## రాయలకు ఛాన్స్ దక్కేనా...

**తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీకి ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి ఎంపిక తలనొప్పిగా మారింది.. పక్కాగా గెలుపు తథ్యమే అయినా అసలు ఎవరిని అభ్యర్థిగా నిర్ణయించాలనేది అధిష్ఠానానికి సంకట పరిస్థితులలోకి నెట్టింది... 9మంది పార్టీ నుంచి గెలిచిన ఎమ్మెల్యేలు, ముగ్గురు మంత్రులూ ఉన్న ఖమ్మం లో పార్లమెంట్ అభ్యర్థి గా ఎవరిని పెట్టినా ముందు నుయ్యి, వెనుక గోతిలా మారిపోయింది.. దీనికి కారణం జిల్లాలోని ముగ్గురు మంత్రులు, రాష్ట్రం లో కీలకంగా ఉన్న పొంగులేటి, భట్టి, తుమ్మల వర్గీయు తమ కుటుంబ సభ్యులకు ఖమ్మం టిక్కెట్ కావాలని పట్టుబట్టటమే.. రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ శాఖామాత్యులు పొంగులేటి తన సోదరుడు ప్రసాదరెడ్డి, భట్టి తన సతీమణి నందినీకి అలాగే తుమ్మల తనయుడు యుగందర్ కు ఖమ్మం ఎంపీ టిక్కెట్ట్ కోరుతుండటం, ఎవరికి టిక్కెట్ ఇస్తే పరిణామాలు ఎలా పరిణమిస్తాయోననే అలోచన పార్టీలో కాక రేపుతుంది..**

పాలేరు, 10ఏప్రిల్ (ప్రజాజ్యోతి)

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నాటి నుండి ఖమ్మం ఎంపీ అభ్యర్థిత్వం పొంగులేటి సోదరునికే అనే ప్రచారం జరిగింది.. అయితే అనూహ్యంగా మల్లు నందిని కూడా భారీ కార్ల ర్యాలీ నిర్వహించి లోక్ సభ అభ్యర్థిగా తన పేరు పరిశీలించాల్సిందిగా ధరఖాస్తు చేశారు..

ఇంతలో సీనియర్ మంత్రి తుమ్మల తనయుడు సైతం ఎంపి సీటుపై కన్నేశారు... వీరితో పాటు మాజీ కేంద్రమంత్రి రేణుకా, సీనియర్ నేత విహెచ్ హనుమంతరావు, జిల్లా కు చెందిన ప్రముఖ ఆటోమొబైల్ వ్యాపారి రాజేంద్రప్రసాద్ లాంటి వారు ఖమ్మం లోక్ సభ అభ్యర్థిత్వం ఆశిస్తున్నవారిలో ఉన్నారు.. అయితే రేణుకాచౌదరికి రాజ్యసభ కేటాయించటంతో ఆమె పేరు పోటీ నుండి తొలగించనా, ఖమ్మం అభ్యర్థిత్వంపై ఇంతవరకూ ఓ నిర్ణయానికి అధిష్ఠానం రాలేకపోయింది... ఎవరికి వారూ తమ కుటుంబసభ్యులకే టిక్కెట్ కావాలని ఒత్తిడులు తేవటంతో కాంగ్రెస్ సిఈసి కూడా ఏ నిర్ణయం తీసుకోకుండానే పలు ధఫాలుగా సమావేశం వాయిదా పడింది...

సార్వత్రిక ఎన్నికల నోటిఫికేషన్ మరో వారం రోజులలో వెలువడుతుండగా ఇంకా ఖమ్మం అభ్యర్థిత్వం తేలకపోవటం కాంగ్రెస్ శ్రేణులలో నిరాశ వ్యక్తమౌతుంది.. నోటిఫికేషన్ కు ఎన్నికలకు మధ్య కేవలం 25 రోజుల గ్యాప్ మాత్రమే ఉండటంతో పార్లమెంట్ నియోజక వర్గం లో అభ్యర్థి కనీసం ప్రచారం నిర్వహిస్తాడా లేదా అనే సందేహం నెలకొంది.. జిల్లా మంత్రుల కుటుంబసభ్యులే ఆశావహులుగా ఉండటంతో సమస్య రోజురోజుకు జఠిలమౌతుందని, ఇలా జరిగితే గెలుపు, మెజార్టీలపై కూడా ఆ ప్రభావం పడుతుందని కిందిస్థాయి నాయకులలో తీవ్రమైన చర్చ కొనసాగుతుంది... పదేళ్ళు అధికారానికి దూరంగా ఉండి, అధికారంలోకి వచ్చినాకా కూడా కాంగ్రెస్ లో మొదలైన ఆధిపత్య పోరు అటు రాష్ట్రనాయకత్వాన్ని, అధినాయకత్వాన్ని సంశయం లో పడేయటం కార్యకర్తలు జీర్ణించుకోలేక పోతున్నారు...

ఇది గమనించిన జిల్లా నేతలు మధ్యమధ్యలో పొరుగు నేతల పేర్లతో లీకులూ ఇస్తున్నరు.. వరంగల్ మాజీ ఎంపి రామసహాయం సురేంద్రరెడ్డి తనయుడు, పొంగులేటి వియ్యంకుడు రఘురామరెడ్డి, నిజామాబాద్ కు చెందిన మండవ వెంకటేశ్వరరావు, జెట్టి కుసుమకుమార్, జిల్లా కు చెందిన వివిసి రాజా పేర్లను మళ్ళీ తెరపైకి వస్తున్నాయి.. ఇది కేవలం ప్రచారం మాత్రమేనని కొందరు కొట్టి పారేస్తున్నారు... చివరాకరకు పొంగులేటి ప్రసాద్ రెడ్డికే టిక్కెట్ వరిస్తుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు... అయితే సామాజిక వర్గాల పరిస్థితులను బట్టి చూస్తే, ఫలితాన్ని జిల్లా వ్యాప్తంగా శాసించగల కమ్మ సామాజిక వర్గానికే టిక్కెట్ కేటాయించాలని కోరుతున్నట్లు సమాచారం... ఆంధ్రప్రదేశ్ లో బిజెపి, తెలుగుదేశం కూటమి గా ఎన్నికలలో పోటీచేయటం, ఖమ్మం పార్లమెంట్ పరిధిలో ఆ సామాజిక వర్గ ఓట్లు కీలకంగా ఉండటం, బిఆరెస్ అభ్యర్థిగా నామా పోటీ చేస్తుండటంతో, ఖమ్మం కాంగ్రెస్ సీటు కూడా కమ్మ సామాజికవర్గానికే కేటాయించాలనే డిమాండ్ అంతర్గతంగా జరుగుతున్న చర్చ...

దీంతో పూర్తి సంకట స్థితిలో ఉన్న లోక్ సభ అభ్యర్థి ఎంపిక ఆలస్యం అవుతుంది..

అయితే పొంగులేటి ప్రసాదరెడ్డి కి టిక్కెట్ కేటాయించకపోతే, జిల్లాకే చెందిన కమ్మ సామాజిక వర్గ నాయకులకే టిక్కెట్ ఇవ్వాలనే ప్రతి పాదిన కూడా తెరపైకి వచ్చింది.. ఇందులో వివిసి రాజా ఆర్థికంగా ఉన్నా, ఎన్నడూ పార్టీని అంటుబెట్టుకుని లేరనే అభిప్రాయం శ్రేణులలో ఉంది.. దీంతో పార్టీ కష్ట కాలంలో ఉన్నప్పుడు, జిల్లాలో కీలకంగా ఉన్న రాయల నాగేశ్వరరావు పేరు ఇప్పుడు ముందుకొచ్చింది...

సౌమ్యుడిగా, గత పదేళ్ళుగా పార్టీని అంటిపెట్టుకుని ఉన్న రాయల అయితే కరక్ట్ అనే భావనలో అధినాయకత్వం ఉన్నట్లు సమాచారం... గతంలో స్థానికసంస్థల ఎమ్మెల్సీ ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థిగా ఉన్న రాయల అప్పటి అధికార పార్టీకు ముచ్చెమటలు పట్టించారు, అటు భట్టికి, ఇటు రేణుకా కు దగ్గరి మనిషిగా ఉన్న రాయల తుమ్మల , పొంగులేటి కోసం సీటు త్యాగం చేసిన పేరూ ఉంది.. దీంతో రాయల అభ్యర్థిత్వంపై ఎవరికీ అభ్యంతరాలు ఉండకపోవచ్చనే చర్చ జిల్లాలో వ్యక్తమౌతుంది.. కాకపోతే ముగ్గురు మంత్రుల కుటుంబాలకు అవకాశం సన్నగిల్లినప్పుడే ఇది సాధ్యమౌతుంది... ఇందులో రాజకీయంగా ఎవరి ఎత్తులు వారు వేస్తే మాత్రం పరిస్థితి కొంత తీవ్రమై ఫలితాలపై పడే ప్రమాదమూ లేకపోలేదు.

# అందరిచూపు కల్పవృక్ష నారసింహుని వైపే ..

## ఇక్కడ ముడుపులు కోరిక తీరినట్లే..

భద్రాచలం ఏప్రిల్ 10. ప్రజా జ్యోతి): భద్రాద్రి దివ్య క్షేత్రంలో ఎన్నో లీలలు చూపుతున్న దేవుడు కల్పవృక్ష నారసింహుడు.ఎంతో విశేషమైన ఈ భద్రాద్రి పుణ్యక్షేత్రం లో సాక్షాత్తు ఆ లక్ష్మీనారసింహుడు ప్రసాదించిన కల్పవృక్ష నారసింహ సాలగ్రామ మూర్తి చూపుతున్న లీలలు ఎన్నో ఇక్కడ ముడుపులు కడితే కోరిన



కోర్కెలు నెరవేరతాయని భక్తుల విశ్వాసం.భద్రాచలం రామ దర్శనం కొరకు వచ్చే భక్తులు సైతం కోరిన కోర్కెలు తీర్చే కల్పవృక్ష నారసింహ స్వామి వారిని దర్శిస్తూ తరిస్తున్నారు.ఈ సందర్భంగా ఆశ్రమం నిర్వాహకులు డా. కృష్ణ చైతన్య స్వామి మాట్లాడుతూ ఇక్కడ కొలువైన దేవుడు సాక్షాత్తు లక్ష్మీనారసింహ స్వామి వారి వరప్రసాదమని అందుకే ప్రతి నిత్యం వందల మంది భక్తులు ముడుపులు కట్టి స్వామి వారికి ప్రత్యేక పూజలు చేస్తున్నారని అన్నారు .అందుకే ప్రస్తుతం ఉభయ తెలుగు రాష్ట్రాల నుండే కాకుండా దేశ నలుమూలల నుండి భక్తులు రావడంతో ఆశ్రమ ప్రాంగణం అంతా జన సంద్రాన్ని తలపిస్తున్నదని ప్రతినిత్యం సామాన్య ప్రజానీకం తో పాటు విఐపి లు సైతం క్యూ కడుతూ స్వామివారికి ముడుపులు కట్టి పూజలు చేయడం జరుగుతున్నదని సాలగ్రామ తీర్థం తీసుకుంటే మంచిదని, భక్తులు ప్రతినిత్యం సాలగ్రామ తీర్థం కొరకు పోటీ పడుతూ వస్తున్నారని అన్నారు.అంతేకాకుండా కోరి కొలిస్తే భక్తుల పాలిట కొంగు బంగారం



గా కోర్కెలు తీరుస్తున్న దేవ దేవుడు ఆ కల్పవృక్ష నాసింహుడని అందుకే అధిక సంఖ్యలో భక్తులు వచ్చి స్వామి వారికి ప్రత్యేక పూజలు చేస్తూ తరిస్తున్నారని అన్నారు. ఎన్నో మహిమలు చూపుతున్న కల్పవృక్ష నారసింహ సాలగ్రామ మూర్తి దర్శనం కొరకు వచ్చే భక్తులకు ప్రతి నిత్యం అన్నప్రసాదాన్ని అందిస్తున్నామని సుదూర ప్రాంతాలనుండి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామని ఆశ్రమం నిర్వాహకులు డా. కృష్ణ చైతన్య స్వామి అన్నారు.

# రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన మంత్రి పొంగులేటి.

ఖమ్మం ప్రతినిధి ఏప్రిల్ 10 ప్రజా జ్యోతి. రంజాన్ (ఈద్ ఉల్ ఫితర్) పండుగను గురువారం జరుపుకోనున్న



సందర్భంగా ఉభయ జిల్లాలతో పాటు రాష్ట్రంలోని ముస్లింలందరికీ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి బుధవారం ఓ ప్రకటనలో శుభాకాంక్షలు తెలిపారు. నెల రోజులు ఎంతో నిష్ఠ తో ఉపవాసాలు(రోజా) ఉండి.. ఆకలిదప్పుల విలువ తెలుసుకొని.. పవిత్రంగా జరుపుకునే ఈద్ ఇదని పేర్కొన్నారు. సహనం, త్యాగం, జాలి, దయ, సేవాగుణాలను ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలనే దృఢ సంకల్పంతో..పిల్లలు, యువతకు దిశా నిర్దేశం చేసిన మాసం ఇదని తెలిపారు. మహమ్మద్ ప్రవక్త (స) ఆదేశానుసారం.. అనాది నుంచి నేటి వరకు ఫిత్రా పేరిట ఆహారం, వస్త్రాలు, నగదు రూపంలో పేదలకు సాయం చేస్తూ వస్తోన్న సంప్రదాయం ఎంతో గొప్పదని మంత్రి పొంగులేటి అభివర్ణించారు. అంతటా ఈద్గాలు, మసీదులలో ప్రత్యేక ప్రార్థనల నడుమ రంజాన్ పండుగను సంబరంగా జరుపుకోవాలని, ఈద్ ముబారక్ ఆత్మీయ శుభాకాంక్షలతో ఆనందం వెల్లివిరియాలని ఆకాంక్షించారు.

# పెండింగ్ లో ఉన్న అన్ని బిల్లులను రీ షెడ్యూల్ చేయాలి టీజీవో రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు

ఖమ్మం ఏప్రిల్ 10 ప్రజా జ్యోతి. టి జి ఓ భవన్లో టీజీవో రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు %u+ూ% ఖమ్మం జిల్లా కార్యదర్శి మోదుగు వేలాద్రి ఆధ్వర్యంలో ప్రెస్మీట్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఏలూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ ...మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ఉంది కాబట్టి ఉద్యోగుల సమస్యలపై తీసుకున్న కార్యాచరణ కొంత వేగం తగ్గింది. తప్ప సమస్యలపై తమ ప్రాతినిధ్యం నిరంతరం కొనసాగుతుంది అని తెలియజేశారు. ఉద్యోగుల సమస్యలపై నిన్నటిదాకా నాయకులు గా చలామణి అయిన వారు తమ స్వార్థ ప్రయోజనాలకు వాడుకుని ఉద్యోగుల సమస్యలను గాలికి వదిలేసి నేడు మాట్లాడుతుండటం సిగ్గుచేటు అని తెలిపారు. బకాయిపడిన డిఏలు 1 -7- 2022 నాటికి 6,40,000 మంది ఉద్యోగులకు 2500 కోట్లు రెండవ డి ఏ 01-01-2023 నాటికి 1800 వందల కోట్లు 1 -7 -2023 నాటికి 1100 కోట్లు మొత్తం 5400 కోట్లు ఉద్యోగులకు అందాలని ....నాలుగవ డిఏ పిఆర్సి లో కలుస్తుంది.. కాబట్టి వీటన్నింటినీ దశలవారీగా ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత సాధించుకుంటామని తెలిపారు.. ముఖ్యంగా నగదుతో సంబంధంలేని సమస్యలు చాలా ఉన్నాయి. మొదటిది 317 జీవో అందులో భార్యాభర్తలు తల ఒకచోట పనిచేస్తూ ఉన్నారు.. కనీస మానవత్వం లేకుండా 317 జీవోతో ప్రభావితం అయిన ఉద్యోగులకు కౌన్సిలింగ్ కూడా నిర్వహించకుండా ఎక్కడో సంగారెడ్డి వారిని భద్రాచలంలో... సత్తుపల్లిలో అత్యంత దూరంగా పోస్టింగ్లు ఇవ్వడం తో వారి మనోవేదన అరణ్య రోదన అయింది.. ఈ విషయమై ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీకి సమస్యలు అన్నీ కూడా వివరించడం జరిగింది.. రాష్ట్ర ఏర్పాటు తర్వాత ఏపీ నుండి 10 సంవత్సరాల తర్వాత నాలుగో తరగతి ఉద్యోగులను తెలంగాణకు తీసుకువచ్చిన ఘనత ప్రస్తుత టీజీవో నాయకత్వానికి చెందుతుంది..




కాబట్టి ఉద్యోగులను అవమానించడం అనేది గత పది సంవత్సరాలుగా చూసాము ఆ పరిస్థితులు మారడం కోసం ఉద్యోగుల ఆత్మ గౌరవం కాపాడటం కోసం ప్రస్తుత ఉద్యోగ సంఘాల నాయకత్వం పనిచేస్తుంది. అని తెలిపారు.. వైద్య ఆరోగ్య శాఖకు చెందిన 142 జీవోను పున సమీక్షించాలి అని మధ్యంతర భృతిని ఐదు శాతం నుండి 20 శాతం వరకు పెంచాలి అని... ఎన్నికల కోడ్ ముగియగానే సాధారణ బదిలీలను కౌన్సిలింగ్ పద్ధతిలో నిర్వహించాలని ...జిల్లాస్థాయి డివిజన్ స్థాయి.... మండల స్థాయి అధికారుల పట్ల అవమానకరంగా అనుచితంగా ప్రవర్తిస్తున్న కొంతమంది జిల్లా కలెక్టర్ల పైన తగు చర్యలు తీసుకోవాలి అని ..2024 మార్చి 31వ తేదీ లోపు పెండింగ్ లో ఉన్న అన్ని బిల్లులు రీ షెడ్యూల్ చేయాలి అని.. %u+ూ% రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు గారు అన్నారు... ఈ కార్యక్రమంలో టిజిఓ మహిళా నాయకురాలు సుధారాణి విజయలక్ష్మి డిపి గణేష్ సతీష్ మోదుగు వెంకటేశ్వర్లు పి వీరస్వామి ఎన్.వి.కృష్ణారావు పుష్ప రాజ్ వి రమేష్ సంజీవరెడ్డి నాగేశ్వరరావు రమణ మరియు టీఎన్జీవో నాయకులు కొణిదల శ్రీనివాసరావు గుంటుపల్లి శ్రీనివాసరావు గంగవరపు బాలకృష్ణ జైపాల్ దుర్గాప్రసాద్ తాళ్లూరు శ్రీకాంత్ వెంకట్రావు రాజకుమార్ భీముడు తేజావత్ శ్రీనివాస్ విజయ్ గోపయ్య డ్రైవర్ల సంఘం నుండి ఎండి హకీమ్ నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం నుండి దిక్కు నాయక్ అస్మత్ బేగ్ తదితరులు పాల్గొన్నారు..

# నూతన కలెక్టరేట్లో ఎన్నికల సహాయ కేంద్రాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్

ఖమ్మం ప్రతినిధి ఏప్రిల్ 10 ప్రజా జ్యోతి. నూతన కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన లోకసభ ఎన్నికలు- 2024 సహాయక కేంద్రాన్ని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.పి. గౌతమ్ బుధవారం ప్రారంభించారు. ఈ కేంద్రంలో ప్రజలకు ఓటరు సంబంధ సమస్యలు, సందేహాలకు, జాబితాలో పేరు ఉన్నది లేనిది, ఏ పోలింగ్ స్టేషన్ లో ఓటు



ఉన్నది తెలుసుకోవడానికి సూచనలు, సహాయం చేస్తారని జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు. లోకసభ ఎన్నికల్లో పోటీచేయు అభ్యర్థులకు బ్లాంక్ నామినేషన్ పత్రాలు ఇవ్వడం, నామినేషన్ పత్రాల పూరింపులో సలహాలు, సందేహాల నివృత్తి చేయడం, ఓటరు జాబితాలో అభ్యర్థి పేరు, అభ్యర్థుల ప్రపోజర్ల పేర్లు ఉన్నవి లేనివి చూడడం జరుగుతుందని అయన అన్నారు. ఎన్నికల సంఘం నుండి వచ్చిన నామినేషన్ పత్రాలు ఇవ్వడం జరుగుతుందని, ఆన్లైన్ లో డౌన్లోడ్ చేయడం లాంటివి చేయకూడదని, నామినేషన్ పత్రాల్లో తేడాలు ఉంటే సమస్యలు వస్తాయని, కావున ఇట్టి సహాయక కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అన్నారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, శిక్షణ సహాయ కలెక్టర్ యూవరాజ్, జిల్లా రెవిన్యూ అధికారిణి రాజేశ్వరి, మాస్టర్ ట్రైనర్లు కె. శ్రీరామ్, మదన్ గోపాల్, కలెక్టరేట్ ఏఓ అరుణ, ఎలక్షన్ సెల్ సూపరింటెండెంట్లు రాంబాబు, సత్యనారాయణ, వి. వెంకన్న కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రాధాకిషన్‌రావుకు 12 వరకు రిమాండ్

మొదటిపేజీ తరువాయి..

ఈ సందర్భంగా కోర్టుకు రాధా కిషన్ తెలిపారు. జైల్ సూపరింటెండెంట్‌ను కూడా కలవనీయడం లేదని ఫిర్యాదు చేశారు. దీనిపై పోలీసులను కోర్టు ప్రశ్నించింది. లైబ్రరీతో పాటు జైలు సూపరింటెండెంట్‌ను కలిసేలా అనుమతిస్తూ కోర్టు ఆదేశించింది. ఇకపోతే ఫోన్ ట్యాపింగ్ కేసులో అరెస్టు అయిన మాజీ టాస్క్ ఫోర్స్ డీసీపీ రాధా కిషన్ రావు బాధితులు ఒక్కొక్కరిగా బయటకొస్తున్నారు. 2024 ఏప్రిల్ 4 బుధవారం నాడు టాస్క్ ఫోర్స్ మాజీ డీసీపీ రాధా కిషన్ రావు పై మరో కేసు నమోదైంది. క్రియా హెల్త్ కేర్ సంస్థ డైరెక్టర్లతో కలిసి తనపై ఉన్న షేర్లు బలవంతంగా రాయించుకున్నారని చైర్మన్ వేణుమాధవ్ చెన్నుపాటి జూబ్లీహిల్స్ పోలీసులను ఆశ్రయించారు. అంతే కాక తనపై ఉన్న యాజమాన్య హక్కులను కూడా మార్పిడి చేశారని బాధితుడు పోలీసులకు తెలిపారు. దీంతో జూబ్లీహిల్స్ పోలీసులు రాధా కిషన్ రావుతో సహా ఇన్ స్పెక్టర్ గట్టుమల్లు, ఎస్ ఐ మల్లికార్జున్ పలువురు పోలీస్ అధికారులపై కేసు నమోదు చేశారు. 2018 నవంబర్ లో తనను టాస్క్ ఫోర్స్ ఆఫీస్ తీసుకువెళ్లి పత్రాలపై బలవంతంగా సంతకాలు చేయించారని వేణుమాధవ్ ఆవేదన వ్యక్తం చేశారు. రాధా కిషన్ రావు అరెస్ట్ కావడంతో జూబ్లీహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేసానని తెలిపారు. రాధాకిషన్ తో సహా నలుగురు అధికారులపై ఐపీసీ సెక్షన్ 386,365,341, 120(బీ) రెడ్ విత్ 34 సె÷–టక్షెన్ల కింద కేసు నమోదు చేసినట్టు తెలుస్తుంది. మరోవైపు రాధా కిషన్ రావుకు ఏప్రిల్ 12వరకు రిమాండ్ పొడిగించింది నాంపల్లి కోర్టు. ఫోన్ ట్యాపింగ్ కేసులో అరెస్టైన ఆయన ప్రస్తుతం చంచల్ గూడ జైల్లో ఉన్నారు. ఇవాల్టితో రాధా కిషన్ రావు కస్టడీ ముగియడంతో కోర్టులో హాజరుపరిచారు పోలీసులు. ఈ సందర్భంగా చంచల్ గూడ జైలులో జైలు సూపరిండెంట్ ను కలవనివ్వడం లేదని.. లైబ్రరీకి వెళ్లనివ్వడం లేదంటూ మేజిస్ట్రేట్ దృష్టికి తీసుకోచ్చారు రాధా కిషన్ రావు. సూపరిండెంట్ ను కలిసేందుకు అలాగే.. లైబ్రరీకి వెళ్లేందుకు అనుమతి ఇవ్వాలని మేజిస్ట్రేట్ ఆదేశించింది. అనంతరం రాధా కిషన్ రావును చంచల్ గూడ జైలుకు తరలించారు పోలీసులు.

# కంటోన్మెంట్ అసెంబ్లీ బిఆర్ఎస్ అభ్యర్థిగా నివేదిత

మొదటిపేజీ తరువాయి..

శ్రీ గణెశ్ ఇటీవల బీజేపీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరిన సంగతి తెలిసిందే. బీజేపీ తమ అభ్యర్థిని ప్రకటించాల్సి ఉంది. విపక్ష బీఆర్ఎస్ పార్టీ తమ అభ్యర్థి పేరును బుధవారం నాడు ఖరారు చేసింది. దివంగత ఎమ్మెల్యే లాస్య నందిత సోదరి గైని నివేదితకు పార్టీ టికెట్ ఇచ్చింది. పార్టీ అధినేత కేసీఆర్ బుధవారం నాడు



అధికారికంగా వెల్లడించారు. నివేదిత అభ్యర్థిత్వానికి సంబంధించి స్థానిక నేతలు, పార్టీ ముఖ్య నేతలతో కేసీఆర్ చర్చించి నిర్ణయం తీసుకున్నారు. కంటోన్మెంట్ సిట్టింగ్ ఎమ్మెల్యే లాస్య నందిత ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో చనిపోయిన సంగతి తెలిసిందే. ఆమె మృతితో కంటోన్మెంట్ అసెంబ్లీ నియోజకవర్గానికి ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసింది. లోక్ సభ ఎన్నికలతోపాటు మే 13వ తేదీన కంటోన్మెంట్ అసెంబ్లీకి ఉప ఎన్నిక జరగనుంది. గత ఏడాది కంటోన్మెంట్ ఎమ్మెల్యే సాయన్న అనారోగ్యంతో చనిపోయారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో అతని పెద్ద కూతురు లాస్య నందితకు బీఆర్ఎస్ పార్టీ టికెట్ ఇచ్చింది. ఆ ఎన్నికల్లో సెంటిమెంట్ వర్కవుట్ అయ్యింది. లాస్య నందిత విజయం సాధించారు. ఆ తర్వాత జరిగిన రోడ్డు ప్రమాదంలో చనిపోయారు. ఉప ఎన్నిక అనివార్యం కావడంతో మరోసారి సాయన్న కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ టికెట్ ఖరారు చేసింది.

# ఆప్‌కు గట్టి ఎదురుదెబ్బ

మొదటిపేజీ తరువాయి..

పార్టీపై అవినీతి ఆరోపణలు చేస్తూ ఈ ప్రకటన చేశారు. ప్రజలకు సేవ చేసేందుకు, అవినీతిపై పోరాడాలన్న బలమైన సంకల్పాన్ని చూసి ఆప్‌లో చేరాను. కానీ ఈరోజు ఆ పార్టీనే అవినీతికి అడ్డాగా మారిపోయింది. అందుకే పార్టీని వీడాలని నిర్ణయించుకున్నానని రాజ్‌కుమార్ వెల్లడించారు. ఆప్‌లో నాయకత్వ పదవులకు నియామకాల విషయంలో వివక్ష ఉందని ఆరోపించారు. తాను దళితుల కోసం పని చేయలేనప్పుడు ఆ పార్టీలో ఉండటం వృథా అని వ్యాఖ్యానించారు. ఆయన పటేల్ నగర్ నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. కేజీవ్రాల్ అరెస్టు తర్వాత ఒక మంత్రి రాజీనామా చేయడం ఇదే తొలిసారి. మద్యం విధానానికి సంబంధించిన మనీలాండరింగ్ కేసు ఆప్‌ను కుదిపేస్తోంది. కేజీవ్రాల్, సీనియర్ నేతలు మనీశ్ సిసోదియా, సంజయ్‌సింగ్‌లు ఈ కేసులో అరెస్టయ్యారు. ఇటీవలే సంజయ్ బెయిల్‌పై బయటకు వచ్చారు. మరో కీలక నేత సత్యేందర్ జైన్ కూడా మనీలాండరింగ్ కేసులో అరెస్టయిన సంగతి తెలిసిందే. అలాగే అవినీతి ఆరోపణల కింద పలువురు నేతలకు దర్యాప్తు సంస్థలు సమన్లు ఇస్తోన్న విషయం విదితమే.



# భువనగిరి ఎంపి గెలుపే లక్ష్యం..

మొదటిపేజీ తరువాయి..

నిర్వహించాలని సీఎం సూచించారు. మే తొలి వారంలో నిర్వహించే సభకు ప్రియాంకగాంధీని ఆహ్వానిస్తామని రేవంత్‌రెడ్డి తెలిపారు. గెలుపు కోసం ప్రజలను కలిసి నేరుగా ఓట్లు కోరాలని అన్నారు. ఈ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగ ఆముందుకు సాగాలన్నారు. మనం అమలు చేస్తున్న ఆరు గ్యారెంటీలను ప్రజల ముందు పెట్టాలని సూచించారు. నియోజకవర్గ ఇన్‌ఛార్జి రాజగోపాల్‌రెడ్డి, లోక్‌సభ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యతోపాటు ముఖ్యనాయకులు హాజరయ్యారు. భువనగిరిలో చామల కిరణ్‌కుమార్ రెడ్డి గెలుపు కోసం నాయకులు , కార్యకర్తలు కృషి చేయాలని సీఎం కోరారు.



# హోర్డింగ్‌లకు సంబంధించిన లెక్కలు చెప్పాల్సిందే

మొదటిపేజీ తరువాయి..

దీనికి సంబంధించి ప్రచురణకర్తల పేర్లను ప్రకటించాలని ఆదేశించింది. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఏర్పాటు చేసే హోర్డింగ్స్ విషయంలో తప్పనిసరిగా నిబంధనలు పాటించాలని సూచించింది. ఈ మేరకు కేంద్ర ఎన్నికల సంఘం జాయింట్ డైరెక్టర్ అనూజ్ చండక్ ఓ ప్రకటన విడుదల చేశారు. అభ్యర్థుల ప్రచార ఖర్చును అంచనా వేయడానికి హోర్డింగ్స్‌పై ప్రచురణ కర్తల పేర్లు తప్పనిసరిగా ముద్రించాలని ఎన్నికల సంఘం స్పష్టం చేసింది. ఇటీవల కాలంలో ప్రచురణ కర్తల పేర్లు లేకుండా ఎన్నికల ప్రచారానికి సంబంధించిన బ్యానర్లు, హోర్డింగ్స్ ఎక్కువుగా ఏర్పాటు చేస్తున్నారు. దీంతో ఎన్నికల సంఘం రంగంలోకి దిగి స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. ఎన్నికలు జరిగే అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలి ప్రాంతాలకు ఈ నిబంధనలు వర్తిస్తాయని అధికారులు తెలిపారు. అలాగే ఎన్నికల సంబంధిత సామాగ్రి, హోర్డింగ్స్ విషయంలో కఠినంగా వ్యవహరించాలని అధికారులకు ఈసీ సూచించింది. ఛీఫ్ ఎలక్షన్ కమిషనర్ రాజీవ్ కుమార్, జ్ఞానేష్ కుమార్, సుఖ్‌బీర్ సింగ్ సంధు ఆదేశాల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు అనూజ్ చండక్ కరపత్రాలు, పోస్టర్లు, ప్లకార్డులు, బ్యానర్లపై ప్రచురణ కర్త పేరు లేకుండా ముద్రించడానికి వీలులేదన్నారు. అధికారంలో ఉన్న రాజకీయ పార్టీలు ప్రభుత్వ ఖర్చుతో రాజకీయ ప్రకటనలు ఇవ్వరాదని తెలిపారు. ప్రతి రాజకీయ పార్టీ తమ ప్రకటనలను ముందుగానే సర్టిఫికేషన్



తెలిపారు. ప్రజాప్రతినిధ్య చట్టం 1951 ప్రకారం ఎన్నికల ప్రచారంతో సంబంధం ఉన్న చేయించుకోవాలని ఎన్నికల సంఘం అధికారులు సూచించారు.



# లోక్‌సభ ఎన్నికలపై ఈసీ దృష్టి

మొదటిపేజీ తరువాయి..

ప్రాంతాల్లో ఓటింగ్ శాతం తక్కువగా నమోదవుతోంది. ఇలా దేశ వ్యాప్తంగా తక్కువ ఓటింగ్ నమోదు అవుతున్న ప్రాంతాలను దాదాపు రెండు వందల నియోజకవర్గాలను గుర్తించింది సెంట్రల్ ఎన్నికల కమిషన్. ఇందులో టాప్ 50 జాబితా విడుదల చేసి, ఆ ప్రాంతాల్లో ఎందుకు తక్కువ ఓటింగ్ నమోదు అవుతుందో వివరాలు తెలపాలంటూ అన్ని రాష్ట్రాల ఎన్నికల అధికారులకు సూచన చేసింది. 2019 ఎన్నికల్లో దేశ వ్యాప్తంగా 67.40శాతం ఓటింగ్ జరగగా, ఇంత కన్నా తక్కువ ఓటింగ్ శాతం నమోదు అయినా రాష్ట్రాలను వివరాలు అడిగింది కేంద్ర ఎన్నికల సంఘం. ఇందులో తెలంగాణ రాష్ట్రంలో నాలుగు పార్లమెంట్ నియోజక వర్గలలో తక్కువగా పోలింగ్ నమోదు అయినట్టు గుర్తించింది ఈసీ. 2019 లోక్‌సభ ఎన్నికల్లో హైదరాబాద్ ఓటింగ్ శాతం 44.84,సికింద్రాబాద్ ఓటింగ్ శాతం 46.50%, మల్కాజిగిరి 49.63%, చేవెళ్ల 53.25% ఓటింగ్ నమోదు అయింది.ముఖ్యంగా ఓటింగ్ పట్ల యువతలో ఉన్న అశ్రద్ధ, రోజువారి పని చూసుకుంటూ సంపాదన చేసే వారు, పోలింగ్ రోజున సెలవు ఇచ్చినప్పటికీ పనికి వెళ్లడం, ఒకే కుటుంబంలోని ఓటర్లను వేర్వేరు పోలింగ్ బూతులకు కేటాయించడం, అంతర్గత వలసలు, క్యూలో వెయిట్ చేయడం లాంటి కారణాలతో తక్కువ ఓటింగ్ కు కారణమని కేంద్ర ఎన్నికల కమిషన్‌కు రాష్ట్ర ఎన్నికల కమిషన్ రిపోర్ట్ ఇచ్చింది. అయితే ఓటింగ్ శాతాన్ని పెంచేందుకు విస్తృతంగా ప్రచారంతోపాటు, ఓటర్లను ముఖ్యంగా యువతను భాగస్వాములను చేసేలా ప్రత్యేక కార్యాచరణ రెడీ చేసుకోవాలని, తక్కువ శాతాలు నమోదు కావడానికి ఏదైనా నిర్దిష్ట సమస్య ఉంటే కమిషన్ దృష్టికి తీసుకురావాలని కేంద్ర ఎన్నికల సంఘం సూచించింది. మన దేశంలో ప్రస్తుతం 18 ఏళ్లు వయస్సు ఉన్న యువతీయువకులు దాదాపు 5 కోట్ల మంది ఉన్నారు. వీరందరికీ ఓటర్‌గా నమోదు చేసుకునే వయసు వచ్చినప్పటికీ కేవలం రెండు కోట్ల మంది యువత మాత్రమే ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకున్నారు. అంటే ఓటేసే వయసు వచ్చినప్పటికీ కేవలం 38 శాతం మంది మాత్రమే ఓటు హక్కు పొందారు. ఓటు అవకాశాన్ని మాత్రం యువత ఉపయోగించుకోవడం లేదనేదీ తాజా లెక్కలు చెబుతున్నాయి.దేశంలో 18 ఏళ్ల యువత ఎక్కువగా ఓటర్లుగా నమోదైన రాష్ట్రాల్లో తెలంగాణనే మొదటి స్థానంలో ఉంది. తెలంగాణలో 18 ఏళ్ల వయసు వారు 12 లక్షల మంది ఉండగా దాదాపు 8 లక్షల మంది ఓటర్లుగా నమోదు చేసుకున్నారు. తర్వాత జమ్మూ కాశ్మీర్ 62%, హిమాచల్ ప్రదేశ్ 60 శాతం,అతి తక్కువగా బీహార్‌లో ఓటు హక్కు వయసు వచ్చిన నమోదు చేసుకున్నది కేవలం 17 శాతం మంది మాత్రమే. బీహార్‌లో 54 లక్షల మంది ఉంటే కేవలం 9 లక్షల మంది మాత్రమే ఓటర్ జాబితాలో ఉన్నారు. దేశ రాజధాని ఢిల్లీలో కూడా కేవలం 21 శాతం మంది నమోదు చేసుకున్నారు అని లెక్కలు చెబుతున్నాయి.

# దేవుడి ఫోటోతో కాదు.. మోడీ ఫోటోతో రండి

మొదటిపేజీ తరువాయి..

అందుకే అంజన్న అగ్రహించాడని, బీఆర్ఎస్, బీజేపీలవి మోసపూరిత హామీలని మండిపడ్డారు. బీఆర్ఎస్, బీజేపీలవి మోసపు హామీలని పొన్నం ప్రభాకర్ దుయ్యబట్టారు. ఇకపోతే డబుల్ బెడ్రూమ్ ఇల్లు ఉన్నచోట్ల కాంగ్రెస్ ఓట్లు అడగదని.. ఇందిరమ్మ ఇండ్లు ఉన్నచోట బీఆర్ఎస్ ఓట్ల అడగవద్దంటూ మంత్రి పొన్నం ప్రభాకర్ సవాల్ విసిరారు. మంత్రి కొండగట్టు అంజన్నను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు పొన్నం. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ అని.. కాంగ్రెస్ పార్టీ వాగ్దానం ఇస్తే ఎట్టి పరిస్థితుల్లోనైనా పక్కాగా అమలు చేసి తీరుతుందని చెప్పారు. కొండగట్టు అంజన్న ఆశీస్సులతో తెలంగాణలో 17 ఎంపీ స్థానాలు గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. 10 ఏళ్లలో కేసీఆర్, వినోద్ కుమార్ కరీంనగర్ పార్లమెంటుకు ఏం చేశారో చెప్పాలని మంత్రి పొన్నం డిమాండ్ చేశారు. బండి సంజయ్ మతపరమైన అంశాలు కాకుండా ప్రజలకు ఏం చేశారో శ్వేతపత్రం విడుదల చేయాలన్నారు. ఎన్నడూ కారులోంచి కాలు కింద పెట్టని వినోద్ కుమార్... ఇవాళ మార్నింగ్ వాక్ పేరుతో ఓటర్లను ప్రజలను మోసం చేస్తున్నారని పొన్నం విమర్శించారు. కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రావాలని, అప్పుడే పేదల కష్టాలు తీరుతాయని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. కరీంనగర్ పార్లమెంటు స్థానానికి పార్టీ నిర్ణయించిన అభ్యర్థి గెలుపు కోసం అందరం కలిసి కృషి చేస్తామని చెప్పారు. కొండగట్టు అంజన్న సన్నిధి నుండే ఎన్నికల పోరును ప్రారంభిస్తున్నానని తెలిపారు. బండి సంజయ్, వినోద్ కుమార్ లు అబద్దాల ప్రచారం మానుకొని నియోజకవర్గానికి ఏం చేశారో చెప్పాలని హితవు పలికారు.బీజేపీ ఎంపీ బండి సంజయ్ పై తీవ్ర విమర్శలు చేశారు. నరేంద్రమోదీ ఫోటో పెట్టుకుని ఎన్నికలకు వెళ్ళే దమ్ముందా బండి సంజయ్? అంటూ ప్రశ్నించారు.



# రేవంత్‌కు ప్రతిష్టాత్మకం మల్కాజిగిరి

మొదటిపేజీ తరువాయి..

రేవంత్‌రెడ్డి దశ మారిపోయింది. అప్పట్లో రాష్ట్ర కాంగ్రెస్లో కీలకంగా వ్యవహరిస్తున్న ఆయనకు రెండేళ్లలో టీపీసీసీ ప్రెసిడెంట్ పదవి లభించింది. తాజా ఎన్నికల్లో తన సొంత నియోజకవర్గమైన కొడంగల్ నుంచి పోటీ చేసి గెలుపొందారు. తెలంగాణ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టారు. కాగా, ఎంపీగా గెలుపొందిన కిషన్‌రెడ్డికి మోదీ ప్రభుత్వంలో కేంద్ర సాంస్కృతిక, పర్యాటక శాఖ మంత్రి పదవి లభించింది. రాష్ట్రంలో పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీకి తాజా అసెంబ్లీ ఎన్నికల్లో ఘోర పరాజయం ఎదురైంది. 119 స్థానాల్లో కేవలం 39 సీట్లను దక్కించుకుని ప్రతిపక్ష స్థానానికి పరిమితమైంది. అయితే, 64 సీట్లను కైవసం చేసుకుని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రస్తుత పార్లమెంట్ ఎన్నికల్లో విజయం సాధించేందుకు కృషి చేస్తోంది. ఈ మేరకు గ్రేటర్‌లోని ఆయా సెగ్మెంట్ల నుంచి బలమైన అభ్యర్థులను బరిలో నిలిపింది. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని హుజూరాబాద్ అసెంబ్లీ నుంచి పోటీ చేసి ఓటమి పాలైన బీజేపీ నేత ఈటల రాజేందర్ ప్రస్తుత ఎంపీ ఎన్నికల్లో మల్కాజిగిరి స్థానం నుంచి బరిలో దిగుతున్నారు. ఆయనను కాంగ్రెస్ తరఫున రంగారెడ్డి జడ్పీ చైర్‌పర్సన్‌గా పనిచేసిన సునీతా మహేందర్ రెడ్డి ఢీకొంటున్నారు. హుజూరాబాద్‌లో ఓటమి చెందిన రాజేందర్‌కు మల్కాజిగిరి కలిసి వస్తుందా.. లేదా అనేది ఆసక్తికరంగా మారింది. మరోవైపు ఖైరతాబాద్‌లో ఎమ్మెల్యేగా గెలుపొందిన దానం నాగేందర్.. సికింద్రాబాద్ పార్లమెంట్‌లో విజయకేతనం ఎగురవేసి డబుల్ విక్టరీని సొంతం చేసుకుంటాడా.. లేదా అనే ఆసక్తి నెలకొంది. ఇకపోతే కడియం కావ్య బిఆర్ఎస్ టిక్కెట్ పొంది, తిరిగి కాంగ్రెస్‌లో చేరి పరీక్షించుకోబోతున్నారు. ఆమెకు పోటీగా బిఆర్ఎస్‌నుంచి బయటకు వచ్చిన ఆరూరి రమేశ్ బిజెపి నుంచి పోటీ పడుతున్నారు. చేవెళ్లలో ప్రస్తుత ఎంపి రంజిత్ రెడ్డి కూడా కారు దిగి చేయి అందుకున్నారు. మొత్తంగా పలు నియోజకవర్గాల్లో పార్టీలు మారిన నాయకులు పోటీ పడుతున్నారు.



# కాంగ్రెస్ పార్టీలో ఐదుగురు షిండేలు

మొదటిపేజీ తరువాయి..

గాంధీ కాంగ్రెస్ పేరుతో మూడు గ్రూప్‌లు ఉన్నాయని.. 25 మందితో తన వర్గం ఎమ్మెల్యేలకు తోడుగా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను తెచ్చుకోవాలని రేవంత్ చూస్తున్నారన్నారు. రేవంత్‌కు పోటీగా 25 మంది ఎమ్మెల్యేలు టచ్‌లో ఉన్నారని ఉత్తమ్ కామెంట్ చేశారని.. సీఎం స్థాయిలో ఉండి కుట్ర చేస్తున్నారనడం ఆయన రేవంత్ అసమర్థతకు నిదర్శనమన్నారు. గేట్లు ఓపెన్ చేసినా, విండోలను ఓపెన్ చేసినా ఎవరు కాంగ్రెస్‌లోకి వెళ్లడం లేదన్నారు. రేవంత్



రెడ్డికి కాంగ్రెస్‌లో కంఫర్ట్ లేదని.. సొంత దుకాణం కోసం రేవంత్ రెడ్డి ప్రయత్నం చేస్తున్నారన్నారు. గేట్లు ఎత్తేమని చెబుతున్నారు కదా.. ఎక్కడ ఎమ్మెల్యేలు? అంటూ ప్రశ్నించారు. తాము గేట్లు ఎత్తాల్సిన అవసరం లేదని.. కాంగ్రెస్ పార్టీని ఎవరు ఏమి చేయాల్సిన అవసరం లేదని.. వాళ్ల మధ్య విభేదాలే వాళ్లను వీక్ చేస్తాయన్నారు. తమ మా ఎమ్మెల్యేలు ఎవరితో టచ్‌లో లేరని.. బీజేపీ ప్రజలను నమ్ముకుందన్నారు. కాంగ్రెస్ పార్టీలో వాళ్లలో వాళ్లే కొట్టుకుంటారన్నారు. ప్రభుత్వం కూలిపోతుందని.. ముఖ్యమంత్రి వెంట భారీ వ్యవస్థ ఉన్నప్పటికీ కుట్ర జరుగుతుందని రేవంత్ అంటున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీలో ఐదుగురు షిండేలు ఉన్నారని.. రేవంత్ రెడ్డి ఎ÷–లాన్ ఏ అంటే పార్టీలో ఉంటే.. నా వెంట ఎంత మంది వస్తారు ప్లాన్ బీ అంటే.. పార్టీ నుంచి బయటకు వచ్చి సొంతంగా దుకాణం పెట్టుకుంటే ఎంత మంది వస్తారు ? అన్నారు. రేవంత్ టెన్షన్ తట్టుకొలేక ఓ ఐపీఎస్ అధికారి గుండెపోటుతో మరణించారని ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీజేపీ ఫ్లోర్ లీడర్ ఏలేటి మహేశ్వర్ రెడ్డి చేసిన కామెంట్స్ ఇప్పుడు హాట్‌టాపిక్‌గా మారాయి. పార్లమెంట్ ఎన్నికల తర్వాత రాష్ట్రంలో రాజకీయ పరిస్థితులు మారబోతున్నాయని అన్నారు. బుధవారం మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో ఆయన మాట్లాడుతూ.. 25 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలతో రేవంత్ రెడ్డి.. బీఆర్ఎస్‌తో చేతులు కలుపుతారంటూ సంచలన కామెంట్స్ చేశారు. బీఆర్ఎస్‌తో కలిసి సొంత దుకాణం పెట్టుకోవటానికి రేవంత్ రెడీగా ఉన్నారంటూ వ్యాఖ్యలు చేశారు.

# సందేశ్‌ఖాలీ దుర్ఘటనలపై దర్యాప్తు

## సిబిఐకి కేసు అప్పగిస్తూ హైకోర్టు ఆదేశాలు

కోల్‌కత,ఏప్రిల్10: పశ్చిమ బెంగాల్‌లోని సందేశ్‌ఖాలీలో మహిళలపై నేరాలు, బలవంతపు భూ కబ్జాల ఆరోపణలపై సిబిఐ దర్యాప్తునకు కలకత్తా హైకోర్టు బుధవారం ఆదేశించింది. సిబిఐ దర్యాప్తును న్యాయస్థానం పర్యవేక్షిస్తుందని చీఫ్ జస్టిస్ టిఎస్ వివజ్ఞానం నేతృత్వంలోని డివిజన్ బెంచ్ బుధవారం ప్రకటించింది. వ్యవసాయ భూములను చట్టవిరుద్ధంగా చేపల చెరువులుగా మార్చడంపై లోతుగా దర్యాప్తు జరిపి సమగ్ర నివేదికను సమర్పించాలని సిబిఐని డివిజన్ బెంచ్ ఆదేశించింది. మహిళలపై నేరాలు జరిగినట్లు వచ్చిన ఆరోపణలపై కూడా దర్యాప్తు జరిపి నివేదికను ఇవ్వాలని సిబిఐని కోరింది. కేసు తదుపరి విచారణను మే 2వ తేదీకి వాయిదా వేసిన డివిజన్ బెంచ్ ఆలోగా నివేదికను సమర్పించాలని సిబిఐని ఆదేశించింది. రేషన్ పంపిణీ కుంభకోణానికి సంబంధించిన కేసులో తృణమూల్ కాంగ్రెస్ నాయకుడు షాజహాన్ షేక్‌ను ప్రశ్నించేందుకు జనవరి 5న సందేశ్‌ఖాలీకి వెళ్లిన ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారుల బృందంపై దాడి జరిగింది. తదనంతర పరిణామాల నేపథ్యంలో సందేశ్‌ఖాలీలో షాజహాన్ షేక్, అతని అనుచరులు అక్కడి మహిళలపై అత్యాచారాలకు, భూ కబ్జాలకు పాల్పడినట్లు ఆరోపణలు వెల్లువెత్తాయి.



Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967